WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, సెప్టెంబర్ 24, 2024 | సంపుటి - 21 | సంచిక 07 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

భక్తిలేని చోట.. పవిత్రత ఉండదు

ఈశా ఫౌండేషన్ సంస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్



చెన్నై, నినాదం: తిరుపతి ప్రసాదంలో బీఫ్ టాలో ఉందన్న వార్త అసహ్యాన్ని కలిగించిందని ఈశా ఫౌండేషన్ సంస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్ చెప్పారు. హిందూ దేవాలయం భక్తులచే నిర్వహించబడాలి కానీ ప్రభుత్వాల ఆధీనంలో ఉండకూడదన్నారు. ఈ సంఘటన అసహ్యకరమైనదని.. భక్తులకు ఇచ్చిన ప్రసాదంలో జంతు కొవ్వు కలిసి ఉండడం మహాపరాధంగా పేర్కొన్నారు. 4లో..

చైల్డ్ పోర్నోగ్రఫీ

ముమ్మాటికీ నేరమే

- దీనిని పోక్సో చట్టంలో చేర్చాలని కేంద్రానికి సూచన
- మద్రాస్ హైకోర్టు తీర్పును రద్దు చేస్తూ సుప్రీం తీర్పు

వివరాలు 2లో..

కల్తీనెయ్యిపై పెరుగుతున్న ఆందోళన

సిబిఐ విచారణకు సర్వత్రా డిమాండ్

ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలి

అప్పుడే భక్తుల్లో నమ్మిక ఏర్పడగలదు

తరువాయి 4లో..

జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర

ఏచూరి లేకపోవడం రాజకీయాల్లో పెద్ద లోటు

ఇప్పట్లో దానిని పూడ్చడం కూడా

న్యూఢిల్లీ: ప్రస్తుత రాజకీయ తరుణంలో సీతారాం ఏచూరి లేని లోటు కనిపిస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలు. నిజానికి ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం ఉండాలి. అదికూడా నిబద్ధత కలిగిన నాయకుడి అధ్యక్షుడిగా ఉంటే మంచిది. జాతీయ రాజకీయాల్లో ఇప్పుడు ఆ లోటు కనిపిస్తోంది. 4లో..

కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ కమిటీ సభ్యురాలిగా పురందేశ్వరి

న్యూఢిల్లీ, నినాదం: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈమేరకు లోక్‌సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చారు. 2026 చివరి వరకు ఈ నియామకం వర్తిస్తుంది. సిపిఎ ఇండియా రీజియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగానే కాకుండా మహిళా పార్లమెంటేరియన్లు, స్టీరింగ్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూడా ఆమె వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



వీరభద్రుడికి ముంపు ముప్పు

- గోదావరి వరద ముంపులో దేవాలయం
- గరి ఒడ్డు కోతతో మునిగే ప్రమాదం
- మోతే గడ్డ స్వామికి రక్షణ కరువు
- నిలిచిపోనున్న సంప్రోక్ష సేవలు
- ఆందోళనలో శివ భక్తులు

భద్రాద్రి రాముడు కి అనుసంధానంగా గోదావరి నది మధ్యలో శతాబ్ద కాలం క్రితం నిర్మించిన, మోతుగడ్డ వీరభద్రుడి దేవాలయం ఉనికికి ప్రమాదం ఏర్పడింది. భద్రాచలం రాముడు దేవాలయానికి ఉత్తర ఈశాన్య దిశగా బూర్గంపాడు మండలం ,ఇర వెండి గ్రామపంచాయతీ మోతే గడ్డ వద్ద గోదావరి నది మధ్యలో పురాతన కాలంలో నిర్మించిన వీర భద్రుడు దేవాలయం.

మణుగూరు, సెప్టెంబర్23(నినాదం): గోదావరి మధ్యలో నిర్మించిన మోతి గడ్డ వీరన్న పేరుతో దేవాలయాన్ని నిర్మించారు. దాని పేరే వీరభద్రుడు దేవాలయం అది ఇప్పుడు గోదావరి ముంపులో గురైంది. ఆలయం చుట్టూ గరి ఒడ్డు కోతకి గురై ప్రమాదకర పరిస్థితిలో దేవాలయం కొట్టుమిట్టాలాడుతుంది. పురాతన కాలం నుంచి భద్రాద్రి రాముడు గుడికి అను సంధానంగా ఐదు కిలోమీటర్ల దూరంలో గోదావరి నదిలో నిర్మించింది వీరభద్రుడా దేవాలయం. శతాబ్ద కాలంగా రాముడు సేవలో భక్తులు తరించి ఆ తర్వాత వీరభద్రుని దర్శించుకుని. ధూప దీప నైవేద్యాలు స్వీకరించి భక్తులు వెనుతిరిగి పోతూ ఉంటారు. తరువాయి2లో..

కోతకు గురైన వీరభద్ర స్వామి ఆలయం

పార్టీ ఫిరాయింపులు రాజ్యాంగ విరుద్ధం

హైకోర్టులో కెఏ పాల్ పిటిషన్.. ఎమ్మెల్యేలకు నోటీసులు

హైదరాబాద్, నినాద: పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఏలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ 'ప్రజాశాంతి పార్టీ' అధ్యక్షుడు కెఏ.పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు, పది మంది బిఆర్ఎస్ ఎంఎల్ఏలకు నోటీసులు జారీ చేసింది. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి మారడం రాజ్యాంగ విరుద్ధం అని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కెఏ.పాల్ తన పిటిషన్ లో కోరారు. ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ బిఆర్ఎస్ టికెట్ పై గెలుపొంది, ఆరునెలలు గడవక ముందే మరో పార్టీలోకి జంప్ చేశారని ఆయన తన పిటిషన్ లో పేర్కొన్నారు. రాజీనామా చేయకుండ వేరే పార్టీలో చేరడం తప్పని, అది చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాగలదని వాదించారు. కెఏ. పాల్ పిటిషన్ పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం 10 మంది బిఆర్ఎస్ ఎంఎల్ఏ లకు నోటీసులు జారీ చేసింది. ఇదివరలో స్పీకర్ కూడా తాకీదులు కూడా జారీ చేసింది. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోకుంటే సుమోటోగా కేసును విచారిస్తామని అసెంబ్లీ స్పీకర్ కు స్పష్టం చేసింది. ఇప్పుడు కెఏ.పాల్ పిటిషన్ పై స్పందించిన హైకోర్టు ఫిరాయింపు ఎంఎల్ఏలను మరింత ఇరకాటంలో పడేసింది.

కులగణన పేరు చెబితేనే ప్రధానికి భయం

భాజపా బహుజన వ్యతిరేకి అంటూ రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్23(నినాదం): కులగణన పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. 2లో..



క్వాడ్ ఎవరికీ వ్యతిరేకం కాదు..

- అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం : మోడీ స్పష్టీకరణ
- భారత్‌కు చెందిన పురాతన వస్తువుల అప్పగింత
- ప్రధాని మోడీ పర్యటనలో అమెరికా నిర్ణయం

న్యూఢిల్లీ,సెప్టెంబర్23(నినాదం): 4 వేల పురాతన వస్తువులను అమెరికా భారత్ కు ఇచ్చేయ దానికి సిద్ధమైంది. భారత్ నుంచి అక్రమంగా తరలించిన అత్యంత విలువైన పురాతన వస్తువులను తిరిగిచ్చేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఆ దేశం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో 2వేలు బీసీఈ 19వేల సీఈ ` వరకు అంటే 4వేళ ఏళ్ల పరిధి లోని యాంటిక్విటీస్ ఉన్నాయని భారత్ అధికారులు తెలిపారు. ఇండియాకు రానున్న తూర్పు భారతంలోని టెర్రకోట బొమ్మలు, కళాకృతులు ఇతర ప్రాంతాల్లోని రాతి, లోహ, కలప, ఐవరీ శిల్పాలు.. త్వరలోనే వీటిని భారత్‌కు తరలించనున్నట్లు విదేశాంగ శాఖ అధికారులు ప్రకటించారు. కాగా క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించు కోవడమే క్వాడ్ అభిమతం. తరువాయి2లో..

డిజిటల్ కార్డులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం

వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు విధానం

పైలెట్ ప్రాజెక్టుగా అమలుకు నిర్ణయం

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం ఆదేశాలు

హైదరాబాద్,సెప్టెంబర్23(నినాదం): రాష్ట్రంలో కుటుంబ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిజిటల్ కార్డులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రతి నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఓ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. తరువాయి2లో..

జర్నలిజం విలువలకు కట్టుబడి ఉండాల్సిందే

రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాల్సిందే

భావస్వేచ్ఛ పరిమితులకు లోబడి కార్యక్రమాలు

యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుపై రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్, నినాదం: జర్నలిజం విలువలకు కట్టుబడి, చట్టబద్ధంగా పనిచేస్తున్న యూట్యూబ్ ఛానళ్లను మాత్రమే గుర్తించాలని మీడియా అకాడమి నిర్ణయించింది. యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు,అనుసరించాల్సిన విధి విధానా లపై, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తరువాయి2లో..

బాలికపై అత్యాచారానికి ప్రిన్సిపల్ యత్నం

గుజరాత్‌లో దారుణ ఘటన

ప్రతిఘటించడంతో గొంతు నులిమి హత్య

02

గాంధీనగర్, నినాదం: గుజరాత్‌లో మరో దారుణం వెలుగు చూసింది.స్కూల్ ప్రిన్సిపల్ చేతిలో బాలిక హత్యకు గురైంది. కారులో విద్యార్థినిపై ప్రిన్సిపాల్ అత్యాచార చేయడానికి ప్రయత్నించడం తో బాలిక ప్రతిఘటించింది. ఈ క్రమంలో బాలిక గొంతు నులిమి చంపేసి అనంతరం మృతదేహాన్ని స్కూల్ వెనుక పడేసిన సంఘటన గుజరాత్ రాష్ట్రం దాహోద్ జిల్లా సింగ్వాడ్‌లో జరిగింది.



దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ నిర్ధారించండి

- అప్పటి వరకు కూల్చివేతలు ఆపండి
- బాధితుల ఫిర్యాదుతో హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, నిమిషాలు: చెరువులు, నాలాలపై ఆక్రమణలను కూల్చివేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో హైడ్రా కూల్చివేతల పై హైకోర్ట్ స్టే విధించింది. తరువాయి2లో..



అమృత్‌లో అవినీతిపై సివిసి విచారణ అవసరం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు డ్రామాలాడుతున్నాయని మండిపాటు

2లో..

ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం

- ఎమ్మెల్యే సునీత ఇంటిపై దాడి దారుణం
- వరుస దాడుల వెనక కాంగ్రెస్ కుట్రలు
- ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘాటు విమర్శలు

వివరాలు 2లో..

కులగణన పేరు చెబితేనే ప్రధానికి భయం

బహుజన వ్యతిరేక భాజపా ఎన్ని అబద్దాలు వ్యాప్తి చేసినా ` రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము' అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు విధానం

'వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు' విధానం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య సేవలతోపాటు సంక్షేమ పథకాలన్నీ ఒకే కార్డు ద్వారా అమలు చేసేలా ప్రణాళిక చేస్తోంది. కుటుంబ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా సంక్షేమ పథకాలు పొందేలా ప్రణాళికలు వేయాలని సీఎం సూచించారు. డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ పొందుపరిచి, దాని ద్వారానే ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అర్హులందరికీ కుటుంబ డిజిటల్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని, దీని కోసం జిల్లాల వారీగా ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. రాజస్థాన్, హరియాణా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

జర్నలిజం విలువలకు కట్టుబడి ఉండాల్సిందే

ఇందులో ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పాల్గొని పలు సూచనలు చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు,యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ / బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపునకు అనుసరించాల్సిన అంశాలపై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలు అయినందున వాటిని అమలుపర్చాల్సిన కర్తవ్యం యూట్యూబ్ చానెల్స్ పై ఉందని సమావేశం అభిప్రాయబడిరది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. ఇంకా దీనిపై నిర్దిష్ట చర్యలు జరపడానికి మరిన్ని చర్చలు జరపాలని, రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్ఠిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్కయిబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్షపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది.ఎలాంటి చట్టబద్ధత లేకుండా యూట్యూబ్ ప్లాట్ ఫామ్ లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జిఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమెరలి ఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే. శ్రీనివాస్ , ముఖ్యమంత్రి సి పి ఆర్ ఓ, అయోధ్య రెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, పద్మజా షా, ఎం. ఏ. మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్ట్ నాయకులు విరహత్ అలీ, సోమయ్య, పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారానికి ప్రిన్సిపల్ యత్నం

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?. గోవింద్ నాథ్ అనే పంతులు ఓ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి గా పని చేస్తున్నాడు. 10.20 నిమిషాలకు గోవింద్ తన కారులో స్కూల్ కు వెళ్తుండగా బాలికను(6) తీసుకెళ్లాలని ప్రిన్సిపాల్‌ను తల్లి బతిమాలింది. దీంతో ఆరేళ్ల బాలికను కారులో ఎక్కించుకున్నాడు. మార్గం మధ్యలో బాలికపై ప్రిన్సిపాల్ అత్యాచారం చేయడానికి ప్రయత్నిస్తుండగా విద్యార్థిని ప్రతిఘటించింది. ఈ విషయం బయటకు తెలిస్తే తన పరువు పోతుందని వెంటనే బాలిక గొంతునులిమి చంపేశాడు. బాలిక మృతదేహాన్ని కారులో డిక్కీలో పడేసిన అనంతరం స్కూల్ కు వెళ్లాడు. ఎవరు లేని సమయంలో కారు డిక్కీలో నుంచి మృతదేహాన్ని బయటకు తీసి స్కూల్ వెనుక బాగంలో పడేశాడు. స్కూల్ బ్యాగ్, చెప్పులు తరగతి గదిలో పడేశాడు. సాయంత్రం కూతురు ఇంటికి రాకపోవడంతో గ్రామంలో తల్లిదండ్రులు వెతికారు. పాఠశాల ఆవరణంలో వెతకగా స్కూల్ వెనుకభాగంలో బాలిక మృతదేహం కనిపించింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ప్రిన్సిపాల్‌ను గోవింద్‌నాథ్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. తానే చంపినట్లు ఒప్పుకోవడంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

అమృత్‌లో అవినీతిపై సివిసి విచారణ అవసరం

హైదరాబాద్, నినాదం:

ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. అమృత్‌లో జరిగిన అవినీతి బయటకు రావాలంటే సీవీసీ విచారణను కోరాలని డిమాండ్ చేశారు. దేశంలోని పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చే ఒక సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకాన్ని ప్రవేశపెడితే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ఈ పథకం ప్రయోజనాలు ప్రజలకు అందకుండా చేస్తున్నాయని విమర్శలు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి తమకు కావాల్సిన వాళ్లకే కాంట్రాక్టులు కట్టబెట్టిందని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అవినీతికి పాల్పడిరదని కాంగ్రెస్ ప్రత్యారోపణలు చేయడం దొందుదొందే అన్న విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలులో వైఫల్యాలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు వీరిరువురూ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకుంటూ డ్రామా చేస్తున్నారని దుయ్యబట్టారు. అమృత్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, కాంట్రాక్టు కట్టబెట్టడంలో పక్షపాతం చూపలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే తక్షణమే సీవీసీకి లేఖ రాయాలన్నారు. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడినట్టు భావించాల్సి వస్తుందని అన్నారు. సీవీసీ లేఖ రాస్తే దీనిపై విచారణ జరిపేందుకు సీవీసీని ఒప్పించేలా నేనే వ్యక్తిగతంగా చొరవ చూపుతానని తెలిపారు.

రంగారెడ్డి జిల్లా చెరువులపై దృష్టి

చెరువుల కబ్జాలను పరిశీలించిన హైడ్రా

హైదరాబాద్ : హైడ్రా ఇప్పటివరకు ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, నాలాల పైన దృష్టి పెట్టింది. మొదటిసారి రంగారెడ్డి జిల్లా ఔటర్ బయట ఉన్న రూరల్ ప్రాంతంలోని చెరువులు, నాలాలను హైడ్రా బృందం పరిశీలించింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్, ఇబ్రహీంపట్నం మండలాల పరిధిలోని మసాబ్ చెరువు, పెద్ద చెరువుల పరిధిలోని నాలాలను హైడ్రా సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించింది. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు పరిధిలోని ఉప్పరిగూడ, పోచారం గ్రామాల్లోని బఫర్ జోన్, ఎఫ్టీఎల్ ను హైడ్ర అసిస్టెంట్ కమిషనర్ పాపయ్య బృందం పరిశీలించింది. అబ్దుల్లాపూర్ మెట్టు మాసాబ్ చెరువు, ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు పరిధిలోని పలు అక్రమ నిర్మాణాలను హైడ్రా బృందం పరిశీలించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును పరిశీలిస్తున్న హైడ్రా బృందం ఎఫ్టీఎల్ లోపల ఇల్లు నిర్మాణలు, రాచకాలవ ,ఫిరంగి కాలువలను కబ్జాకు గురైన ప్రదేశాలను పరిశీలిస్తున్న ఇరిగేషన్, పోలీస్ శాఖ ,రెవెన్యూ మున్సిపల్ సిబ్బంది. ఇదిలా ఉంటే.. హైడ్రా అధికారులు, పోలీసులు సోమవారం ఉదయం కాపూరి హిల్స్‌కు చేరుకున్నారు.

చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమే

న్యూఢిల్లీ, నినాదం:

చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిని చూడటం నేరం కాదని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం, ఆ వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవడం పోక్సో చట్టం కింద నేరమేనని వెల్లడిరచింది. ఈమేరకు మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం పక్కనబెట్టింది. ఇలాంటి తీర్పునిచ్చి హైకోర్టు ఘోరమైన తప్పిదం చేసిందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి పలు సూచనలు చేసింది. పోక్సో చట్టంలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ అనే పదాన్ని 'చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేటివ్ అండ్ అబ్యూసివ్ మెటీరియల్' అనే పదంతో మారుస్తూ పోక్సో చట్టానికి సవరణలు చేయాలని పార్లమెంట్‌కు తెలిపింది. ఆ సవరణలు అమల్లోకి వచ్చేవరకు దీనిపై ఆర్డినెన్స్ జారీ చేసుకోవచ్చని తెలిపింది. ఇకపై కోర్టులు 'చైల్డ్ పోర్నోగ్రఫీ' పదాన్ని ఉపయోగించవద్దని ఆదేశించింది. చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేసుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకుడిపై క్రిమినల్ చర్యలను నిలిపివేస్తూ జనవరి 11న మద్రాసు హైకోర్టు ఆదేశాలిచ్చింది. పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం.. చైల్డ్ పోర్నోగ్రఫీని చూడటం తప్పేమీ కాదంటూ ఆ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న 28 ఏళ్ల యువకుడు వీడియోలు చూడటం తప్ప ఏమీ చేయలేదని, వాటిని ఇతరులకూ పంపలేదని పేర్కొంది. ఈ తీర్పుపై పలు ఎన్జీవోలు, చిన్నారుల సంక్షేమ సంఘాలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. వీటిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. హైకోర్టు తీర్పును తోసిపుచ్చింది. సదరు యువకుడిపై క్రిమినల్ చర్యలను పునరుద్ధరించింది.

క్వాడ్ ఎవరికీ వ్యతిరేకం కాదు..

మొదటిపేజీ తరువాయి

మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లక్రితం ఇండో`పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు. క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచానికి మేలు జరిగేలా ఇంకా సమర్థంగా పనిచేయాలని నిర్ణయించాం అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండో`పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అంతకు ముందు ఆయన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ ఈవెంట్'లో మాట్లాడుతూ.. ఇండో`పసిఫిక్ రీజియన్ దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గుర్తింపు, చికిత్సకు భారత్ తరఫున రూ.62.61 కోట్ల(7.5 మిలియన్ డాలర్లు)ను అందజేస్తామని ప్రకటిస్తూ.. తమ లక్ష్యం 'ఒక భూగోళం.. ఒక ఆరోగ్యం' అంటూ నినదించారు. ఈ రీజియన్‌లోని దేశాలకు 4 కోట్ల డోసుల క్యాన్సర్ టీకాలను అందజేస్తామన్నారు. క్వాడ్ దేశాధినేతల తదుపరి సదస్సు వచ్చే ఏడాది భారత్‌లో జరగనుంది. నాలుగేళ్ల క్రితం ఈ సంస్థ ఆవిర్భవించగా.. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. నిజానికి ఈ సంవత్సరం భారత్ వంతు కాగా.. తన పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో తన స్వస్థలంలో సమ్మిట్‌కు అనుమతించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ విజ్ఞప్తి చేశారు. దాంతో.. వచ్చే ఏడాది సదస్సును భారత్‌లో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. విల్మింగ్టన్‌లో శనివారం బైడెన్`మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన విషయం తెలిసిందే..! ఈ చర్చల్లో భాగంగా మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం కురిపించినట్లు విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో మోదీ పర్యటన.. శాంతికోసం ఆయన చేస్తున్న కృషిని అభినందించినట్లు వివరించారు. కొవిడ్ సమయంలో 'టీకా మైత్రి' మొదలు.. ఇటీవలి జీ20 సమ్మిట్ వరకు ప్రపంచ క్షేమం కోసం భారత్ చేస్తున్న కృషిని కొనియాడినట్లు పేర్కొన్నారు. ఇరువురు నేతల భేటీలో.. సెమికండక్టర్లు మొదలు.. అంతరిక్షం దాకా పలు అంశాలపై చర్చలు జరిగినట్లు తెలిపారు. భారత్`అమెరికా మధ్య కీలకమైన రక్షణ, క్లీన్ ఎనర్జీ, గ్లోబల్ హెల్త్‌పై ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడిరచారు. ఐక్య రాజ్య సమితి(ఐరాస)లో భారత్ శాశ్వత సభ్యత్వానికి కృషిచేస్తానని బైడెన్ పేర్కొన్నట్లు వివరించారు.

దుర్గం చెరువు

ఎఫ్‌టీఎల్ నిర్ధారించండి

మొదటిపేజీ తరువాయి

2014లో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై దుర్గం చెరువు పరిసర నివాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యంతరాలను లేక్ ప్రొటెక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకోవాలని హైకోర్ట్ పేర్కొంది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎఫ్‌టీఎల్ బాధితుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. వారంలోపు చెరువుల పరిరక్షణ కమిటీ ముందు హాజరై అభ్యంతరాలను చెప్పాలని బాధితులకు సూచించింది. 6 వారాల్లోపు ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోమని జీహెచ్ఎంసీ తెలిపింది. రికార్డుల ప్రకారం దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 65 ఎకరాలు మాత్రమే ఉందని.. అధికారులు 160 ఎకరాలు అని చెప్పడం సరైందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ 4న లేక్ ప్రొటెక్షన్ కమిటీ ముందు దుర్గం చెరువు పరిసర నివాసితులు హాజరు కావాలని కోర్ట్ తెలిపింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 4 నుంచి ఆరు వారాల లోపు తుది నోటిఫికేషన్ జారీ చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు లేక్ ప్రొటెక్షన్ కమిటీకి హైకోర్టు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ పరిణామంతో దుర్గం చెరువు పరిసర నివాసితులకు ఊరట దక్కినట్టు అయ్యింది. కాగా జెట్ స్పీడ్‌లో హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్తున్నాయి. జూన్ 26 నుంచి కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చి వేసింది. ఆక్రమణలకు గురైన 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కబ్జా చేస్తూ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. వెంటనే రంగంలోకి దిగి హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. హై రీచ్ జా క్రషర్స్‌తో పాటు జేసీబీలతో, బుల్డోజర్లతో కూల్చి వేతలు చేపట్టారు. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు పెంచింది. అమీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. 17 గంటలపాటు నాన్ స్టాప్ గా ఇళ్లులు, భవనాలు, అపార్టుమెట్లు కూల్చివేసింది. అలాగే ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది.

ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం

ఎమ్మెల్యే సునీత ఇంటిపై దాడి దారుణం
వరుస దాడుల వెనక కాంగ్రెస్ కుట్రలు
ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘాటు విమర్శలు

మెదక్ :

ఈ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హక్కులను పూర్తిగా కాలరాస్తుందని మండిపడ్డారు. నర్సాపూర్ గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మొన్న సిద్దిపేటలో నా కార్యాలయం మీద దాడి కావచ్చు, హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, రాష్ట్రంలో గూండాయిజం రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతుంది అని హరీశ్‌రావు తెలిపారు.తెలంగాణ కున్న మంచి పేరును మంటగలిపి.. ఈరోజు బీహార్‌లాగా తెలంగాణను మారుస్తున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నిన్న సునీతా లక్ష్మారెడ్డి ఇంటిమీద జరిగిన దాడి కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సాహంతో జరిగిన దాడి అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతిపక్షాల మీద దాడి చేసే విధంగా ప్రోత్సహించినట్లు ఉన్నాయి. ఎమ్మెల్యే నివాసంలో లేనప్పుడు ఉద్దేశపూర్వకంగా దాడి చేయాలని, ఎమ్మెల్యే ఇంటి ముందు పటాకులు కాల్చడం, ఇంట్లోకి పటాకులు విసరడం ఇంట్లో ఉన్న వారిపై దాడి చేయడం హేయమైన చర్య అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అప్పుడే ఎస్పీ, ఐజీతో మాట్లాడాను.. వెంటనే కాంగ్రెస్ గూండాలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దాడి చేశారన్న విషయం వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నది. అంతే కాకుండా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌పై కూడా దాడి చేసే ప్రయత్నం చేశారు. హెడ్ కానిస్టేబుల్ చేతిలోని ఫోన్ లాక్కోని నెట్టేస్తే, ఆయన కింద పడిపోయాడు. పోలీసులపై దాడి జరిగినా కేసు నమోదు చేయడం లేదు. కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. దేశంలో తెలంగాణ పోలీసులు అంటే మంచి పేరు ఉండేది కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి పోలీసులను చెడగొడుతున్నారని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. పోలీసు అధికారులు ఒక విషయం గుర్తుపెట్టుకోండి ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి శాశ్వతం కాదు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది.. ఏనాడైనా ఎమ్మెల్యేల ఇంటిపైన దాడి జరిగిందా? ఫిర్యాదు ఇచ్చిన 24 గంటల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయి. కాంగ్రెస్ గూండాల రాజ్యంలో ఎఫ్ఐఆర్ ఫైల్ చేయరు.. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయరు. వెంటనే గోమారంలో దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను అరెస్ట్ చేయాలి. దాడిని ప్రోత్సహించిన వారిపై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌కి కూడా వెళ్తాం. దాడి చేసిన వారికి శిక్ష పడేదాకా వదిలి పెట్టం అన్నారు. ఇది ప్రజా పాలన కాదు గూండాల పాలన. మా ఓపికకు కూడా ఒక హద్దు ఉంటది. పోలీసులు ఇలాంటి దాడులను కట్టడి చేయడంలో విఫలమైతే రాయలసీమ లాంటి ఫ్యాక్షన్ పరిస్థితులు తెలంగాణలో కూడా వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ ప్రాంతంతో, తెలంగాణ ప్రజలతో మాది పేగు బంధం. ఎక్కడ ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా మేము చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాం. అదేవిధంగా ప్రభుత్వం పోలీసులు కూడా వ్యవహరిస్తే మంచిది. ఇంట్లో చొరబడి దాడి చేసిన వారిని అరెస్టు చేసి రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉందని నిరూపించుకోవాలి. డిజిపి పదవికి గౌరవం తెచ్చే విధంగా చట్టానికి వ్యతిరేకంగా ఎవరు వెళ్లిన వారిని ఉపేక్షించవద్దు అని సూచిస్తున్నాను. ఈ ఘటనపై డీజీపీ వెంటనే స్పందించి దాడి చేసిన వారిని అరెస్ట్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. ఒకవేళ అరెస్టు చేయనట్లయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. మీడియా సమావేశంలో సునీతా లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రుడికి ముంపు ముప్పు..

మొదటిపేజీ తరువాయి

వీరభద్రుడు స్వామి ఆలయం వద్ద ఆందోళన చేస్తున్న భక్తులు



పురాతన

దుస్తులు సిద్ధం...

ఇచ్చుడే ఆలస్యం

- ముఖ్యమంత్రితో ప్రారంభానికి ముహూర్తమెప్పుడో?
- యూనిఫామ్స్ కోసం అంగన్వాడి చిన్నారుల ఎదురుచూపులు

పెద్దపల్లి ప్రతినిధి(నినాదం): ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మాదిరిగానే అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఎకరూప దుస్తులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినా పంపిణీలో జాప్యం జరుగు తోంది. తొలి విడతగా ఇవ్వదలచిన యూనిఫామ్స్ కుట్టుడు పూర్తయినా రాష్ట్రస్థాయి లో పంపిణీ ప్రారంభం కార్యక్రమం కోసం అధికారులు నిరీక్షిస్తున్నారు. మరోవైపు ఏకరూప దుస్తులు ఎప్పుడిస్తారోనని చిన్నారులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 149 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 35700 అంగన్వాడి కేంద్రా లున్నాయి. ప్రీస్కూల్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇవ్వాలని భావించిన ప్రభుత్వం కొన్ని నెలల క్రితమే అన్ని జిల్లాలకు గ్రే కలర్ వస్త్రాన్ని పంపించారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు తొలి విడతగా ఏకరూప దుస్తులు ఇవ్వాలని నిర్ణయిం చారు. స్వశక్తి సంఘాల ద్వారా ఇప్పటికే యూనిఫామ్ కుట్టడం పూర్తయింది. జిల్లా కేంద్రాల నుంచి యూనిఫామ్స్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాలకు యూనిఫామ్‌లు చేరా యి. కొన్నిచోట్ల అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ చేశారు. ఒక్కో విద్యార్థికి రెండు జతల యూని ఫామ్ ఇవ్వాలని నిర్ణయించారు. బాలురకు షర్టు, నిక్కర్, బాలికలకు గౌను ఇవ్వాలని సంకల్పించారు.

పంపిణీ ప్రారంభం కోసం నిరీక్షణ... ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టే ఏ కార్యక్రమాన్నైనా ముఖ్య మంత్రి లేదా సంబంధిత శాఖ మంత్రితో ప్రారంభించడం ఆనవాయితీ. అంగన్వాడీ చిన్నా రులకు ఏక రూప దుస్తుల పంపిణీ కూడా ముఖ్యమంత్రి లేదా సంబంధిత శాఖ మంత్రి ఏదో ఒకచోట ప్రారంభించిన తర్వాతే రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగించాలని అధికారులు చూస్తు న్నారు. దీంతో యునిఫామ్స్ పంపిణీ జాప్యం అనివార్యంగా మారింది.

రెండో విడత జిల్లాలకు చేరిన వస్త్రం... అంగ న్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు యూనిఫామ్స్ ఇచ్చేందుకు రెండో విడతగా వస్త్రం జిల్లాలకు చేరింది. యూనిఫామ్స్ కుట్టడం కొనసాగు తోంది. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో తొలి విడత యూనిఫామ్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. సొంత భవనాలున్న అంగన్వాడీ కేంద్రాలకు రెండో విడతలో యూనిఫామ్స్ ఇవ్వనున్నారు.

తిరుమల ఆలయంలో

శాంతి హోమం

- పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంలో ప్రోక్షణ
- ఒకరోజు హోమంతో అంతటా సంప్రోక్షణ కార్యక్రమం
- స్వచ్ఛమైన నేతితోనే లడ్డూలు.. ఇతర ప్రసాదాల తయారీ
- తితిదే ఈవో శ్యామలరావు, ప్రధానార్చకుల వివరణ

తిరుమల: శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం నిర్వహించారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంతో అపచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మహా శాంతియాగం చేపట్టారు. పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా హోమం పూర్తి అయ్యింది. సోమవారం రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహాశాంతి యాగాన్ని నిర్వహించారు. ఆలయంలోని యాగశాలలో ఆగమ పండితులు, అర్చకులు హోమం నిర్వహించారు. ముందుగా మహాశాంతి యాగం, వాస్తూ హోమం నిర్వహణ జరిగింది. కాగా శ్రీవారికి నిర్వహించే ఆర్జితసేవలకు ఆటంకం కలగకుండా ఒక్కరోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయించారు. ప్రస్తుతం మహాశాంతియాగం ముగియగా.. పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంతో పాటు వకుళ మాత పోటు, లడ్డు పోటు, బూందీ పోటు, ప్రసాద విక్రయశాలల్లో అర్చకులు సంప్రోక్షణ చేపట్టారు. ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం తితిదే ఈవో శ్యామలరావు, ఆలయ అర్చకులు విరీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామి వారికి మహానైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం చేశాం. పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశాం. లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలొద్దు. పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయింది. మార్చిన నెయ్యితోనే ఆ తర్వాత ప్రసాదాలు తయారుచేశాం. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతిహోమం, ప్రోక్షణతో తొలగుతాయని వేణుగోపాల దీక్షితులు అన్నారు. తిరుమలలో కలకలం రేపిన కల్తీ నెయ్యి దోషాన్ని గత నెల ఆగస్టులో సంప్రోక్షణతో పోగొట్టామని, భక్తులు ఎవరూ ఆందోళన చెందవద్దని టీటీడీ కార్యనిర్వహణాధికారి శ్యామలరావు వెల్లడిరచారు. తిరుమల ఆలయంలో నిర్వహించే అనేక కార్యక్రమాల్లో తెలుసో తెలియక జరిగే దోష నివారణకు ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తాం. ఇందులో భాగంగా ఆగస్టులోనే ఆలయంలో అన్న ప్రసాదపోటు, లడ్డూ పోటులో సంప్రోక్షణ చేశాం. అందులోని కృష్ణస్వామి మూర్తులకు పవిత్రాలను సమర్పించాం. కల్తీ నెయ్యి వలన ఏమైనా దోషాలు ఉండుంటే కూడా తొలగిపోయాయి.

అయినప్పటికీ భక్తుల్లో నెలకొన్న ఆందోళన దృష్ట్యా ఆగమశాస్త్ర పండితులు, పెద్దజియ్యంగార్లను సంప్రదించిన తర్వాత సీఎం చంద్రబాబు శ్రీవారి ఆలయంలో ఒకరోజు శాంతి హోమం నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు శాంతిహోమం చేపట్టామని అన్నారు. శ్రీవారి ఆలయంలోని యాగబావి వద్ద యాగశాలలో, మూడు హోమగుండాలు (వాస్తు, సభ్యం, పౌండరీక) ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా నిర్వహించామని అన్నారు. అదేవిధంగా అన్ని ఆలయాల్లో పంచగవ్య ప్రోక్షణ చేపట్టామని ఈవో శ్యామలరావు వివరించారు.

ప్రతిపక్ష నాయకుని హోదా కోసం కేటీఆర్, హరీశ్ ఫైట్: విప్ బీర్ల ఐలయ్య

హైదరాబాద్: ప్రతిపక్షహోదా కోసం బావబా మ్మర్దులు హరీశ్‌రావు, కేటీఆర్ కొట్టుకుంటు న్నారని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య విమర్శిం చారు. సోమవారం(సెప్టెంబర్23) ఐలయ్య మీడియాతో చిట్‌చాట్? మాట్లాడారు.'కేసీఆర్ రైతులను ముంచాడు.హరీష్ డెయిరీలను నాశనం చేశాడు. ప్రతిపక్ష నాయకుడి హోదా కోసం బావబామ్మర్దులు కొట్టుకుంటున్నారు. ప్రజారోగ్యంపై కేటీఆర్ కమిటీ వేయడం సిగ్గుమాలిన పని.ప్రజాపాలనకి వస్తున్న ఆదరణ చూసి రంగా, బిల్లాలు ఓర్వలేకపో తున్నారు. గాంధీ హాస్పిటల్ సిబ్బంది మనోధైర్యం దెబ్బతీసేలా కేటీఆర్ వ్యవహరి స్తున్నారు. పదేండ్లలో ఒక్కసారైనా గాంధీ హాస్పిటల్ గురించి ఆలోచించారా? డీప్యూటీ సీఎంగా పనికిరాని రాజయ్య ఈరోజు అవసరం వచ్చారా? దళితున్ని ముందు పెట్టి డ్రామాలాడుతున్నారు. పదేండ్లలో ఉస్మానియా హాస్పిటల్ ఎందుకు కట్టలేకపోయారు?స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మరోసారి బుద్ధి చెప్తారు.హరీశ్‌రావు డెయిరీ కోసం విజయ డైరీ,మదర్ డైరీని గత పదేళ్లలో పూర్తిగా నిర్వీర్యం చేశారు.గత పదేళ్లలో డెయిరీల్లో బీఆర్ఎస్ నాయకులు పంది కొక్కుల్లా మెక్కారు.డెయిరీల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపిస్తాం'అని తెలిపారు.

కావూరి హిల్స్‌లో ఆక్రమణ కూల్చివేత

కోర్టు ఆదేశాలు ఉన్నాయన్న కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్: హైదరాబాద్‌లో హైడ్రా ఆక్రమ ణల కూల్చివేతలు కొనసాగు తున్నాయి. మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది. కావూరి హిల్స్‌లోని పార్కు ప్రాంతంలో ఆక్రమణలను అధికారులు తొల గించారు. పార్కులో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అకాడవిరీపై గత కొంతకాలంగా కావూరి హిల్స్ అసోసియేషన్ ఫిర్యాదు చేస్తోంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం అకాడవిరీ నిర్మాణాలను తొలగించారు. అనంతరం అక్కడ కావూరి హిల్స్ పార్కు అని బోర్డు ఏర్పాటు చేశారు. మరోవైపు దీనిపై స్పోర్ట్స్ అకాడవిరీ నిర్వాహకులు స్పందించారు. కావూరి హిల్స్ అసోసియేషన్ తమకు 25 ఏళ్లకు లీజుకు ఇచ్చిందన్నారు. ఆ గడువు ముగియక ముందే నిర్మాణాలను అన్యాయంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కోర్టు ఆదేశాలతో అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.

కామారెడ్డిలో ఓ ప్రైవేట్ ఆస్పత్రి పైశాచికత్వం

ఫీజు ఇవ్వలేదని రోగికి వేసిన కుట్లు తొలగించిన సిబ్బంది!

కామారెడ్డి: ప్రాణాలతో పోరాడుతూ చికిత్స కోసం వచ్చే ఆభాగ్యులను జలగల్లా పీడించే ప్రైవేట్ ఆస్పత్రులు మన చుట్టూ చాలానే ఉన్నాయి. రోగి మృతి చెందినా పూర్తి ఫీజు చెల్లిస్తే గానీ మృతదేహాలను అప్పగించని ఆస్పత్రులు కూడా ఉన్నాయి. తాజాగా ఫీజుల కోసం ఓ ప్రైవేట్ దవాఖానా సిబ్బంది ఎంతకు తెగించిందో మీరే తెలుసుకోండి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ యువకుడికి కుట్లు వేసినందుకు ఫీజు చెల్లించమని ఆస్పత్రి సిబ్బంది కోరారు. అయితే తన వద్ద అంత డబ్బు లేదని చెప్పినందుకు ఆగ్రహించిన ఆస్పత్రి యాజమన్యం.. యువకుడికి వేసిన కుట్లను తొలగించింది. ఈ దారుణ ఘటన కామారెడ్డి కేంద్రంలో ఆదివారం చోటుచేసుంది. వివరాల్లోకెళ్తే.. కామారెడ్డి పట్టణానికి చెందిన శ్రీను అనే యువకుడు బైక్ వెళ్తుండగా.. అదుపుతప్పి కిందపడి గాయాలపాలయ్యాడు. రక్తస్రావం కావడంతో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ దవాఖానకు వెళ్లాడు. డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు రూ. 300 చెల్లించి చూపించుకున్నాడు. ప్రమాదంలో తగిలిన గాయాలకు దవాఖాన సిబ్బంది కుట్లు వేసి, కట్లు కట్టారు. కుట్ల వేసినందునందుకు మళ్లీ డబ్బులు అడిగారు. తన వద్ద నగదు లేకపోవడంతో క్రెడిట్ కార్డు ద్వారా ఫీజు తీసుకోవాలని చెప్పాడు. అయితే అందుకు దవాఖాన సిబ్బంది నిరాకరించారు. డబ్బు చెల్లించలేదని ఆస్పత్రి సిబ్బంది యువకుడితోపాటు, అతడి వెంట ఉన్న స్నేహితులపై కూడా దాడికి పాల్పడ్డారు. ఫీజు చెల్లించలేదనీ యువకుడికి వేసిన కుట్లను తొలగించి తమ పైశాచికత్వాన్ని చాటుకున్నారు. పూర్తిగా వేసిన కుట్లు తొలగించడంతో.. బాధిత యువకుడిని అతని స్నేహితులు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. దీంతో యువకుడి బంధువులు దవాఖాన వద్ద ఆందోళనకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. హైదరాబాద్‌లోని చంద్రాయణగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఓ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికంగా ఉంటున్న షేక్ ఇస్మాయిల్, సుల్తానా బేగం దంపతులకు ఇటీవల ఓ మగ శిశువు జన్మించాడు. ఈ శిశు శు వీరికి నాలుగో సంతానం. దీంతో 15 రోజుల చిన్నారిని అమ్మకానికి పెట్టారు. అందుకు మెహది అనే వ్యక్తిని సంప్రదించారు. అతడు ఫాతిమా రహ్మత్ అనే మరో వ్యక్తికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. దీంతో వారంతా కలిసి చిన్నారి విక్రయించేందుకు చంద్రాయణ గుట్టలో కలుసుకున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు శిశువు తల్లిదండ్రులతో సహా తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు.

సైబర్ దోపిడీ

- చదువుకున్నవారే సైబర్ నేరస్తుల బారిన పడి బాధితులుగా మారుతున్నారు
- సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు 10 నుండి 15కుపైగా ఫిర్యాదులు
- అత్యధికంగా పెట్టుబడి పేరుతో వచ్చే మోసాలతో పాటు కొరియర్ ఫ్రాడ్‌లే అధికంగా ఉంటున్న వైనం

హైదరాబాద్, (నినాదం న్యూస్) : సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త దారులు వెతుక్కుంటూ నేరాలకు పాల్పడుతున్నారు. కష్టపడి సంపాదిం చిన డబ్బు మొత్తాన్ని సైబర్ నేరస్థుల ట్రాప్ కి గురవుతున్న బాధితులు క్షణాల్లో కష్టార్జితం మొత్తాన్ని పోగొట్టుకుంటు న్నారు. అత్యధికంగా చదువుకున్నవారే సైబర్ నేరస్తుల బారిన పడి బాధితులుగా మారుతున్నారు. ఈజీగా డబ్బు సంపాదించవచ్చని దురాశతో విద్యావంతులు సైతం సైబర్ నేరస్తుల ట్రాప్‌కు చిక్కుతున్నారు. ప్రతి ఏడాది సైబర్ క్రైమ్ కేసులు సుమారు 30 శాతానికి పైగా పెరుగుతూనే ఉన్నాయి. టెక్నా లజీ పరంగా అవగాహన పెరుగుతున్నప్ప టికీ నేరస్తులు సైతం తమదైన శైలిలో వ్యూహాలు రచిస్తున్నారు. ఒక చదువుకోలేని మూరుడు, ఎంతో విద్యావంతుడైన చదువుకున్న వాడిని మోసం చేస్తున్నాడు. 8 నెలల వ్యవధిలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో సుమారు రెండువేలపైగా కేసులు నమోదయ్యా యి. వీరిలో ఎక్కువ సంఖ్యలో బాధితులు ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో మోసపోయారు. ఒక హైదరా బాద్ నుండే దాదాపు 205 కోట్ల రూపా యలను బాధితులు మోసపోయారు. ప్రతిరోజు హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కు 10 నుండి 15కుపైగా ఫిర్యాదులు వస్తున్నాయి. అత్యధికం గా పెట్టుబడి పేరుతో వచ్చే మోసాలతో పాటు కొరియర్ ఫ్రాడ్‌లే అధికంగా ఉంటున్నాయి. ప్రతి నెల సగటున 30 కోట్ల రూపాయలకు పైగా నగదును సైబర్ నేరస్తులు బాధితుల నుండి దోచేస్తున్నారు. గతంతో పోలిస్తే సైబర్ క్రైమ్ కేసులు అంతకింతకు పెరుగుతున్నాయి. 2022లో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2457 కేసులు నమోదు కాగా బాధితులు నష్టపోయిన డబ్బు 82 కోట్లకు పైగా ఉండేది. 2023లో 2735 కేసులు నమోదు అవ్వగా వాటిలో 133 కోట్ల రూపాయలు బాధితులు మోసపోయారు. ఇక తాజాగా 2024లో ఇప్పటివరకు 2105 కేసులు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో నమోదు అవ్వగా 205.70 కోట్ల రూపాయలు బాధితుల నుండి నిందితులు కాజేశారు. ఇలాంటి వారినైనా ట్రాప్ లో పడేయటం సైబర్ నేరస్తులకు వెన్నతో పెట్టిన విద్య. అలాంటి నేరస్తుల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ అలర్ట్‌గా ఉండాలి అని పోలీసులు సూచిస్తున్నారు. ఈజీ మనీకి ఆశపడి కష్టపడి సంపాదించిందంతా పోగొట్టుకోవద్దని ప్రజలకు పోలీసులు సూచిస్తున్నారు.

కేటీఆర్, పొంగులేటికి

మహేశ్వర్‌రెడ్డి సవాల్

హైదరాబాద్: బీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో కలిపేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఢిల్లీ పెద్దలతో మాట్లాడుతున్నాడని బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్‌కు బీఆర్ఎస్‌కు చీకటి ఒప్పందం లేకుంటే ఎందుకు బీఆర్ఎస్ నేతల మీద సీబీఐ,ఈడీ ఎంక్వైరీని కాంగ్రెస్ కోరడం లేదని ?ప్రశ్నించారు. మహేశ్వర్‌రెడ్డి సోమవారం(సెప్టెంబర్23) మీడియాతో మాట్లాడారు. 'కేటీఆర్ ఇప్పుడు కళ్ళు తెరుచుకొని మేము బతికే ఉన్నామనే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ ఎప్పుడో అమృత్ పథకం అవకతవలపై మాట్లాడింది.కేసీఆర్ కుటుం బాన్ని కాపాడుతున్నదే కాంగ్రెస్ పార్టీ.కేటీఆర్,హరీష్ ఢిల్లీ వెళ్లి కేసి వేణుగోపా ల్‌తో కలిసి పని చేస్తామని చెప్పిన మాట వాస్తవం కాదా? పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఒప్పందం కుదిరి మీకు అనుకూలంగా ఉన్న మాట వాస్తవం కదా?అమృత్ టెండర్ల విషయంలో కేంద్రానికి నివేదిక ఇచ్చా.సుజన్‌రెడ్డి సీఎంకు బామ్మర్ది,బీఆర్ఎస్‌కు అల్లుడో అని రెండు పార్టీలు ఆరోపించికుంటున్నాయి. గ్లోబల్ టెండర్ల పేరుతో అమృత్ టెండర్లు కట్టబెట్టారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబానికి చెందిన సంస్థకు కాంట్రాక్టు ఇవ్వడం అధికార దుర్వినియోగమే. మంత్రిగా కొనసాగడానికి పొంగులేటికి నైతిక అర్హత లేదు.మంత్రి పొంగులేటి, కేటీఆర్‌కు నేను సవాలు చేస్తున్నా.నేను చేసిన అరోపణలు వాస్తవమని తేల్చకపోతే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా.లేదంటే మీరు రాజకీయాల నుంచి తప్పుకుంటారా?'అని మహేశ్వర్‌రెడ్డి ఛాలెంజ్ చేశారు.

ఏపీలో రౌడీల రాజ్యం నడుస్తోంది: జూపూడి ప్రభాకర్

తాడేపల్లి: ఏపీలో రౌడీరాజ్యం కొనసాగు తోందని, రౌడీలు,రాజకీయ నాయకులు కలిసి జనానికి చుక్కలు చూపిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో జూపూడి సోమవారం (సెప్టెం బర్23) మీడియాతో మాట్లాడారు. 'కాకినాడ టౌన్‌లో ఉన్న మెడికల్ కాలేజీలో ఎమ్మెల్యే నానాజి రాద్దాంతం చేశారు. నానాజీ మీద పదకొండు కేసులున్నాయి. అలాంటి రౌడీని పవన్ కళ్యాణ్ ఎందుకు వెనుకేసుకు వస్తున్నారు? రంగరాయ మెడికల్ కాలేజీకి ఎంతో గొప్ప చరిత్ర ఉంది.అలాంటి కాలేజీలో ప్రొఫెసర్లను,అమ్మాయిలను ఎమ్మెల్యే మనుషులు వేధిస్తున్నారు.దీనిపై ప్రొఫెసర్ ఉమామహేశ్వ రరావు ప్రశ్నిస్తే ఆయనపై దాడి చేశారు. రౌడీ ఎమ్మెల్యేని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పవన్ కళ్యాణ్‌కు స్టూడెంట్స్ డిమాండ్ చేస్తు న్నారు. ఒక ఎస్సీ డాక్టర్‌ను పచ్చి బూతులతో ఎమ్మెల్యే దూషించారు.దళితులు కన్నెర్ర చేస్తే కొట్టుకుపోతారు జాగ్రత్త.కలెక్టర్,ఎస్పీ కలిసి ఈ కేసును రాజీ చేస్తున్నారు.ఆ అధికారులు ఇలాంటి పనులు చేయడడానికే ఉన్నారా?దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తాం.వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ ఏం చేస్తున్నారు?మంత్రి సత్యకుమార్ కూడా ఒకప్పుడు రౌడీనే. డాక్టర్ ఉమామహేశ్వరరావు ఆత్మగౌరవానికి భంగం కలిగింది.దానికి తిరిగి ఎవరు తెచ్చిస్తారు? ప్రజలు ఆగ్రహిస్తే నానాజీ లాంటి తురుమ్ ఖాన్‌లు కనుమరుగు అవుతారు.జనం నిలదీసేసరికి ప్రాయచ్చితదీక్ష చేస్తున్నానని ఎమ్మెల్యే అంటున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్లు చేసే ఉద్యమానికి దళిత సంఘాలు మద్దతి స్తాయి. రఘురామకృష్ణంరాజు అంబేద్కర్ ఫ్లెక్సీని తగులపెట్టారు.రఘురామకృష్ణంరాజు దళితులకు క్షమాపణలు చెప్పాలి. దళితులంతా ఇప్పటి వరకు ఎంతో సహనంతో ఉన్నారు. దళితులంతా వైసీపికి మద్దతు ఇస్తున్నందుకు కక్ష కట్టారు.ప్రజలను తక్కువ అంచనా వేయొద్దు.ఏం సాధించారని వంద రోజుల పండుగ చేసుకుంటున్నారు. ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు కేసును సుమోటోగా తీసుకుని విచారించాలి.దళిత ఉద్యోగులకు సరైన పోస్టింగులు కూడా ఇవ్వడం లేదు.టీటీడీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయింది'అని జూపూడి హెచ్చరించారు.

హైడ్రాతో ప్రజల్లో భయాందోళనలు

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదరాబాద్: శనివారం, ఆదివారం వస్తుందంటే హైదారా బాద్‌లో ప్రజలు భయంతో ఉండాల్సిన పరిస్థితి ఉందని కూక ట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యాఖ్యానించారు. కూకట్‌పల్లి నల్ల చెరువులో హైడ్రా కూల్చివేతలపై సోమ వారం విరీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా కమిషనర్ వ్యాఖ్య లకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. కూల్చి వేతలు చేశాక డిబ్రిస్ తీసివేయకుండా, చెత్తను జమ చేస్తు న్నారని తెలిపారు. నల్ల చెరువులో ఆదివారం కూల్చివేతలు చేపట్టిన స్థలం పట్టదారులకు చెందిందని.. పట్టాదారులకు ఏ విధమైన న్యాయం చేయనున్నారని ప్రశ్నించారు. చెరువులలో పట్టాలు ఉన్న వారికి నష్ట పరిహారం చెల్లించి, ఆ స్థలాన్ని ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిన్న షెడ్లు కూల్చివేస్తున్న సమయంలో అక్కడ ఉంటున్న వారికి కనీసం వారి సామాన్లను తరలించేందుకు కూడా సమయం ఇవ్వక పోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. హైడ్రా విధి విధా నాలను స్పష్టం చేయాలన్నారు. రాత్రి నోటీసులు ఇచ్చి, ఉద యాన్నే కూల్చి వేస్తే అక్కడ ఉంటున్న వారి పరిస్థితి ఏంటి అంటూ మండి పడ్డారు. నిన్న కూల్చివేతలలో నష్టపోయిన వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శని వారం, ఆదివారం హైడ్రా కాదు హైడ్రామా చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా నిన్న కూల్చివేతలు చేపట్టారని విమర్శించారు. ప్రజలను సంక్షేమ పథకాల నుంచి దారి మళ్లించేందుకు హైడ్రా కూల్చివేతలు చేస్తున్నారని మాధవరం కృష్ణారావు తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు. కాగా.. కూకట్‌పల్లిలో, అవిరీన్‌పూర్ మునిసిపా లిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నిన్న హైడ్రా నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీ ఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకు పైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. రెవెన్యూ, నీటి పారుదల, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి హైడ్రా బృందం కూల్చివేతలు చేప ట్టింది. మూడు ప్రాంతాల్లోని 8ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్ర మణలు, భవనాలు తొలగించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అయితే తమ సామాన్లను కూడా తీసు కునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు. అప్పులు చేసి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే తాము హైడ్రా చర్యతో రూ.లక్షల్లో నష్టపోయి రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

సంపాదకీయం

తిరుమల పవిత్రతను
సవాల్‌గా తీసుకోవాలి !

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం కాస్తా రాజకీయ విమర్శలకు దారితీయడం దారుణం. నిజానికి ఇక్కడ భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. కోట్లాది మంది హిందువులను దారుణంగా మోసం చేశారు. జగన్ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందన్న విషయం తేలినందున..ఎవరు కల్తీ చేశారో..గుర్తించాలి. ఆ సంస్థపై చర్య తీసుకోవాలి. కల్తీ నెయ్యి సరఫరా జరుగుతున్నదని తెలిసీ ఎందుకు ఇలా చేశారన్నది కూపీ లాగాలి. హైందవేతరులు టిటిడి ఛైర్మన్‌గా ఉన్నందున వారికి దీవుడిపైనా, ఆలయ పవిత్రతపైనా పెద్దగా పట్టింపులు, నమ్మకాలు లేకపోవచ్చు. ఇప్పుడు చంద్రబాబు తిరుమల విషయంలో ఓ ప్రత్యేక చట్టం చేసి పవిత్రతను కాపాడేందుకు రంగంఓలకి దిగాలి. హైందవేతరులు ఎవరు కూడా తిరుమల బొర్డు ఛైర్మన్లుగా, సభ్యులుగా ఉండకుండా చట్టం తీసుకుని రావాలి. తిరుమలకు సంబంధించినంత వరకు అన్యమత ఉద్యోగులు అక్క పనిచేయకుండా నిర్ణయం తీసుకోవాలి. అలా ఎవరైనా ఇప్పటికీ ఉంటే వారిని పంపించి వేయాలి. తక్షణ కర్తవ్యంగా ఈ పనిచేసి దెబ్బతిన్న భక్తుల మనోభావాలకు ఉపశమనం కలిగించాలి. ఇక నెయ్య విషయంలో కూడా తిరుమల మరో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దేవదేవుడికి కోట్లాది రూపాయల సంపత్తి ఉంది. గోశాలలు ఉన్నాయి. గోవులు ఉన్నాయి. భక్తులు గోవులను దానం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అందువల్ల టిటిడి ఆధ్వర్యంలో గోశాలలను నిర్వహించాలి. ప్రత్యేక నెయ్యి, పాల ఉత్పత్తులను తయారు చేసుకునే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి. దీంతో గో సంరోణ కూడా జరగగలదు. తిరుమల శ్రీనివాసుడికి డబ్బుల కొదవ లేనందున గోవుల పెంపకం పెద్ద కష్టమేమీ కాదు. శ్రీవారి లడ్డూకున్న పవిత్రతను కాపాడేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకోవాలి. తిరుమల ప్రసాదాల నాణ్యత పెంచాలి. ఆచారాలను మరింత పకడ్బందీగా కొనసాగించాలి. రాజకీయాలకు దూరంగా తిరుమల వ్యవహారాలను నడిరచాలి. తిరుమలో లడ్డూ మొదలుకుని ఏ ప్రసాదం రుచి చూసినా..అద్భుతంగా ఉంటుంది. అది మరోచోట దొరకదు. కానరాదు. ఇదంతా ఆ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి మహత్యం అని శ్రీవారి భక్తులు విశ్వసిస్తారు. శతాబ్దాలుగా తన ప్రాశస్త్యం నిలుపుకొంటూ వచ్చిన లడ్డూను నాణ్యతను గత జగన్‌రెడ్డి ప్రభుత్వం దెబ్బతీయగలిగింది. వారి స్వార్థం కోసం తిరుమలను దుర్వినియోగం చేశారు. టిటిడి ఛైర్మన్లుగా క్రిష్టియన్లను నియమించినా సనాతన హిందూ ధర్మ సంస్థలు నోరు మెదపలేదు. అలాగే ఇటీవలి కాలంలో లడ్డూ నాణ్యత దారుణంగా పడిపోయింది. గతంలో తిరుమల లడ్డూ ఘుమఘుమ లు వెదజల్లేవి. ఈ మధ్య కాలంలో ఆ ఘుమఘుమలు మాయమయ్యాయి. లడ్డూ కూడా ఎండిపోయి నట్టుగా ఉంటోంది. ఇలా జరగడానికి తిరుమల తిరుపతి దేవస్థానం గత పాలకవర్గం నిర్వాకమే కారణం. నాసిరకం నెయ్యితో పాటు జీడిపప్పు, కిస్మిస్‌లు కూడా నాణ్యమైనవి వాడకపోవడంతో లడ్డూ తన రుచిని,నాణ్యతను కోల్పోయింది. ఇప్పుడు లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో కల్తీ జరిగిందని తేలింది. ఈ మహా పాతకానికి ఎవరు కారణం అన్నది తేల్చాలి. కాంట్రాక్టర్లను ఎందుకు మార్చారన్నది తేలాలి. గత పాలక మండలి రేటు తగ్గించిన కారణంగా నెయ్యి సరఫరాదారులు కల్తీ నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన ఆవు నెయ్యిని పేరొందిన కంపెనీలు బహిరంగ మార్కెట్‌లో కిలో 800 రూపాయల వరకు విక్రయిస్తుండగా టీటీడీ పాలక మండలి మాత్రం రూ.400 కంటే తక్కువకు నెయ్యి టెండర్లను ఖరారు చేసింది. ఈ తప్పుడు నిర్ణయం కారణంగానే కల్తీ నెయ్యి సరఫరా అయింది. మహాప్రసాదాన్ని కలుషితం చేసి భక్తుల మనోభావాలను దారుణంగా దెబ్బతీశారు. ఆ దేవదేవుడికి అపచారం చేశారు. శ్రీవారిపై భయం ఉన్నవాళ్లు ఇలా చేయరు. ఇంతటి దారుణానికి ఒడిగట్టరు. కాసుల కక్కుర్తి కారణంగా ఈ ధరలకు దిగారని తెలుసుకోవచ్చు. భక్తుల సొమ్ము తోనే ప్రసాదాలకు అవసరమైన ముడి సరుకులను కొనుగోలు చేస్తారు. ఇందులో నాణ్యత విషయంలో రాజీపడి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. అలాంటప్పుడు ఇలా ఎందుకు చేశారన్నది విచారణ చేయించాలి. నెయ్యి కల్తీ జరిగిందా? లేదా? అని నిర్ధారించే ల్యాబ్‌లు తిరుపతిలో లేవు. అందుకే ఇష్టా రాజ్యంగా కల్తీ నెయ్యి సరఫరా సాగింది. నాటి పాలక మండలి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి,ఈవో ధర్మారెడ్డి.. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కోసం ఆ దేవదేవుడిని ముడిసరుకుగా వాడుకున్నారు. గత ఐదేళ్లుగా రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో శ్రీవారి సన్నిధిలో అవినీతి పేరుపోయింది. విఐపి టిక్కెట్లను కూడా అమ్ముకున్నారంటే ఎంతకు దిగజారారో తెలుసుకోవచ్చు. నాణ్యమైన నెయ్యి కావాలంటే తక్కువ ధరకు ఇవ్వలేమని పేరున్న సంస్థలు స్పష్టం చేసినప్పుడు..ఇతరులు తక్కువకు సరఫరా చేస్తామంటే ఒప్పు కోవడంలోనే గోల్‌మాల్ జరిగింది. కనీస పాపభీతి కూడా లేకుండా దేవుడిపైన నమ్మకంతో భక్తులు సమకూర్చిన సొమ్ముకే కన్నం వేశారు. కమీషన్ల పర్వానికి తెరలేపారు. ప్రముఖులకు దేవుడిపై ఉన్న భక్తిని ఆసరాగా చేసుకొని వ్యక్తిగత పలుకుబడి పెంచుకున్నారు. మొత్తంగా తిరుమలను కలుషితం చేశారు. ఈ క్రమంలో పాలక మండలిలో సభ్యులుగా నియమితులవడానికి పోటీ పెరిగిపోయింది. శ్రీవెంకటేశ్వరుడిపై భక్తితో కాకుండా ఆ దేవదేవుడిని సొంత అవసరాలకు వాడుకోవడానికి ఎంతైనా ఇచ్చి పాలక మండలి సభ్యులుగా నియమితులు కావడానికి కొందరు ప్రయత్నించారు. క్రమంగా టీటీడీ చైర్మన్ పదవి కూడా రాజకీయ పునరావాస కేంద్రంగా మారిపోయింది. అందువల్ల ఈ పద్ధతికి ఇక స్వస్తి పలకాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాల్సిన బాధ్యత చంద్రబాబుదే. తాను శ్రీవారి దయతోనే బతికి బయటపడ్డానని చెబుతున్న చంద్రబాబు తక్షణం హైందవేతరులు, రాజకీయనేతలను టిటిడి ఛైర్మన్ సహా ఇతర పదవులకు దూరంగా ఉంచాలి. హైందవేతర ఉద్యోగులను, దేవుండటే నమ్మకం లేని వారిని అక్కడి నించి పంపించేయాలి. అతిపెద్ద డెయిరీని కేవలం గోవులతో నిర్వహించేలా చేయాలి. అప్పుడే తిరుమల పవిత్రతకు భంగం కలగదు. మొత్తంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ప్రక్షాళనకు చంద్రబాబు నడుం బిగించాలి. ఇదో పవిత్ర యజ్ఞంగా చూడాలి.

జాతీయ రాజకీయాల్లో
తనదైన ముద్ర

ఏచూరి లేకపోవడం రాజకీయాల్లో పెద్ద లోటు ఇప్పట్లో దానిని పూడ్చడం కూడా కష్టమే

న్యూఢిల్లీ:

ప్రస్తు రాజకీయ తరుణంలో సీతరాం ఏచూరి లేని లోటు కనిపిస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలు. నిజానికి ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం ఉండాలి. అదికూడా నిబద్ధత కలిగిన నాయకుడి అధ్యక్షుడిగా ఉంటే మంచిది. జాతీయ రాజకీయాల్లో ఇప్పుడు ఆ లోటు కనిపిస్తోంది. నిగ్గదీసే నిబద్ధ రాజకీయాలు కరువయ్యాయి. ఈ తరుణంలో సీతరాం ఏచూరి మరణం జాతీయ రాజకీయాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఇది సిపిఎం లేదా లెఫ్ట్ రాజకీయాలకు కూడా వర్తిస్తుంది. దేశ జాతీయ రాజకీయాలు కీలకమైన మలుపులో వున్న ఈ తరుణంలో సీతారాం ఏచూరి అకాల మరణం సిపిఎంకి పెద్ద ఎదురుదెబ్బ. మొత్త వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక వాద శక్తులకు తీరని నష్టం.దోపిడి రహిత సమాజం కోసం జరిపే పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేం దుకు ఏచూరి ఎంతగానో కృషి చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న నిరణయాల్లో మంచివి,చెడువీ ఉంటున్నాయి. ఇలాంటి సందర్భాల్లో మంచిని మంచిగా, చెడును చెడుగా విశ్లేషించే నాయకుడుగా ఏచూరి లేకపోవడం ప్రజలకు కూడా పెద్ద లోటుగానే భావించాలి. తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో పోరాడుతూ ఇక్కడి ఎయిమ్స్‌లో ఆయన గత గురువారం కన్నుమూశారు. పార్టీ అగ్ర నేతల్లో ఒకరైన ఏచూరి వామపక్ష ఉద్యమ విశిష్ట నేతల్లో అగ్రగణ్యులు. ప్రముఖ మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త కూడా. ఆర్థిక శాస్త్రంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ రెండిరట్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన తెలివైన విద్యార్థి. 1974లో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలో విద్యార్థి ఉద్యమంలో ఆయన చేరారు. ఆ తర్వాత ఎస్ఎఫ్ఐ నాయకుడయ్యారు. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే జెఎన్‌యు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు ఎన్నికయ్యారు. 1984 నుండి 1986 వరకు ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడిగా పనిచేశారు. విద్యార్థి సంఘాన్ని అఖిల భారతస్థాయిలో ఒక శక్తిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు.

1975లో సీతారాం ఏచూరి సిపిఎంలో చేరారు. ఆయన చేపట్టిన రాజకీయ కార్యకలాపాల కారణంగా ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయ్యారు. 1985లో పార్టీ 12వ మహాసభల్లో కేంద్ర కమిటీకి ఎన్నికైన ఆయన చివరి వరకు కొనసాగారు. 1989లో కేంద్ర కార్యదర్శి వర్గానికి ఎన్నికయ్యారు. 1992లో పార్టీ 14వ మహాసభల్లో పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. 2015లో పార్టీ 21వ మహాసభల్లో సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏచూరి చివరి వరకు అదే పదవిలో కొనసాగారు. మూడు దశాబ్దాలకుపైగా కేంద్ర పార్టీ నాయకత్వ బృందంలో భాగంగా ప్రతీసారీ పలు అంశాలపై పార్టీ రాజకీయ వైఖరులను రూపొందించడంలో ముఖ్య భూమిక పోషించారు. సైద్ధాంతిక విభాగంలో సీతారాం ఏచూరి విశిష్టమైన పాత్ర పోషించారు. సోషలిజానికి ఎదురుదెబ్బలు తగలడంతో పార్టీ సైద్ధాంతిక వైఖరులను రూపొందించిన 14వ మహాసభల్లో నిర్దిష్టమైన సైద్ధాంతిక అంశాలపై పార్టీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని కామ్రేడ్ సీతారాం ఏచూరి రూపొందించి మహాసభ ముందుంచారు. ఆ తర్వాత, 2012లో పార్టీ 20వ మహాసభల్లో సైద్ధాంతిక వైఖరులను సవరించిన తీర్మానాన్ని మొదటగా బలపరిచింది కూడా ఏచూరే. తదనంతరం ఆ తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది. పార్టీ కేంద్ర కమిటీ అంతర్జాతీయ విభాగాధిపతిగా ఏచూరి వివిధ అంతర్జాతీయ కమ్యూనిస్టు, ప్రగతిశీల శక్తుల వేదికలపై పాల్గొన్నారు. సోషలిస్టు దేశాలతో సంబంధాలను బలోపేతం చేశారు. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలకు సంఘీభావం ప్రకటించారు. ఆయన స్వయంగా మంచి రచయిత కూడా. 2005 నుండి 2017 వరకు రెండుసార్లు ఆయన రాజ్యసభ సభ్యుడిగా వున్నారు. సిపిఎం గ్రూపు నాయకుడిగా వున్న ఆయన సమర్థవంతమైన పార్లమెంటేరియన్‌గా తనను తాను నిరూపించు కున్నారు. ఎన్నో సమస్యలను నిర్మొహమాటంగా లేవనెత్తేవారు.

ఛలోక్తులతో ప్రబుత్వాన్ని విమర్శించేవారు. విధానపర నిర్ణయాల్లో ఆయన రాజీలేని వైఖరితో మోడీ ప్రభుత్వాన్ని ఎండగట్టారు. 2017లో ఆయనకు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. ఇటీవలి కాలంలో సీతారాం ఏచూరి, లౌకిక ప్రతిపక్ష పార్టీల మధ్య విస్తృత ఐక్యత కోసం తన సమయాన్ని, శక్తిని ప్రధానంగా వెచ్చించారు. అంతిమంగా అది ఇండియా బ్లాక్‌గా రూపుదిద్దుకుంది. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ హయాంలో, తర్వాత వచ్చిన యుపిఎ ప్రభుత్వ కాలంలో ఈ సంకీర్ణాలకు మద్దతిచ్చిన సిపిఎం పార్టీకి కీలకమైన అనుసంధాన కర్తల్లో ఒకరిగా ఏచూరి వున్నారు. ఏచూరికి వున్న స్నేహపూర్వక స్వభావం వల్ల అన్ని రాజకీయ పార్టీల్లో, అన్ని రంగాలకు చెందిన వారిలో ఆయనకు విస్తృత సంఖ్యలో మిత్రులు వున్నారు. ఏచూరికి వున్న రాజకీయ సమగ్రత, అంకిత భావం చూసి వారందరూ ఎంతగానో గౌరవించేవారు. అందుకే ప్రస్తుత రాజకీయాల్లో ఏచూరి లోటును పూడ్చడం సాధ్యం కాకపోవచ్చు.

కల్తీనెయ్యిపై పెరుగుతున్న ఆందోళన

సిబిఐ విచారణకు సర్వత్రా డిమాండ్ ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలి అప్పుడే భక్తుల్లో నమ్మిక ఏర్పడగలదు

అమరావతి:

తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంతో ఇప్పుడు సీబీఐతో విచారణ జరిపించాలన్న డిమాండ్ పెరుగుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం కూడా సీబీఐ విచారణకు వెంటనే అనుమతిచ్చి చిత్తశుద్ధిని చాటుకోవాలి. మాజీ సిఎం జగన్, ఆయన పరివారం ఈ వ్యవహారాన్ని రాజకీయ కోణంగా చూస్తూ చంద్రబాబుపై బురదజల్లడం ద్వారా, తమ తప్పులను కప్పి పుచ్చుకోవాలని చూస్తున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. జగన్ ప్రధానికి రాసిన లేఖ ద్వారా ఆయన కుయత్నాలు అర్థం చేసుకోవచ్చు. ఆయన సొంత చెల్లెలు, పిసిసి చీఫ్ షర్మిల కూడా భక్తుల మనోభావాలు దెబ్బతిన్నందున సిబిఐ విచారణ జరపాలని కోరుకుంటున్నారు. ఈ మేరకు గవర్నర్‌ను కలిసి వినతిపత్రం కూడా సమర్పించారు. గత ఐదేళ్లలో తిరుమలలో పరిస్థితి వికటించింద నడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. స్వామివారి సేవను విస్మరించి అప్పటి ముఖ్యమంత్రి సేవలో కింది నుంచి పై వరకూ తరించిపోయారు. తిరుమలకు ఉన్న విశిష్టతను మంటగలిపారు. టీటీడీలో పనిచేస్తున్న సిబ్బందిలో భయం, భక్తి సన్నగిల్లింది. అవినీతి స్వైర విహారం చేసింది. దేవుడి సన్నిధిలో అవినీతికి పాల్పడటం మహాపాతకం అన్న పాపభీతి కూడా లేకుండా పోయింది. తిరుమల కొండను సర్వ పాపాలకూ వేదికగా మార్చేశారు. దేవదేవుడిని భక్తి, నమ్మకంతో కాకుండా స్వార్థం కోసం వాడుకున్నారు. ఇంత కాలానికి పాపం పండిరది. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా కల్తీ నెయ్యితో అసలు విషయం బయటపడిరది. ఆవు నెయ్యి కల్తీ జరిగిన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడిస్తే..దానివల్ల జరిగిన నష్టాన్ని గుర్తించి, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాల్సిన జగన్,ఆయన భజయ బృందం ఎదురుదాడి విమర్శలు చేయడం వారి కుహనా రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. రోజాలాంటి వారు కూడా విమర్శలు చేస్తున్నారే తప్ప, దేవదేవుడికి అపచారం జరిగితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం లేదు. వ్యవహారం బయటపడగానే దేశ విదేశాలకు చెందిన భక్తులు మండిపడ్డారు. ఆవు నెయ్యిలో పంది కొవ్వు నుంచి తీసిన నూనె కలిపారని నిర్ధారణ కావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా ఉలిక్కిపడిరది. ఇంతకాలంగా తాము జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యితో తయారుచేయించిన లడ్డూలను తిన్నామా! అని భక్తులు తీవ్ర మానసిక ఆవేదన చెందారు. ఈ మహాపాతకానికి పాల్పడిన వారిని కఠినాతికఠినంగా శిక్షించాల్సిందే అన్న డిమాండ్ ప్రపంచవ్యాప్తంగా వస్తోంది. అందువల్ల సిబిఐ విచారణ జరగాల్సిందే. మార్కెట్ ధరలో సగం ధరకే నెయ్యి సరఫరా చేయడానికి ముందుకు వచ్చిన సంస్థలను ఆహ్వానించి.. వారికే టెండర్లను కట్టబెట్టిన వారందరినీ శిక్షించాలి. తిరుమల లడ్డూ విశిష్టతను, పవిత్రతను కాపాడలేక పోయిన ప్రతి ఒక్కరినీ ఇందులో దోషులుగా చేర్చాలి. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారు? వారికి కలిగిన ప్రయోజనం ఏమిటో కూడా నిగ్గు తేల్చాలి. కల్తీ నెయ్యి సరఫరా చేసిన కంపెనీని బ్లాక్ లిస్ట్ చేస్తున్నామని ప్రస్తుత ఈవో శ్యామలరావు చెప్పారు. బ్లాక్ లిస్ట్ చేయడం కాదు.. భక్తుల మనోభావాలతో ఆడుకున్న ఆ కంపెనీ యజమానిని కఠినంగా శిక్షించాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వివరణ, చేస్తున్న వాదన అంతా వ్యవహారాన్ని పక్కదారి పట్టించేదిగా ఉంది. శ్రీవారికి భక్తులు ఎప్పటి నుంచో సమర్పించిన కానుకల్లోని విలువైన వాటిని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు తస్కరించుకుపోయారని, వాటిని కరకట్టపై ఉన్న ఆయన నివాసంలో దాచిపెట్టారని ఎంపీ విజయసాయిరెడ్డి అప్పట్లో తీవ్ర ఆరోపణలు చేసారు. మాజీ ప్రధానార్చకులు రమణదీక్షితులు వంటి వారు వంత పాడారు. ఇప్పుడు తత్వం బోధపడిన అదే రమణదీక్షితులు గత ఐదేళ్లుగా కొండపై జరిగిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని అంటున్నారు. రమణదీక్షితులు కూడా రాజకీయాల్లో తలదూర్చడం దారుణం కాక మరోటి కాదు.

బంగారం ధరలు
మరింత పైపైకి

మరింత దిగజారిన రూపాయి విలువ

ఆర్థిక మందగమనం తప్పదన్న సంకేతం

ముంబై:

రూపాయి విలువ మరింత దిగజారింది. బంగారం ధరలు పైపైకి పోతున్నాయి. దీంతో మన ఆర్థిక వ్యవస్థలో కొంత ఒడిదుడుకులు తప్పేలా లేవు. విదేశీ మారక నిల్వలపై దీని ప్రభావం పడనుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే దిగుమతులపైనా ప్రభావం ఉంటుందని అంటున్నారు. వంటనూనెల ధరలు అమాంతంగా పెరగడంతో ఇప్పుడు సామాన్యులపై మళ్లీ భారం పడుతోంది. ధరల అదుపులో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అవుతోంది. పుంకాలు తగ్గించినా బంగారం, వెండి ధరల పరుగులు ఆగడం లేదు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు నేపథ్యంలో రూపాయి పతనం కొనసాగుతోంది. రూపాయి విలువ మరింత దిగజారింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా డాలరుతో పోల్చితే 83.53కు పెరిగింది. డాలరుపై పెట్టుబడులే భద్రమని వారు భావిస్తున్నారు. ఫలితంగా అమెరికన్ కరెన్సీ క్రమంగా బలపడుతోంది.

భక్తిలేని చోట..పవిత్రత ఉండదు

ఈశా ఫౌండేషన్ సంస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్

తిరుపతి ప్రసాదంలో బీఫ్ టాలో ఉందన్న వార్త అసహ్యాన్ని కలిగించిందని ఈశా ఫౌండేషన్ సంస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్ చెప్పారు. హిందూ దేవాలయం భక్తులచే నిర్వహించబడాలి కానీ ప్రభుత్వాల ఆధీనంలో ఉండకూడదన్నారు. ఈ సంఘటన అసహ్యకరమైనదని.. భక్తులకు ఇచ్చిన ప్రసాదంలో జంతు కొవ్వు కలిసి ఉండడం మహాపరాధంగా పేర్కొన్నారు. హిందూ దేవాలయాల పవిత్రతను కాపాడుకోవడానికి వాటిని భక్తులు ఆధీనంలో ఉంచాలని ఉద్ఘాటించారు. అందుకే భక్తులే ఆలయాలు నడిపాలని.. ప్రభుత్వాలు గుడులపై తమ పెత్తనాన్ని విడనాడాలని తామంతా కోరేదన్నారు. వివాదాన్ని ప్రస్తావిస్తూ, సద్గురు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ లో పోస్ట్ చేసారు. గొడ్డు కొవ్వు కలిసిన ప్రసాదం హిందూ భక్తులు తినేలా చేయడం అసహ్యాన్ని కలిగించేది. అందుకే దేవాలయాలు ప్రభుత్వ పాలనలో కాకుండా భక్తుల ఆధీనం నడవాలి. భక్తి లేని చోట పవిత్రత ఉండదు. హిందూ దేవాలయాలు ప్రభుత్వ పరిపాలన ద్వారా కాకుండా భక్తులైన హిందువులచే నిర్వహించబడమే మంచిది. అని ఆయన రాసుకొచ్చారు. ప్రఖ్యాత తిరుపతి దేవస్థానంలోని ప్రసాదంలో బీఫ్ టాలో మిళితమైందని వచ్చిన వార్తలకు ప్రతిస్పందనగా ఆయన ఈ ట్వీట్ చేశారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల నిరసనల మధ్య, హిందూ దేవాలయాల పవిత్రత, సమగ్రతను కాపాడే లక్ష్యంతో ఆలయ నిర్వహణను తిరిగి భక్తులకే ఇవ్వాలన్న డిమాండ్ పెరుగుతున్నాయి.

(త్రిద్వాక్కులు)

రైతుల సమస్యలు పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 నినాదం న్యూస్:

జిల్లాలో ప్రజావాణి ద్వార వచ్చే దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కారిం చడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్రలతో కలిసి ప్రజల నుండి 179 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. రైతు రుణమాఫీ, భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. రుణమాఫీపై వస్తున్న ఫిర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ కాక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

28న లోక్ అదాలత్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 నినాదం న్యూస్ :

కేసుల రాజీ కుదుర్చుకునేందుకు ఈనెల 28న జిల్లాలోని కోర్ట్‌లలో న్యాయ శాఖ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కక్షిదారులు ఎవరైనా తమ కేసుల రాజీ కొరకు వేచిచూస్తున్నట్లు న్యాయ వ్యవస్థ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నవారు రాజీ కావాలి అనుకుంటే తమ స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని, కేసులలో రాజీ అవ్వాలనుకున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియజేశారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్)

ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సుజాత కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మాట్లాడుతూ రేషన్ కార్డులు, పెన్షన్లు ,ఇండ్లు, తదితర వాటికి ఎలాంటి వినతులు రావడం లేదని తెలిపారు. కేవలం రెవెన్యూ కు సంబంధించిన ఒకే ఒక్క దరఖాస్తును స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమాకాంత్ శర్మ, ఏవో శ్రావణ కుమారి, విద్యుత్ ఏఈ మురళీకృష్ణ, ఏపీఎం విజయలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి, ఏఈఓ శ్రీలత పాల్గొన్నారు.

జిహెచ్ఎంసిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- సిఐటియు డిమాండ్



మాదాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 23(నినాదం న్యూస్)

జిహెచ్ఎంసిలో పనిచేసి పదవి విరమణ చేసిన కార్మికులు, అనారోగ్యం తదితర కారణాలతో విధులకు దూరంగా ఉన్న పారిశుద్ధ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిఐటియు నాయకులు కొంగరి కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ దారిద్ర రేఖకు దిగిన ఉన్న కుటుంబాలకు చెందిన వ్యక్తులే ఎక్కువగా పారిశుధ్య పనుల్లో నిమగ్నమై ఉంటారని గుర్తుంచుకోవాలన్నారు. ఈ మేరకు చందానగర్ డిప్యూటీ కమిషనర్ కు కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 30 సర్కిలలో 26,000 మంది పైబడి కార్మికుల పని చేస్తుండగా అందులో వివిధ కారణాలతో ఒక్కో సర్కిల్లో 35 నుంచి 100 మంది వరకు సుమారుగా 3000 మంది ఉంటారని వివరించారు. వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా గతంలో జిహెచ్ఎంసి అధికారులు ప్రత్యేక జీవో విడుదల చేశారని గుర్తు చేశారు ఆ జీవో ఆధారంగా విధులకు దూరంగా ఉన్న పారిశుద్ధ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కరోనా సమయంలో పారిశుద్ధ కార్మికులు చేసిన త్యాగం కృషి పొగిడిన ప్రభుత్వాలే వారిని పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. తగినంత పారిశుద్ధ సిబ్బంది లేక నగరంలో అనేక అనేక కాలనీలో చెత్తాచెదారంతో నిండిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పారిశుద్ధి సిబ్బందికి తగన ప్రాధాన్యం కల్పించాలని అన్ని సర్కిల్లో ఖాళీలు భర్తీ చేయాలని కోరారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

-- భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు హెచ్చరించారు. సోమవారం భూపాలపల్లి పట్టణం బాంబుల గడ్డ, సిఆర్ నగర్‌లో సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. 25 నెంబర్ ప్లేట్, డాక్యుమెంట్స్‌లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కాలనీలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు భాస్కరరావు, సుధాకర్, రమేష్, సంధ్యారాణి, స్వప్న కుమారి, అశోక్, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అథ్లెట్ దీప్తి జీవంజి ఆదర్శం

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్)

అథ్లెట్ దీప్తి జీవంజి ప్రపంచానికి ఆదర్శం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. మానసిక సామర్థ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, విధిని ఎదిరించి తన శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటిన అథ్లెట్ దీప్తి జీవంజి ప్రపంచానికి ఆదర్శమని మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండా మురళీధర్ రావు అన్నారు. సోమవారం అథ్లెట్ దీప్తి, ఆమె కుటుంబ సభ్యులు మురళీధర్ రావు ని హైద రాబాద్‌లోని ఎంపి, ఎమ్మెల్యేల కాలనీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భ ంగా మురళీధర్ రావు దీప్తి సాధించిన కాంప్య పతకాన్ని తన స్వహస్తాలతో ఆమెకు అలంకరించి అభినందించారు.

అందరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఇల్లందులో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన
- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- రివ్యూ మీటింగ్ లో అధికారులపై పొంగులేటి ఫైర్

ఇల్లందు,సెప్టెంబర్23(నినాదం న్యూస్):

అందరి సంక్షేమమే..కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఇల్లందు నియోజవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. మండలం పరిధిలోని ముకుందాపురం నుంచి కట్టుగూడెం వరకు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మాణం చేయబోతున్న బీటీ రోడ్డు, మెడి కుంట నుంచి రామచంద్రారావు పేట వరకు రూ.50 లక్షలతో నిర్మాణం చేయబోతున్న బిటి రోడ్డుకు,పట్టణంలో రూ.1 కోటితో నిర్మాణం చేయబోతున్న స్విమ్మింగ్ పూల్‌కు,బుగ్గ బాబు రిటైనింగ్ వాల్ నిర్మాణం,ఆడిటోరియం నిర్మాణం,ఫౌంటెన్ల నిర్మాణం,మోడల్ మార్కెట్ ప్రహరీ గోడ నిర్మాణం,ఆర్ అండ్ ఆర్ కాలనీలో రూ.1.30 కోట్ల వ్యయంతో పార్కుకు శంకుస్థాపన చేశారు.

అధికారులతో రివ్యూ మీటింగ్..

పర్యటన అనంతరం మండల పరిధిలోని బొజ్జాయిగూడెంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఖమ్మం,మహబూబాబాద్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జిల్లాలోని వివిధ శాఖలలో సాంక్షన్ అయి వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు,సిసి రోడ్లు మరమ్మతులు పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు సాంక్షన్ అయి ఉంటే త్వరగా పూర్తి చేయాలని,ఏమైనా సాంక్షన్ కాని పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించి త్వరతగతిన పనులు చేపట్టాలన్నారు. పట్టణాల్లో గ్రామాలలో విద్యుత్ సరఫరా ఆటంకం కలుగకుండా సరఫరా చేయాలని గ్రామాలలో వదులుగా ఉన్న కరెంటు తీగలను సరిచేయాలన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల పనులు పూర్తి చేయాలని,ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ మంచి నీరు అందజేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్యా వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించిందని, అందుకు అనుగుణంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా పనిచేయాలన్నారు. జిల్లాలో ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ స్థలాల విషయంలో ఎంత పెద్ద వారివైనా ఉపేక్షించకుండా పోలీసు వారి సహకారంతో ఒక్క గజం కూడా వదలకుండా రాబట్టేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల ఆర్థిక చేయూతకు మహిళాశక్తి ద్వారా యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు నందిం చాలని సూచించారు. సీఎం రేవంత రెడ్డి న్యాయకత్వంలోని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పేద ప్రజలకు అండగా ఉండడంతో పాటు బడుగు బలహీన దళిత,గిరిజన, మైనారిటీలతో పాటు,ప్రత్యేకించి ఇది గిరిజన ప్రాంతం గిరిజనులకు పూర్తిగా అండగా ఆలోచనలకు తగినట్లుగా అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. అక్టోబర్ 2 నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు,హెల్త్ కార్డులు ప్రభుత్వం జారీ చేయనుందని,అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఫైనల్ చేయబోతుందని చెప్పారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి.పాటిల్, భద్రాచలం ఇటీడీఏ పిఓ బి.రాహుల్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సొసైటీ చైర్మన్లు మూల మధుకర్‌రెడ్డి, వడ్లమూడి దుర్గా ప్రసాద్,మెట్టెల కృష్ణ,మేకల మల్లిబాబు, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,వివిధ శాఖల అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

పట్నం మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

చేవెళ్ల సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం నాడు ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని ఆయన నివాసంలో టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు పాండు యాదవ్, మాజీ సర్పంచ్ నరసింహులు, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

పట్నం మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని,జూబ్లీహిల్స్ ఆయన నివాసంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన కొలను హనుమంత రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర మజి మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొని శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, ఎన్ .ఎమ్ .సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, బియ్యాన్ని శివ కుమార్, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, లక్ష్మ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, శ్రీధర్ గౌడ్, జీవన్ రెడ్డి, బల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి ,విక్రమ్ రెడ్డి, మణికంఠ, వెంకటేష్, శ్యామ్, హరి కిరణ్ పటేల్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, కరణ్ , రాధా కృష్ణ, రవి, బుచ్చి రెడ్డి, అజయ్, కాఫర్, రజాక్, యూసుఫ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 23(నినాదం న్యూస్)

ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం148 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు అర్హత మేరకు సమస్యలు పరిష్కార దిశగా కృషి చేయాలని, పరిష్కారం కాని సమస్యలపై ప్రజలకు వివరిస్తూ ప్రజావాణి పై ప్రజలకు నమ్మకం ఏర్పరిచే విధంగా చూడాలన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులు వివరాలను తెలియజేశారు. ధరణి- 50, రుణమాఫీ-09, మొత్తం 148 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, డిపిఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

5న గద్దర్ విగ్రహ ఆవిష్కరణ సభ

భైరతాబాద్: సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్)

ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ సభను అక్టోబర్ 5 న నాగర్ కర్నూలు జిల్లా మన్ననూర్ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గద్దర్ కూతురు వెన్నెల, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కొల్లూరి భరత్, గద్దర్ గళం ప్రధాన కార్యదర్శి పసునూరి రవీందర్ లు ఇందుకు సంబంధించిన బ్రోచర్ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గద్దర్ స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో గద్దర్ విగ్రహాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దర్ గళ ఫౌండర్ ప్రెసిడెంట్ కొల్లూరి సత్తయ్య , గౌరవ అతిథులుగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, అరుణోదయ సాంస్కృతిక సమైక్య అధ్యక్షురాలు విమలక్క, ప్రత్యేక అతిథులుగా బి.ఎస్.పి ఏపీ ,తెలంగాణ నేషనల్ కోఆర్డినేటర్ బాలయ్య, సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి, గోర్ల బుచ్చన్న తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

సహకార పరపతి సంఘం భవనం ప్రారంభం

వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పాక్స్) నూతన భవనము, గోదాం, సీఎస్సీ కామన్ సర్వీస్ సెంటర్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని విధంగా మూడు దఫాలుగా రైతులకు రుణమాఫీ చేసిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. రైతు రుణమాఫీ కానీ వారు ఎవరు అధైర్య పడవద్దని, టెక్నికల్ ఇబ్బంది ఉన్న వారిని వ్యవసాయ శాఖ మంత్రి, సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్, పాక్స్ డైరెక్టర్, రైతులు, అధికారులు, డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళ్లి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా ఎవ్వరి కోసం ?

- పాలమూరు రంగారెడ్డి పనులు పూర్తి చేయండి
- సభ్యత్వ నమోదులో ఎంపీ డికె అరుణ

కొడంగల్ సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):

హైడ్రా ఎవ్వరి కోసం అని ఎంపీ డికె అరుణ అన్నారు. సోమవారం నాడు కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని అన్నారం, కోస్గి, కొత్తపల్లి గ్రామాలలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపీ డికె అరుణ ప్రారంభించారు. సభ్యత్వ నమోదు లో భాజపా శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని అధిక మొత్తంలో సహ్యత్వాలు నమోదు చేయాలనీ, సభ్యత్వ నమోదు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా జండా ఎగురవేయాలనీ సూచించారు. కోస్గి లో భాజపా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కాంగ్రెస్ పాలనపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత బిఆర్ పాలనలో అరకోర సంక్షేమ పథకాలు అందించిన తీరుగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, పదేళ్లు బిఆర్ ఎస్ పాలనలో, మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారనీ ఆరోపించారు. హామీలు అమలు చేయడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేసి, పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించి, రైతులకు ఆసరగా నిలవాలని హితువు పలికారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్ కోసం కేంద్ర ప్రభుత్వం 1200 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసిందని, దానికి కావాల్సిన భూసేకరణ పూర్తైందనీ, పనులు కొనసాగుతున్నట్లు ఆమె అన్నారు. కొడంగల్ లో ఫార్మా కంపనీ పేరిట రైతులనుండి బలవంతపు భూసేకరణ జరగరాదనీ, కొడంగల్ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండేటట్లు, ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఫార్మా కంపనీలు గ్రామాలకు, జనావాసా ప్రాంతాలకు దూరంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో చేపట్టిన హైడ్రా పనులు పేదలను ఆటంకాలకు గురిచేస్తున్నాయని, పేదల ఇళ్ళు కూల్చడం ఎంతవరకు సమంజసమనీ, కనీసం నోటీసులు కూడా జారీ చేయకుండా పేదల ఇళ్ళు కూల్చేశారనీ ఆవేదన వ్యక్తంచేశారు. పేదలు మధ్యతరగతి ప్రజల ఇళ్ళు కూల్చడమే హైడ్రా యొక్క లక్ష్యమా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా హైడ్రా పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారనీ ఆరోపించారు. ఈకార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పున్నంచంద్ లాహోటి, ప్రతాప్ రెడ్డి,శ్రీనివాస్, బస్వరాజు, మరళీధర్ రెడ్డి, అన్నారం శేఖర్, బందెప్ప, కాశప్ప, భీములు తదితరులు పాల్గొన్నారు.

కోహెడలో మంత్రి పొన్నం పర్యటన

కోహెడ, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):

కోహెడ మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పర్యటించారు. శనిగరం చెరువును పరిశీలించిన చెరువులో గంగమ్మకి పసుపు, కుంకుమ పూలు వేసి పూజలు చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చిన గ్రామ ప్రజలు.గుట్ట నుండి వరద నీరు గ్రామంలోకి, హాస్టల్‌లోకి వస్తుందని గ్రామస్తులు తెలిపారు. గుట్ట నుండి వచ్చే నీటిని ప్రోక్లెయిన్ ద్వారా డ్రెయిన్ సిస్టమ్ ద్వారా పంపించాలని అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు. అనంతరం బీసీ హాస్టల్‌ను సందర్శించారు. వారికి అందుతున్న ఆహారం,వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో బోర్ కావాలని, టాయిలెట్స్ ఇబ్బంది ఉందన్న సిబ్బంది వెంటనే అధికారులతో మాట్లాడి హాస్టల్‌లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పలు అంశాలపై అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బస్వరాజు శంకర్, తహసిల్దార్ కే సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటిపై దాడి సరికాదు

- కొల్చారం మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీశంకర్

కొల్చారం సెప్టెంబర్ 23(నినాదం న్యూస్)

ఆదివారం రాత్రి నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత రెడ్డి ఇంటిపై జరిగిన దాడిపై మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ నాయకుల సహన్నన్ని చేతగానితనభావించావద్దు అన్నారు. హరీష్ రావు పాడి కౌశిక్ రెడ్డిపై దాడుల అనంతరం ముఖ్యమంత్రి వ్యక్యాలు కాంగ్రెస్ పార్టీ నాయకులను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే కాలే యాదయ్య తనిఖీ

చేవెళ్ల సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):

చేవెళ్ళ నియోజకవర్గం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో వార్డులు పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలో హాజరు పట్ట

అభినవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- ఘనంగా ఆసియా చెస్ ఛాంపియన్ మేకల అభినవ్ 23వ వర్ధంతి

కోదాడ, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):

క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప క్రీడాకారుడు మేకల అభినవ్ అని పలువురు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. సోమవారం మేకల అభినవ్ 23వ వర్ధంతి సందర్భంగా దొంగరి శ్రీను ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర హైస్కూల్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి అభినవ్ తల్లిదండ్రులు మేకల. వెంకటే శ్వర్లు, అరుణాలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అభినవ్ స్ఫూర్తితో కోదాడ నుండి భావి క్రీడాకారులు చెస్‌లో రాణించాలన్నారు. కోదాడ ఖ్యాతిని ఖండాంత రాలకు వ్యాపింప జేసిన అభినవ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నేటి యువత అభినవ్‌ను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం బాలుర హైస్కూల్లో పదవ తరగతిలో టాపర్ గా నిలిచిన విద్యార్థినికి నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అభినవ్ తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణ పిసిసి డెలిగేట్ చింతకుంట్ల.లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఎంఈఓ సలీం షరీఫ్,వంగవీటి రామారావు, బొలిశెట్టి కృష్ణయ్య, ముత్తినేని. సైదేశరరావు, పైడిమర్రి సత్తిబాబు, షేక్. నయీమ్, ఈదుల కృష్ణయ్య,చందర్ రావు, దొంగరి.శ్రీనివాస్, బాదే రాము,అంకతి అప్పయ్య, గంధం పాండు,కొమరగిరి రంగారావు, మదీనా మీరా,బొలిశెట్టి వెంకటేశ్వర్లు,బదుగుల సైదులు,సుందర్ బాబు,శమీ, సంజీవ్ క్రీడాకారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, బాక్సుల వితరణ

సత్తుపల్లి, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్)

సత్తుపల్లికి చెందిన అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు, సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల సుధారాణి సోమవారం పెనుబల్లి మండలంలోని లింగగూడెం, వావిళ్లపాడు, యెడ్ల బంజర (గౌరారం) శ్రీనివాసపురం గ్రామాల పరిధిలోని మండల పరిషత్ పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్ లు వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు. కన్న తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో చదువును మధ్యలో మానేయొద్దని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుకు తప్ప దేనికీవిలువ లేదని.. చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సుధారాణికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా హక్కులకు భంగం కల్గించొద్దు

- సఖి సెంటర్ సోషల్ కౌన్సిలర్ పోత మాధవి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

స్త్రీలను హింసించకుండా, స్త్రీలకు సమాజంలో స్వేచ్ఛనిస్తూ వారి హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరు చూసుకుంటూ ఆనందంగా కుటుంబంతో జీవించాలని సఖి సెంటర్ సోషల్ కౌన్సిలర్ పోత మాధవి అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ చిన్నయ్య ఆదేశాల మేరకు భూపాలపల్లి మండలం రూరల్ మండల సమాఖ్య కార్యక్రమంలో పాల్గొని సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు,వారిపై జరిగే వేదింపులపై మాట్లాడారు. స్త్రీలపై జరిగే హింసను నివారించడం కోసం, స్త్రీలపై హింస జరిగినప్పుడు ప్రతి ఒక్కరు స్పందించి, హింసించ బడిన మహిళలకు చేయూతనిస్తూ మానవత్వం చాటుకోవాల న్నారు. సమాజంలోని పురుషులు స్త్రీలను హింసించకుండా చూసుకొని వారితో కలిసి సంతోషంగా జీవిస్తూవారి స్వేచ్ఛకు, హక్కులకు భంగం కలగకుండా అన్ని రంగాల్లో రాణించే విదంగా కుటుంబ సభ్యులు సపోర్ట్ చేయాలని కోరారు. ఎక్కడైనా స్త్రీ హింసకు గురైతే వెంటనే 181 టోల్ ఫ్రీ నెంబర్ కానీ 100 కానీ ఫోన్ చేయాలని,విద్యార్థినులు అయితే 1098కి కాల్ చేయాలని కోరారు. బాధిత మహిళలకు సఖి కేంద్రం ఎల్లవేళలా ఒక తల్లిలా అందుబాటులో ఉంటు అక్కున చేర్చుకుని బాదిత మహిళకు సపోర్ట్ చేస్తూ కౌన్సిలింగ్, న్యాయ సహాయం, వైద్య సహాయం, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతితో పాటు బాధిత మహిళకి సఖి కిట్టుని ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఆపదలో ఉన్న మహిళ వెంటనే సఖి టోల్ ఫ్రీ నెంబర్ 8500009433 కి కాల్ చేస్తే,మా సిబ్బంది వెంటనే స్పందిస్తారని,మహిళా సఖి సెంటర్ కి రాలేని పరిస్థితిలో ఉంటే మా టీం వెళ్లి మహిళని రక్షించి సఖి సెంటర్ కు తీసుకువచ్చి అమె సమస్య పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ గోవింద్, డీపీఎం సోమయ్య, ఏపీఎం శ్రీనివాస్ మండల సమైఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్రగాయాలు

చౌటుప్పల్,సెప్టెంబరు 23(నినాదం న్యూస్):

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామశివారు జాతీయరహదారి 65పై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్దుడికి తీవ్ర గాయాలయ్యాయి. గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన పెట్టగల్ల చిన జంగయ్య(55) బ్రెక్‌పై వెల్మకన్నె నుండి హైదరాబాదుకు వెళుతుండగా దండు మల్కాపురం ఆందోల్ మైసమ్మ గుడి వద్ద విజయవాడ నుండి హైదారాబాద్‌కు వైపుకు వెలుతున్న గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకొట్టింది. ఈఘటనలో తీవ్రంగా గాయపడిన జంగయ్యను చికిత్సనిమిత్తం హయత్‌నగర్‌లోని వివేర ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి పీఈఎస్ఏ కమిటీలు కృషి చేయాలి

- ఏపీఓ జనరల్ కనక భీంరావు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్లోని ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి పీఈఎస్ఏ కమిటీలు కృషి చేయాలని ఐటీడీఏ ఏపీఓ జనరల్ కనక భీమ్ రావు కోరారు. సోమవారం ఐటీడీఏ సమావేశపు మందిరంలో పీఈఎస్ఏ జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన సంప్రదాయబద్ధంగా గ్రామ సభలు నిర్వహించుకొనే అధికారం పీఈఎస్ఏ కమిటీలకు ఉందన్నారు. గ్రామ సభ తీర్మాణాలను అమలు చేసే భాధ్యత 29 ప్రభుత్వ శాఖల అధికారులకు ఉందన్నారు. కుల ఆచార సంప్రదాయాలను, హక్కులను, చట్టాలను రక్షించుకునే అవకాశం పీఈఎస్ఏ గ్రామ సభలకు ఉందన్నారు. అందరు కలిసి కట్టుగా పనిచేసి గిరిజన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ వెంకన్న, కమిటీ జిల్లా అధ్యక్షులు దబ్బల ముత్యాల రావు, కార్యదర్శి వజ్జ రాజు, జిల్లా కమిటీ సభ్యులు, మండల భాద్యులు ఇర్ప రాజు, ఇండ్ల సమ్మయ్య, జోగ నరేంద్ర, పాయం రాకేష్, ఆలం రవి, అల్లేమ్ నవీన్, రంజిత్ కుమార్‌తో పాటు ఆయా గ్రామ పంచాయతీల మొబిలైజర్లు పాల్గొన్నారు.

నష్టపోయిన సుందరయ్య నగర్‌ను ఆదుకోండి

వేలాదిమంది ప్రదర్శనగా వెళ్లి సింగరేణి జిఎంకు వినతి

మణుగూరు సెప్టెంబర్ 23(నినాదం న్యూస్) :

సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన అతి భారీ వర్షాలకు వరద నీటితో మణుగూరు అతలాకుతులమైంది. వంద సంవత్సరాల ట్రాక్ రికార్డులో ఎప్పుడూ కూడా ఇంత వరద రాలేదని మణుగూరు ముంపు కాలేదని రెవెన్యూ రికార్డుల ద్వారా తెలుస్తుంది. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలకు మణుగూరు ఎగువ భాగంలో ఉన్న, కట్టు వాగు కోడిపుంజులు వాగు గండ్లు పడి వాటికి తోడుగా సింగరేణి ఓబి నుంచి పెద్ద ఎత్తులో వరద నీరు రావడం జరిగింది. కట్టుబాగు కోడిపుంజులు వాగు ఉధృతంగా ఉన్న వాగు ద్వారా నీరు యధాతధంగా వెళ్ళి పోతుంది. కానీ కట్టుబాగు కోడిపుంజులు వాగు నీటికి అగ్నికి వాయు తోడుగా ఉన్నట్లు, సింగరేణి ఓబి కి 400 మీటర్ల ఎత్తులో ఉన్న మట్టి గుట్టలపై గండ్లు పడి వరద నీరు మొత్తం వచ్చి మణుగూరు సుందరయ్య నగర్ మీద పడటంతో భారీ నష్టం జరిగిపోయింది. దీంతో సుందరయ్య నగరు వినాయక నగర్ శేషగిరి నగరు తదితర ప్రాంతా లు వరది నీటిలో మునిగిపోయాయి. దీంతో ఈ ప్రాంతాల్లో ఆస్తి నష్టం ప్రాణ నష్టం కూడా పెద్ద ఎత్తులో జరిగింది. వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ద్వారా అంచనాలు ప్రణాళికలు తెప్పించుకొని బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. మరల ఈ ప్రాంత వాసులను రాజకీయాలకు సంబంధం లేని వాళ్ళు రాజకీయ

నాయకులు ప్రజలను రెచ్చగొట్టారు. ముంపుకు కారణం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యమేమని తేల్చి చెబుతూ ప్రజల్ని వందలాది మందిని భారీ ప్రదర్శన చేస్తూ జిఎం ఆఫీస్ కి తరలి వెళ్లారు. అక్కడ జిఎం దుర్గం రమేష్ కు జరిగిన నష్టం పై మాకు పునరావాస కల్పన చేపట్టాలని, జరిగిన నష్టానికి సింగరేణి కాలరీసే బాధ్యత అని నష్టపరిహారం అంతా సింగరేణి యాజమాన్యం భరాయించాలని వారు భీష్మించి కూర్చున్నారు. పరిస్థితిని సింగరేణి అధికారులు ముందుగానే గమనించి ప్రజలను శాంతింప చేసేందుకు అనేక ప్రయత్నాలు

కొనసాగించారు. కానీ ఫలితం దక్కకపోవడంతో సింగరేణి సెక్యూరిటీ సిబ్బందిని రంగంలోకి దింపారు. ఎన్నడూ లేని విధంగా వరదలు రావడం మా గ్రామాలు మా ఇల్లులు మొత్తం తుడిచిపెట్టుకుపోవడం సింగరేణి బాధ్యత వహించాలని అప్పటివరకు ఈ ధర్నాని విరమించమని వారు భీష్మించు కూర్చున్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించిన నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ముంపుకి కారణమైన సింగరేణి కాలరీస్ దే దీనికి బాధ్యత సింగరేణి కాలరీస్ యాజమాన్యం వహించాలని, ప్రజలను రెచ్చగొట్టిన నాయకులు పై పోలీసు కేసులు పెట్టి శిక్షించాలని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు బోయిల్ల వెంకటేశ్వర్లు, ఆదివాసి గిరిజన సేన నాయకులు జ్యోతి బాస్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుందని, ఇందుకు సింగరేణి సంస్థ యాజమాన్యం బాధ్యత వహిస్తుందని ప్రజలను తప్పుదోవ పట్టించి నా నాయకులు పై కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాలకు చెందిన ప్రజలు రేషన్ కార్డు ఆధార్ కార్డులు పట్టుకొని రావాలని ప్రజలకు తప్పుదోవ పట్టించారని వారు విమర్శించారు. సింగరేణి యాజమాన్యం ఆధార్ కార్డులను రేషన్ కార్డులను సెక్యూరిటీ సిబ్బంది రూమ్‌లోనే పడవేసి ప్రజలను అవమానించడం జరిగిందని వారు పేర్కొన్నారు. లేనిపోని ఆశలను ప్రజలకు కల్పించి తద్వారా తప్పు దోవ పట్టించిన నాయకులు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని వాళ్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలపై పోరాడిన వారే కమ్యూనిస్టులు

- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

- సీపీఎం నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ సంస్మరణ సభ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):

తుది శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన వారే నిజమైన కమ్యూనిస్టులని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామంలో సిపిఎం గ్రామ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ సంస్మరణ సభ సిపిఎం గ్రామ కార్యదర్శి మర్క సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సాదుల శ్రీనివాస్, సిపిఎం నాయకులు వీరబోయిన రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ వీరబోయిన రమేష్ చిన్నతనం నుండే సిపిఎంలో చురుగ్గా పాల్గొంటూ అనేక సమస్యలపైన పోరాడమే కాకుండా ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఉండి ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై కూడా అనేక ఉద్యమాలు చేశాడని అలాంటి వీరబోయిన రమేష్ మరణం సిపిఎంకి ఫీల్డ్ అసిస్టెంట్లకు తీరనిలోటని అన్నారు. వీరబోయిన రమేష్ మరణానికి కారణమైన మున్సి పాలిటీ శాఖ తక్షణమే వారి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ అన్ని పార్టీలను కలుపుకొని తొర్రూరు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై స్పందించి బాధిత కుటుంబానికి మున్సిపల్ శాఖ నుండి నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేయడమే కాకుండా రమేష్ సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న, సూర్ణం సోమయ్య, ఆకుల రాజు, బొల్లం అశోక్, సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీనివాస్, తొర్రూరు పట్టణ కార్యదర్శి కోమనబోయిన యాకయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, బీఆర్ఎస్ నాయకులు కంటాయపాలెం మాజీ ఉపసర్పంచ్ లక్కిడి శ్రీధర్, సిపిఎం నాయకులు తాజా మాజీ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, సిపిఎం సీనియర్ నాయకులు సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు, జంజిరాల శంకర్, బోర స్వామి, జితేందర్ రెడ్డి, సిపిఎం నాయకులు, తాజా మాజీ వార్డ్ మెంబర్ మట్టపల్లి కుమార్, సాయిమల్లు, యాకన్న, వెంకట్ రెడ్డి, శివప్రసాద్, కొండ రాము, నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర నాయకులు బాల్నె సతీష్, నజీర్, బొల్లం మమత, పొడగంటి ఎల్లమ్మ, కంటాయపాలెం గ్రామస్తులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందాలి

- గడ్డమీది అశోక్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (నినాదం న్యూస్)

పేద ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందినప్పుడే నిజమైన ఆరోగ్యం లభ్యమౌతు ందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు గడ్డమీది అశోక్, ప్రధాన కార్యదర్శి పి శంకర్లు పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్‌లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సేవ చేస్తున్న జనవిజ్ఞాన వేదికను అభినందించారు. జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న ప్రజా ఆరోగ్యం పై జిల్లాలో నియోజకవర్గంలో మరింత విస్తరించేందుకు కృషి చేయాలని ఆ దిశగా పనిచేస్తే పేదలకు మరింత వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉచిత వైద్య శిబిరంలో పేదలకు స్వచ్ఛందంగా వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బురాన్ మాట్లాడుతూ ప్రతినెల నాలుగవ ఆదివారం పటేల్ హైస్కూల్లో బిపి, షుగర్ కు సంబంధిం చిన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కావలసిన మందులను అతి తక్కువ ధరలో అందజేయుటకు మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్యాంపులో వైద్య పరీక్షలు ప్రముఖ వైద్యులుగా వైద్య నిర్వహించి కేవలం 100 రూపాయలకే నెలకు సరిపడా మందులను ఇస్తున్నట్లు తెలిపారు. కాప్రా సర్కిల్లో గత తొమ్మిది సంవత్సరాలుగా బీపీ షుగర్ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా

వైద్యం మెరుగ్గా అందించాలని ప్రైవేటు ఆసు పత్రుల్లో దోపిడీని అరికట్టాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల నాయకులు నటరాజ్, శర్మ, ఎండి.సలీం, చారి, వినాయక హాస్పిటల్ డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ శర్మ, కొట్టే రాజయ్య, సిద్దేశ్వరరెడ్డి, అంబ్రీ శ్వర్ చారి, సంజీవరెడ్డి, దుర్గారావు, కుమార్, లక్ష్మీనారాయణ, అశోక్, ముక్తార్ ,పటేల్ స్కూల్ విద్యార్థులు పవిత్ర, హర్షిత, శ్రీలత, భవాని, మౌనిక, జైశా,హర్షద్ నాగచైతన్య, మణిదీప్, మల్లికార్జున్, ప్రభు రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

బాయిల్డ్ రైస్ మిల్ సీజ్

– తనిఖీలు నిర్వహించిన పౌర సరఫరా, కస్టమ్స్ అధికారులు

– రూ.నాలుగు కోట్ల బాయిల్డ్ రైస్ గోల్ మాల్

– మిల్లు యజమానిపై కేసు నమోదు

మణుగూరు సెప్టెంబర్ 23(నినాదం న్యూస్) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో శివలింగపురం గ్రామంలో నిర్మిం చిన బాయిల్డ్ రైస్ మిల్లును సోమవారం సివిల్ సప్లై కస్టమ్స్ అధికారులు సీల్డ్ చేశారు. సంబం ధిత అధికారులు అందించిన వివరాల ప్రకారం సివిల్ సప్లై కస్టమ్స్ అధికారుల అనుమతితో, రైస్ మిల్ యజమాని సివిల్ సప్లై అధికారుల అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం నుండి సుమారు ఐదు కోట్ల రూపాయలు పెట్టుబడిగా పొందడం జరిగిందని తెలిపారు. రైతులు దగ్గర నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లు ద్వారా రైస్‌గా మార్చి ఆ రైస్‌ని సివిల్ సప్లై ఎఫ్సీఐ గోడకి తోలాల్సి ఉంటుంది. అటు రైస్‌ను మొదటి దశలో సివిల్ సప్లై ఎఫ్సీఐ గోడంకు తరలించి చేతులు దులుపుకున్నట్లు వారు తెలిపారు. మిగతా నాలుగు కోట్ల రూపాయల ఖరీదు చేసే బాయిల్డ్ రైస్‌ను అక్రమ మార్గాల ద్వారా వేరే ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇదే విషయాన్ని మిల్లు యజమాని కొంతకాలం మోసపూరిత మాట లతో సివిల్ సప్లై అధికారులను నమ్మించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఎంతకీ బాయిల్డ్ రైస్ సివిల్ సప్లై గోడౌన్‌కి చేర్చకపోవడంతో, మిల్లు యజమానిపై సివిల్ సప్లై అధికారులకు అపనమ్మకం కలిగిందని వారు పేర్కొన్నారు. సోమవారం నాడు కస్టమ్స్ సివిల్ సప్లై అధి కారులు రెవెన్యూ స్థానిక ఎమ్మార్వో రాఘవరెడ్డి తదితరులు మూకుమ్మడిగా దాడి చేసి బాయిల్డ్ రైస్ మిల్లును తనిఖీ చేసి చూడగా బాయిల్డ్ రైస్ ఒక బస్తా కూడా కనిపించకపోవడంతో, అనుమానం వచ్చి అధికారులు రైస్ మిల్లు సీల్ చేయడం జరిగినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థి తులలో రైస్ మిల్ యజమాని అధికారులకు కనిపించకపోవడంతో మిల్లు సీల్ చేసినట్లు వారు పేర్కొన్నారు.

భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరి గిన సంఘటన ఎక్కడా లేదని వారు పేర్కొ న్నారు. ప్రతి సంవత్సరం ఎఫ్సీఐ గోడౌన్ ద్వారా బియ్యా న్ని సేకరించి గోడౌన్లలో నిలువ చేసి అవసరాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తా మని తెలిపారు. బాయిల్డ్ రైస్‌గోల్ మాల్ వ్యవ హారంలో ఎవరున్నా సరే బాధ్యులను అరెస్టు చేస్తామని అధికారులు తెలిపారు. రైస్ గోల్మాల్ వ్యవహారంలో రైతులు కూడా పెద్ద ఎత్తులో నష్ట పోయి ఉండి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. రైతులు వివరాలను కూడా సేకరిస్తూ దర్యాప్తు మొదలు పెడుతున్నామని వారు పేర్కొన్నారు.

విద్యుత్ పనులకు రూ.57 కోట్లు మంజూరు

- అత్యవసర పనులకు మొదటగా ప్రాధాన్యత

- నియోజకవర్గంలో ఎక్కడలో వోల్టేజ సమస్య ఉండొద్దు

- విద్యుత్ శాఖ అధికారులతో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబరు 23(నినాదం న్యూస్):

గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం నుండి మునుగోడు నియోజకవర్గానికి 57 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డి వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా పరిధిలోని చండూరు, చండూరు మున్సిపాలిటీ, గట్టుప్పల్, మర్రిగూడెం, నాంపల్లి, మునుగోడు మండలాలకు 37 కోట్ల రూపాయలు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని నారాయణపూర్, చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీలకు 20 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. మంజూరైన నిధులను అత్యవసర విద్యుత్ పనులకు మొదటగా కేటాయించాలని, గ్రామాల వారిగా ఏఏ విద్యుత్ అవసరాలు ఉన్నాయనే అంశాలను గ్రామస్తులతో చర్చించి నివేదిక రూపొందించాలని, ఆ నివేదిక ప్రకారం ప్రాధాన్యత క్రమంలో విద్యుత్ పనులు మొదలుపెట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో లో వోల్టేజ్ సమస్య ఉండకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉందని గుర్తు చేశారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త ల్యైన్లు, సబ్ స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ పెంపును చేపట్టి విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలన్నారు. విద్యుత్ షాక్ వల్ల ఏ ఒక్క రైతు, ఏ ఒక్క వ్యక్తి ప్రాణం పోకుండా భద్రతతో కూడిన నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని సూచించారు. విడతల వారీగా మరిన్ని నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ ఈ సుధీర్ కుమార్, చౌటుప్పల్ డిఈ విజయ భాస్కర్ రెడ్డి, చౌటుప్పల్ మాజీ జడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

అక్రమంగా చేర్చిన ఓటును తొలగించాలని వినతి

మహాముత్తారం, సెప్టెంబర్ 23(నినాదం):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ప్రేమనగర్ నుండి పెగడపల్లి గ్రామపంచాయతీలో అధికార పార్టీ అండదండతో ఓటును అక్రమంగా చేర్చుకున్న జాటోత్ వంశీరాజ్ పేరును తొలగించి, సహకరించిన ఎంపీడీవో, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సోమవారం బీఆర్ఎస్ నాయకులు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌కు వందమంది సంతకాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయగా అందులో భాగంగా ప్రేమ్ నగర్ – మామిడిగూడెంను కలుపుతూ పంచాయతీ ఏర్పాటు చేశారని, 2019సంవత్సరంలో స్థానిక ఎన్నికల్లో ముకులోత్ రమ్య భర్త జాటోత్ వంశీ రాజ్ అనే ఓటరు సర్పంచ్‌గా పోటీ చేసి ప్రత్యర్థిపై ఒక్క ఓటుతో గెలిచారని తెలిపారు. ఐదు సంవత్సరాల పరిపాలన అనంతరం ముసాయిదా ఓట్ల సవరణలో భాగంగా మామిడిగూడెం మొత్తం ఓట్లు 27 ప్రేమనగర్ గ్రామపంచాయతీలో ఉన్నాయని అందులో నుండి ఒక జాటోత్ వంశి రాజ్ తండ్రి దాదు నాయక్ అనే ఓటు దారుడు అధికార పార్టీ అండదండలతో అధికారులను బెదిరించి ఓటును పెగడపల్లి గ్రామ పంచాయతీలో నమోదు చేయించుకున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్న తమ పాత ఇల్లు కు కార్యదర్శి సహకారంత

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

కోదాడ (అనంతగిరి), సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
అనంతగిరి మండలం త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కీర్తిశేషులు పొ నుగోటి సీత జ్ఞాపకార్థం వారి కుమారులు పొనుగోటి అక్షయ్ తేజ, పొనుగోటి అన్వేష్ రాజలు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులను అదే పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వారి తండ్రి పొనుగోటి కోటయ్య చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుల దొంగరి లక్ష్మీ నరసయ్య సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి తిమ్మారెడ్డి రమాదేవి, ఉపాధ్యాయులు ఎంఎస్ఆర్ మూర్తి, నిరంజన్ రెడ్డి, ఆశాజ్యోతి, ఉపేందర్, బాలోజీ ,జాకీర్, గురవయ్య, స్కావెంజర్ ఆవరమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి : సిపిఎం

చౌటుప్పల్ సెప్టెంబర్ 23(నినాదం న్యూస్)
స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం లింగోటం గ్రామంలో సిపిఎం 11 గ్రామ మహాసభ పల్చం దశరథ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీలలో నిధులు లేక గ్రామపంచాయతీలు వెలవెల పోతున్నావని గ్రామాలు వెనుకబాటుకు గురవుతూ ఉన్నాయని అన్నారు. ప్రజా ఉద్యమాలకు దిక్సూచి సిపిఎం అని అన్నారు. స్థానిక సమస్యలపై ఉద్యమించాలని అన్నారు. గ్రామ మహాసభలో నూతన పార్టీ కార్యదర్శిగా పల్చం శంకరయ్య సహాయ కార్యదర్శిగా బందెల ఈశ్వర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, పల్లె మధుకృష్ణ, బోయ యాదయ్య సిపిఎం నాయకులు పున్న లక్ష్మయ్య, కోమటి గోవర్ధన్, దూసరి వెంకటేశం, జిల్లా బిక్షపతి, పల్చం వెంకటేశం, గంజి గణేష్, జిల్లా నరసింహ, ఉప్పు భద్రయ్య, పల్చం శంకరయ్య, బాత రాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ పార్కులను పునరుద్ధరించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్)
సూర్యాపేటలో ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్కులను పునరుద్ధరించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐటి హబ్ ను ఎన్నికలకు ముందు లాంఛనంగా ప్రారంభించిందని ప్రభుత్వ మారడంతో ఐటి హబ్‌ను పూర్తిగా గాలికి వదిలేసారని అన్నారు. ఐటి హబ్‌తో నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, పాల సైదులు, జానీ నాయక్, గోపాల్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేజిబివిలో ఎంపిడిఓ తనిఖీలు

పలిమేల సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని పంకెన గ్రామంలోని కేజీబీవీ పలిమెలను కలెక్టర్ భూపాలపల్లి ఆదేశాల మేరకు గౌరవ ఎంపిడిఓ పలిమెల సోమవారం అకస్మాత్తుగా సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని, పిల్లలకు స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో బాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేధంపై పిల్లలకు అవగాన సదస్సు నిర్వహించారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారి ఆధ్వర్యంలో చిత్ర లేఖనం పోటీలు

చౌటుప్పల్ సెప్టెంబర్ 23(నినాదం న్యూస్)
స్థానిక విద్యానగర్లో గల మల్లికార్జున విద్యా సంస్థ నందు విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను చైతన్య పరిచే ఉద్దేశంతో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర – చౌటుప్పల్ శాఖ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర – చౌటుప్పల్ శాఖ మేనేజర్ ఉజ్జినయ్య విద్యార్థులకు స్వచ్ఛత ప్రాముఖ్యతను తెలియజేశారు. చిత్రలేఖనం పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందించారు. మల్లికార్జున విద్యా సంస్థల కరెస్పాండంట్ మల్ల రెడ్డి విద్యార్థులకు కర్తవ్య బోధ చేశారు. ప్రిన్సిపాల్‌దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు త్వరగా పరిష్కారం చూపాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 నినాదం న్యూస్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయం హాలులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలతో వచ్చిన ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలని అన్నారు. జిల్లాలో ప్రజావాణి వచ్చిన దరఖాస్తులు పరిష్కార స్వభావంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ప్రజావాణి, హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వచ్చిన 49 దరఖాస్తులపై ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మండల పర్యటనలో గుర్తించిన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మన పరిధిలో పరిష్కరించడానికి అవకాశం ఉన్న దరఖాస్తులు పరిష్కరానికి.కాలయాపన చేయొద్దని పేర్కొన్నారు. జిల్లా నలుమూల నుండి ధరణి సమస్యలు, రుణమాఫీ సమస్యలతో పాటు ఇతర సమస్యలపై 70 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు కొన్ని..

- కాటారం మండలానికి చెందిన రామిళ్ళ రాజబాబు అనే యువకుడు బ్రాందీ షాపులలో కొన్ని రకాల బీర్లు, బ్రాందీ క్వార్టర్లు లభించకుండా బెల్టు షాపులను తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని పిర్యాదు చేయగా రెండు రోజులలో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని ఎక్సైజ్ సూపరిన్ టెండెంట్‌ను ఆదేశించారు.
- హాముత్తారం మండలం, స్థంభంపల్లి గ్రామానికి చెందిన జాడి రాజయ్య అనే దివ్యాంగుడు రెండు కాళ్ళు పోలియో వ్యాధి వల్ల పనిచేయడం లేదని తనకు చార్జింగ్ త్రి చక్ర వాహనం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారికి ఎండార్స్మెంట్ చేశారు.
- భూపాలపల్లి శాంతి నగర్ గ్రామానికి చెందిన కొంతమంది ప్రజలు సింగరేణి ఉపరితల ఘని నుండి బొగ్గు తీసేందుకు జరుగుతున్న పేలుళ్ల వల్ల తమ ఇండ్లు పాడవుతున్నాయని, పగుళ్లు వస్తున్నాయని, పేలుళ్ల వల్ల భయాందోళనలు చెందుతున్నామని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం సింగరేణి అధికారులను ఆదేశించారు.
- భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన ప్రజలు తమ ఓటు హక్కు మున్సిపాలిటీల్లో ఉండటంతో రెండు వందలకు పైగా బోగస్ ఓట్లు గుర్తించడం జరిగిందని, వాటిని తొలగించాలని దరఖాస్తు చేయగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెంటనే బోగస్ ఓట్లు తొలగించి నివేదిక అందించాలని ఆర్డిఓను ఆదేశించారు.
- భూపాలపల్లి మున్సిపాల్టీ పరిధిలోని 10 వ వార్డు పుల్లూరు రామయ్య పల్లి వాసులు కొంతమంది గుడిసెల్లో నివసిస్తూ జీవనం సాగిస్తున్నామని తమకు మిషన్ భగీరథ మంచినీరు సరఫరా చేయాలని దరఖాస్తు చేయగా మిషన్ భగీరథ మంచినీరు అందించాలని, మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ , పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డిలతో కలసి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తు లను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవిన్యూ శాఖ – 34, పెన్షన్లు – 6, ఇందిరమ్మ ఇళ్ల – 2, రుణాలు మంజూరు –6, ఇతర శాఖలకు సంబంధించినవి – 25 మొత్తం 73 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా ఆయన సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణిని, సిపిఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే పెండింగ్ జీతాలు చెల్లించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ
- కొనసాగుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది నిరసన
- సిబ్బంది నిరసనతో గ్రామంలో నిలిచిన పారిశుధ్య పనులు

కోదాడ (అనంతగిరి), సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
అనంతగిరి మండలం ఖానాపురం గ్రామపంచాయతీ సిబ్బంది 7 నెలలుగా జీతాలు పెండింగ్లో ఉండటంతో గత 5 రోజులుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని అయిదుగురు సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టడంతో ఖానాపురం గ్రామంలో పారిశుధ్యం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీతాలు రాకపోవడంతో కడుపు కాలి వేరే గత్యంతరం లేక నిరసన కార్యక్రమం చేపట్టామని సిబ్బంది తెలిపారు. ఐదవ రోజు నిరసన కార్యక్రమాన్ని పురస్కరించుకొని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ సిబ్బందికి మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. తక్షణమే గత ఏడు నెలలుగా సిబ్బంది అర్థ ఆకలితో అలమటిస్తున్నారని అధికారులు స్పందించి వెంటనే జీతాలను కార్మికుల ఎకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిబ్బంది పక్షాన భారీ స్థాయిలో ఉద్యమం చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అనంతగిరి మండల అధ్యక్షులు హనుమంతు ఉన్నారు.

క్రీడల శాఖ జిల్లా అధికారిగా లావుడ్య జైపాల్ నాయక్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 నినాదం న్యూస్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారిగా రేగొండ మండలానికి చెందిన లావుడ్య జైపాల్ నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ఏఎఫ్ సెక్రటరీ సిరంగి రమేష్, సాంభమూర్తి, ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకం ద్వారా కుల వృత్తులకు భరోసా

- జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 నినాదం న్యూస్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా విశ్వకర్మ పథకానికి 2023 నుండి 2028 వరకు ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి తెలిపారు. చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినట్లు జిఎం తెలిపారు. ఆసక్తి ఉన్న చేతి వృత్తులపై ఆధారపడిన కుటుంబాల వ్యక్తులు కామన్ సర్వీస్ కేంద్రాల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేయడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఎంచుకున్న పథకానికి శిక్షణ ఇప్పిస్తామని, తదుపరి 15 వేల రూపాయల విలువ గల టూల్ కిట్లు అందచేస్తామని తెలిపారు. పీఎం విశ్వకర్మ యోజన పథకంలో 18 రకాల వ్యాపారాలకు రుణ సదుపాయం పొందే వీలున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా కమ్మరి, వడ్రంగి, స్వర్ణకార, శిల్పి, కుండలు, దుస్తులు, చీపుర్ల తయారు, బార్బర్, చెప్పులు కుట్టేవారు, బొమ్మల తయారీ, చేపల వల, దండలు చేసేవారు, తాపీ పని లాంటి వృత్తులు చేసే వారిని ప్రోత్సహిస్తారన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసి వృత్తి నైపుణ్య శిక్షణనిస్తారని అన్నారు. అధునాతన వృత్తి పరికరాల కొనుగోలు కోసం రూ.15 వేల ఆర్థిక సాయంతో పాటు మరో రూ. లక్ష వరకు రుణం మంజూరు చేస్తారని జిఎం తెలిపారు.

ఫిర్యాదులపై విచారణ వేగవంతం చేయాలి

- జిల్లా ఎస్పీ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 నినాదం న్యూస్
ప్రజా ఫిర్యాదులపై చట్టపరంగా విచారణను వేగవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో 21 మంది బాధితుల నుంచి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాధితుల సమస్యలపై చట్టరంగా విచారణ జరిపి వేగవంతంగా పరిష్కరించాలని సంబధిత సీఐ ఎస్సైలను ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు ప్రారంభం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్, ప్రధానకార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు సామల శ్రీనివాస్‌లు జనంసాక్షి, ప్రజాతంత్ర స్టాఫ్ రిపోర్టర్లు తడుక సుధాకర్, సారేశ్వర్ లకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టులు సభ్యత్వం రెన్యూవల్ చేసుకోవాలని, మిగతా జర్నలిస్టులు కూడా సభ్యత్వాన్ని తీసుకుని సహకరించాలని కోరారు. తొందరలోనే అన్ని మండలాల్లో కూడా పర్యటిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల జర్నలిస్టులు,సభ్యులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిలో రాణించాలి

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
కోదాడ ప్రజలకు అందుబాటులో స్పార్క్ కేఫ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడలోని గవర్నమెంట్ హాస్పటల్ ఎదు రుగా నూతనంగా ఏర్పాటు చేసిన స్పార్క్ కేఫ్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని, ప్రమీల, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీ నారాయణ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉన్నత తమకున్న నైపుణ్యాన్ని ఉపయోగించి వ్యాపారంలో రాణించి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. నమ్మకమైన సేవలందించి వినియోగదా రుల మన్ననలు పొందాలన్నారు. అనంతరం కేఫ్ నిర్వాహకులు గౌస్, రహీం, కరీంలకు శుభాకాంక్షలు తెలుపుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బషీర్ భాయ్, స్థానిక కౌన్సిలర్ కోటిరెడ్డి, బాగ్దాద్, భాజాన్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

బడ్డీ కోట్లు తొలగించొద్దంటూ ఎమ్మెల్యేకి వినతి

కోదాడ, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
కోదాడ పట్టణంలోని కోర్టు ఎదురుగా ఉన్న బడ్డీ కొట్టను తొలగించి మమ్మల్ని రోడ్డుమీద పడవేయవద్దు అంటూ పలువురు చిరు వ్యాపారులు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. గత 20 సంవత్సరాలుగా చిన్న చిన్న బడ్డీ కోట్లు పెట్టుకుని ఉపాధి పొందుతూ బతుకుతున్నామని ఇటీవల కోర్టు వారు బడ్డి కోట్లను తొలగించాలంటూ నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై 30 కుటుంబాలు బతుకుతున్నాయని మానవతా దృక్పథంతో తమ బడ్డీ కోట్లను తొలగించకుండా చూడాలంటూ ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఇప్పటికిప్పుడు తమను తొలగించబోమని అతి త్వరలో పురపాలక సంఘం తరఫున దుకాణాలు నిర్మించి ఉపాధి చూపిస్తామని చిరు వ్యాపారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారుల సంఘం గౌరవ సలహాదారులు బషీర్ భాయ్, అధ్యక్షులు రసూల్, బాజాన్, బాగ్దాద్, అబ్బు,మదర్సా, వెంకన్న, పాషా, విజయ్, నాగేశ్వరరావు, రాము, జ్యోతి,సుజాత, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించాలి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్)
ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించాలని, బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్, చంద్ర, రాజయ్య సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేశ్, బయలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, డిసిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టిఓ బిర్రు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కరీంనగర్, శాతవాహన లయన్స్ క్లబ్‌ల చొరవతో ఇరువురి నేత్రాల సేకరణ

కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):

నగ్గునూరు గ్రామ వాస్తవ్యురాలు 70 ఏండ్ల అచ్చ కనకమ్మ అకాల మరణన్ని కూడా తట్టుకొని కుమారుడు అచ్చ కనకయ్య సేవాగుణం ప్రదర్శించి తన అమ్మ నేత్రాలను దానం చేయడానికి ముందుకు రావడం జరిగింది. అదే విధంగా ఇందిరానగర్‌కు చెందిన 21 ఏండ్ల గసికంటి సాయికిరణ్ అకాల మరణం చెందగా శోక సంద్రంలో ముగిన తండ్రి గసికంటి మల్లయ్య కుమారుడి నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. ఈ రెండు జతల నేత్రాలను కరీంనగర్ లయన్స్ క్లబ్, శాతవాహన లయన్స్ క్లబ్‌ల చొరవతో సేకరించి హైదరాబాదు ఎల్ వి ప్రసాద్? నేత్ర ఆసుపత్రికి పంపించడం జరిగిందని లయన్ కోల అన్నారెడ్డి, లయన్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ అమూల్యమైన రెండు జతల నేత్ర దాన సేవా కార్యక్రమంలో గ్రామస్తులు కోల మల్లేశ్, కె. సంపత్, ఏ. సాయి కిరణ్‌లతో పాటు సీనియర్ లయన్ లయన్స్ ముక్క శరత్ కృష్ణ, మ్యాదం శివకాంత్, బట్టు వినోద్?, లంబు సుధాకర్ రెడ్డి, కొండ రాంబాబు, కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, లయన్ సిహెచ్ రాంమోహన్, పి సురెందర్ తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి
- కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి తో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 56, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి
-ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి
-బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బీజేపీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని బూత్ నెంబర్ 201, 202, 174, బూత్ ల్లో పర్యటించి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో పాల్గొని పెద్ద ఎత్తున యువకులను, మహిళల పలువురు బిజెపిలో చేరే విధంగా ప్రయత్నించాలని సూచించారు. ప్రతి బూత్ లో 200 పైన సభ్యత్వాలు నమోదు అయ్యే విధంగా బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ పల్లపు రవి మోతే స్వామి మోడెం రాజు రాచపల్లి ప్రశాంత్ శివర్తి ప్రవీణ్ ముద్రగడ మహేందర్, మహమ్మద్ నబీ, వెల్ది ఉదయ్, మాసు విష్ణువర్ధన్ రావు, రాచపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

తిరుమల లడ్డు కల్తీలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్టేనా?

- కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలి
- టీటీడీ లడ్డు కల్తీ దురదృష్టకరం ఈ ఘటనపై విచారణ జరపాలి
- కేంద్రంపై బండి సంజయ్ ఒత్తిడి తీసుకురావాలి
- బిజెపి తరపున టీటీడీ మెంబర్లుగా వ్యవహరించిన వారిని పార్టీ నుంచి బహిష్కరించే బాధ్యత బండి సంజయ్ తీసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్

కరీంనగర్,సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):
తిరుమల తిరుపతిలో లడ్డు కల్తీ జరగడం అత్యంత దురదృష్టకర మని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమలలో లడ్డు కల్తీ కావడం, దీనికి సంబంధించిన అపచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్టేనా అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయని ఆరోపించారు.సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ వ్యవహారం జరగడం దుర్మార్గమైన చర్యగా దుయ్యబట్టారు. గతంలో టిటిడి పాలకమండలి సభ్యులుగా 24 మందిని, ప్రత్యేక ఆహ్వానితులుగా 52 మందిని, నలుగురిని ఎక్స్ ఆఫీసియో మెంబర్లుగా నియమించారని చెప్పారు. ఇందులో ఎక్కువ శాతం కేంద్ర మంత్రులు, బిజెపి ముఖ్య మంత్రులు, బిజెపి నేతలు సిఫార్సు చేసిన వారిని నియమించారని ఆరోపించారు. లడ్డు తయారీకి ఉపయోగించే నెయ్యి, ఇతర సరుకుల కొనుగోలు ప్రక్రియ బోర్డు సభ్యులు పర్యవేక్షిస్తుంటారని, వారికి దానిపై పూర్తి అవగాహన ఉంటుందని తెలిపారు. పర్యవేక్షణ లేకుండా కల్తీ వస్తువులతో లడ్డులు తయారు చేయడం దారుణమని పేర్కొన్నారు. టిటిడి బోర్డు మెంబర్లకు తెలియకుండా లడ్డు కల్తీ ఎలా జరిగిందో, దీనికి కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో అంటగాగిన విషయం ప్రజలందరికీ తెలుసు అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. టీటీడీ పాలకమండలిలో బిజెపి వాళ్లే ఎక్కువ శాతం ఉన్నారని, నెయ్యి, ఇతర సరుకుల కొనుగోళ్లకు సంబంధించిన నిర్ణయాల్లో వీరిదే కీలక పాత్ర ఉంటుందని ఆరోపించారు. లడ్డు తయారీలో ఏమేం వాడుతున్నారో నాణ్యతగా తయారు చేస్తున్నారా లేదా పర్యవేక్షించాల్సిన బాధ్యత టిటిడి బోర్డు మెంబర్లకు ప్రధానంగా ఉంటుందని పేర్కొన్నారు. కనీసం దానిపై దృష్టి పెట్టకపోవడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. లడ్డు కల్తీ సంబంధించిన అపచారానికి బిజెపి పెద్దలు, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా.అని ప్రశ్నించారు. ప్రసాదంగా భావించే తిరుమల లడ్డూనూ చివరకు కల్తీ చేయడం నీచమైన చర్య అని మండిపడ్డారు. దేశంలోని ప్రముఖ ఆలయాల్లో ప్రముఖ ఆలయాల్లో లడ్డూలు, ప్రసాదం తయారీలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఘటన జరిగిన తర్వాత బాధపడడం కాకుండా, ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన అంశాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. తిరుమలలో లడ్డు కల్తీ లాంటి ఘటనలు ఇకముందు రాబోయే రోజుల్లో జరగకుండా కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

భారాస పాలనలో భూనిర్వాసితులపై నిర్లక్ష్య వైఖరి

వెల్గటూర్,సెప్టెంబర్23(నినాదం న్యూస్): గత పది సంవత్సరాలుగా అధికారంలో తెరాస పార్టీ,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎల్లంపల్లి భూ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం అందించకుండా జాప్యం చేస్తూ నిర్లక్ష్య వైఖరిని చూపెట్టారని మండల కాంగ్రెస్ నాయకులు, చేగ్యామ్ మాజీ ఎంపీటీసీ తిరుపతి మండిపడ్డారు.వెల్గటూర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చెగ్యాం గ్రామానికి రావలసిన 25 కోట్ల నిధులలో కోత విధిస్తూ 18 కోట్ల పరిహారము అందజేస్తున్నట్టుగా కేవలం జీవోలు మాత్రమే జారీ చేసి,క్షేత్రస్థాయిలో బాధితులకు అందించకుండా తీవ్ర అన్యాయం చేశారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిర్వాసితుల సమస్యపై ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తక్షణ నిధుల మంజూరు కి విశేష కృషి చేశారని కొనియాడారు.గత ప్రభుత్వంలో బాధితులకు దక్కిన అర కొర చెక్కుల మంజూరికి కూడా స్థానిక నాయకులు లంచాలు వసూలు చేశారని ఆరోపించారు.గత పది సంవత్సరాలుగా పరిహారం దక్కకపోవడం తెరాస నాయకుల నిర్లక్ష్యమేనని విమర్శించారు.పరిహారం మంజూరీ విషయంలో ఎలాంటి చర్చకు అయినా తాము సిద్ధమని మండల కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.ప్రజా నాయకుడు లక్ష్మణ్ కుమార్ ను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ నేతల ఘన స్వాగతం

- జై కాంగ్రెస్ జై శ్రీధర్ బాబు జై ప్రణవ్ నినాదాల తో దద్దరిల్లిన హుజరాబాద్
- శ్రీధర్ బాబు రాకతో జనసంద్రమైన హుజురాబాద్
- తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు
- తుమ్మేటి సంస్మరణ సభలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రణవ్

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజరాబాద్ నియోజకవర్గానికి మొదటిసారిగా వచ్చిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మొట్టమొదటిసారి హుజరాబాద్ కు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబును ప్రణవ్ ఘన స్వాగతం పలికారు. శ్రీధర్ బాబు రాక కొరకు ఉదయం నుండే స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున వేచి ఉన్నారు. సాయంత్రం ఐదున్నర గంట ల ప్రాంతంలో మంత్రి శ్రీధర్ బాబు హుజురాబాద్ చేరుకున్నారు. అక్కడి నుండి ప్రణవ్ మంత్రి శ్రీధర్ బాబును తన నివాసం సింగపూర్ కు తీసుకొని వెళ్లారు. అక్కడనుండి మంత్రి జమ్మికుంట లో ఏర్పాటు చేసిన జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు.

తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు...
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి ఆకస్మిక మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని మంత్రి అన్నారు. పట్టణంలోని ఎం పి ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన తుమ్మేటి సంస్మరణ సభలో పాల్గొన్న ఆయన సమ్మిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, విద్యార్థి సంఘ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర స్థాయి నాయకుడిగా పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మొదలుకొని నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ఒక్కరికి సుపరిచితుడు గా పార్టీకి వివిధ హోదాలో సేవలందించిన గొప్ప వ్యక్తి తుమ్మేటి సమ్మిరెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొర కు నిరంతరం పాటుపడిన మంచి నాయకుడని జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్గా ఈ ప్రాంత రైతులకు వ్యాపారులకు విశిష్ట సేవలు అందించారని ఆయన కొనియాడారు. నేడు సమ్మిరెడ్డి ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరంగా ఉందని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రామగుండం ఎమ్మెల్యే మక్కా సింగ్ రాజ్ ఠాగూర్ మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక కాంగ్రెస్ నాయకులు కొల్లూరు కిరణ్ సొల్లు బాబు వేముల పుష్పలత జిల్లా నాయకులు సాయిని రవి జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ సుంకరి రమేష్ దేశిని కోటి స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నూకపల్లి డబుల్ బెడ్ రూమ్
అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- నూకపల్లి డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

జగిత్యాల, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
నూకపల్లి డబల్ బెడ్ గదుల వద్ద 30 కోట్లతో నడుస్తున్న వివిధ అభివృద్ధి పనులను హౌసింగ్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, విద్యుత్ శక్తి, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ తో చేపట్టబడే మురికి కాలువల నిర్మాణం, సీవరేజ్ పైప్ లైన్ లు సెప్టిక్ ట్యాంక్ పనులు, ప్యానెల్ బోర్డు ఫిక్సింగ్ పనులు ప్రారంభించబడి 10 శాతం వరకు పనులు పూర్తయినవని పంచాయతీరాజ్ ఇ.ఇ వివరించగా, పనులను వేగవంతం చేసి ప్రతిరోజు ప్రతి పని జరిగేటట్లు కాంట్రాక్టర్ ను వేగపరచవలెనని ఆదేశించినారు. విద్యుత్ శక్తి పనులు పోల్స్ 100 శాతం వేయడం జరిగిందని తెలిపారు. మిగులు ట్రాన్స్ఫార్మర్ బిగించినచో 100 శాతం పనులు పూర్తి చేయబడునవని, విద్యుత్ శక్తి డి.ఈ తెలిపినారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైప్ లైన్లు పనులు పూర్తి అయినవని, చాంబర్స్ పని ప్రగతిలో కలవని తెలిపారు. అక్టోబర్ 2 వారంలో ట్రయల్ రన్ చేసి ప్రతి ఇంటికి నీటి సరఫరా చేయడం జరుగుతుందని వెల్లడించారు. తదుపరి ఇందిరమ్మ కాలనీలో జంగిల్ క్లియరెన్స్ 7 రోజులలో చేయాలని, మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. మిగిలిన లబ్ధిదారుల ఎంపికకు మీ సేవ ద్వారా వచ్చిన అప్లికేషన్లు 915 వరకు వచ్చినట్లు తహశీల్దార్ చెప్పగా వాటిని టి ఎస్ ద్వారా పరిశీలన జిల్లా అధికారులచే అర్హత, అనర్హత అర్జీలను వెరిఫై చేయుటకు టీం లను ఏర్పాటు చేయాలని తహశీల్దార్ ను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో ఈ.ఈ. లు రెహమాన్, శేఖర్ రెడ్డి డి.ఈ లు రాజేశ్వర్, జలంధర్, గంగారం, కమిషనర్ సమ్మయ్య తహశీల్దార్ లు రామ్మోహన్ రావు, శ్రీనివాసులు పాల్గొన్నారు

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

కరీంనగర్, సెప్టెంబర్ 23(.నినాదం న్యూస్):
సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రపుల్ దేశాయ్ , మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.ప్రజావాణిలో మొత్తం.267.వినతులు వచ్చాయి. నేడు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి రోజు రోజుకూ చిన్నారులపై వీధి కుక్కలు, కోతుల దాడులు పెరుగుతున్నందున.. మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయా మండలాల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ సూచించారు.

వెటర్నరీ సిబ్బందితో కలిసి పాఠశాలలకు వెళ్లి దాడులకు గురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలాల అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 వేల మంది విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేస్తున్నామని.. అధికారులు క్షేత్రస్థాయిలో వాటి నాణ్యత పరిశీలించి, అందరికీ అందాయో లేదో వారం రోజుల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం
-మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి

జగిత్యాల, సెప్టెంబర్23(నినాదం న్యూస్):
శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని 12వ వార్డులో గల ఉప్పరపేటలో అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలకు పోషణ విలువలున్న ఆహార తినాలని, పౌష్టిక పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. తల్లి బిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ నక్క జీవన్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్, గర్భిణీ స్త్రీలు బాలింతలు, పాల్గొన్నారు.

వీణవంకలో దొంగల బీభత్సం

- వెంకటరమణ ఎలక్ట్రికల్స్, నల్ల పోచమ్మ వైన్స్‌లో చోరీలు
- క్లూస్ టీమ్ తో ఆధారాలు సేకరించిన పోలీసులు
- సీసీ కెమెరాలను సైతం ధ్వంసం చేసిన దొంగలు

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
వీణవంక మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి వరుస దొంగతనాలు జరగడంతో గ్రామ ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యారు. మండల కేంద్రంలోని వెంకటరమణ ఎలక్ట్రికల్స్, నల్ల పోచమ్మ వైన్స్ లో వరుస చోరీలు జరగగా, వెంకటరమణ ఎలక్ట్రికల్స్ లోని షేటర్ ను గడ్డపార సహాయంతో పైకి లేపి, షాపులోని బయట సీసీ కెమెరాలను, కట్ చేసి, సీసీ కెమెరా ల హార్డ్ డెస్క్ ను 15వేల రూపాయలను చోరీ చేశారని, షాప్ యజమాని కాసనగట్టు వెంకటరమణ ఆవేదన వ్యక్తపరిచారు. అలాగే పక్కనే గల నల్ల పోచమ్మ వైన్స్ లో కిటికీ కింది నుండి సిమెంట్ గోడలను తొలగించి, అందులో నుండి షాపులకు ప్రవేశించి సీసీ కెమెరాలను కట్ చేసి, హార్డ్ డిస్క్ , 31 వేల రూపాయలను, 85 వేల విలువగల మద్యం బాటిల్లను ఎత్తుకెళ్లారని, షాప్ యజమానులు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ చోరీ విషయంపై వీణవంక ఎస్సై తోట తిరుపతికి ఫిర్యాదు చేయగా , వెంటనే స్పందించి క్లూస్ టీం ను రప్పించి, ఆధారాలు సేకరించి విచారణ చేపడుతున్నారు.

సిసి కెమెరాలు తప్పక ఏర్పాటు చేసుకోండి
-వీణవంక ఎస్సై తోట తిరుపతి

మండల కేంద్రంలోని వ్యాపారస్తులు తమ వాణిజ్య సముదాయాలలో వీలైనంతవరకు సిసి కెమెరాల ను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ తోట తిరుపతి వ్యాపారస్తులకు సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు కచ్చితంగా దొంగలు దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. షాపులు మూసి వెళ్ళేటప్పుడు వీలైనంతవరకు ఎక్కువ నగర్ షాపులలో ఉంచ కూడదని ఆయన సూచించారు. మండల కేంద్రంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

కౌటాల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

సిర్పూర్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సుబ్బ సాయి కృష్ణ, అధ్యక్షులుగా పెందోర్ భాస్కర్, ఉపాధ్యక్షులుగా పూల్ జడే రమేష్, గుర్జ అంజలి, ప్రధాన కార్యదర్శిగా రామ్టెంకి సురేష్, కోశాధికారిగా నికోరే కవిత, సలహాదారులుగా ఎం. సునీత, ఎ.అశోక్, మీడియా కన్వీనర్లుగా తొడపునూరి సాయి కృష్ణ, ఆడే విట్టల్, సభ్యులుగా సిహెచ్ తిరుపతి, ఏ. శివాని, సిహెచ్ శ్రావణి, రోస్ మేరీ, జ్యోత్స్న, తిరుపతమ్మ, సుధారాణి, అనూష ఎన్నికయ్యారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

జగిత్యాల సెప్టెంబర్23 (నినాదం న్యూస్): జగిత్యాల పట్టణంలోని 26 వ వార్డు కి చెందిన ఎం.డి మక్సూద్ అలీ కి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 60 వేల రూపాయల విలువ గల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లబ్ధిదారుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వెంట నాయకులు షకీల్, సుధాకర్, కత్రోజ్ గిరి, సుమన్ రావు, మురళీ, ఏనుగుల రాజు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం జమ్మికుంట కొత్తపల్లి హై స్కూల్ లో స్వచ్ఛత పై స్కూల్ పిల్లలతో అధ్యాపకులతో ప్రతిజ్ఞ తో పాటు, తడి చెత్త పొడి చెత్త సేకరణ పై అవగాహన కల్పించడం జరిగిందని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మహేష్ తెలిపారు. పిల్లలతో మానవహారం చేయించడం జరిగింది. మునిసిపల్ అధికారి హెల్త్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛత లో భాగస్వాములు కావాలని మీ కుటుంబ సభ్యులతో కలిసి మన ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకుంటే అనారోగ్యాల భారిన పడకుండా రక్షించుకోవచ్చని తడి చెత్త పొడి చెత్త పై మీ తల్లి దండ్రులకి అవగాహన తీసుకురావాలని తగు సూచనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్సార్ టిఎస్ఆర్ చిత్రపటాన్ని ఆవిష్కరించిన రోహిత్ రావు

- తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి కలచివేసింది
- తాతయ్య ఎమ్మెస్సార్ తో సమ్మిరెడ్డి అనుబంధం మరువలేనిది

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆకస్మిక మృతి తనను కలచి వేసిందని దివంగత నేత మాజీ మంత్రి ఎం సత్యనారాయణ రావు మనవడు రోహిత్ రావు అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎం పి ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన తుమ్మేటి సమ్మిరెడ్డి దశదిన కర్మ కు హాజరైన రోహిత్ రావు ఎమ్మెస్సార్ టి ఎస్ ఆర్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎం సత్యనారాయణ రావు తో తుమ్మేటి సమ్మిరెడ్డి అనుబంధం విడదీయరానిదని సమ్మిరెడ్డి గురించి తాతయ్య ప్రతిక్షణం చెప్పే వాడని కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పైకి వచ్చిన నాయకుడిగా తుమ్మేటి సమ్మిరెడ్డి కి మంచి పేరు ఉందని ఆయన అన్నారు. సమ్మిరెడ్డి అకస్మిక మృతి మాకు బాధ కలిగించిందని ఆయన అన్నారు. నేడు ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీలో స్పష్టంగా కనబడుతుందని స్థానికంగా ఒక మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మాజీ శాసనసభ్యులు ఇనుగాల పెద్దిరెడ్డి, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, కాంగ్రెస్ నేతలు దేశిని కోటి మున్సిపల్ కౌన్సిలర్ దిడ్డీ రాము యాద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి బాధాకరం

-నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాడి

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :
జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆకస్మిక మృతి బాధాకరమని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని ఎంపీ ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన తుమ్మేటి సమ్మిరెడ్డి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ తుమ్మేటి సమ్మిరెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

మంత్రికి కృతజ్ఞతలు

మంథని సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఇంటింటి కి ఇంటర్నెట్ టీ ఫైబర్ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినం దుకు సోమవారం హైదరాబాద్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ మాజీ ఎంపిటిసి గీతారాణి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో ఎక్కడ జరిగింది?

- 40% మందికి మాత్రమే రుణమాఫీ జరిగింది
- రైతుల పాలిట కల్పతరువు కాలేశ్వరం ప్రాజెక్టు
- రెండో విడత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాలేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు అందరికీ రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడారు. రైతులకు ఆగస్టు 15 వరకు ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 49 వేల కోట్లకు గాను కేవలం 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ జరిగిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్యాంకర్లతో మీటింగ్ పెట్టినప్పుడు రుణమాఫీ మొత్తం 49 వేల కోట్లు అవసరం ఉంటుందని చెప్పి తర్వాత తొండి చేసి రైతుల రుణమాఫీ విషయంలో 100శాతం రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేశాడని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో 40,000 కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల సమయంలో తొమ్మిది వేల కోట్లు తగ్గించి 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పారని, బడ్జెట్లో మాత్రం 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని చివరికి కేవలం 17,934 కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారని అన్నారు. 31 వేల కోట్ల రుణమాఫీ 47 లక్షల మంది రైతులకు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. భట్టి విక్రమార్క బ్యాంకర్లతో 7500 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశామని చెప్పారని అన్నారు. అసలు ఈ ప్రభుత్వం రైతులతో ఎందుకు ఆడుకుంటుందో అర్థం కావడం లేదన్నారు. రైతు రుణమాఫీ పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ 40 శాతం మంది రైతులకు మాత్రమే చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని వెంటనే షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదని, ఇంకా కొన్ని రోజులు అయితే పంటలు కోతలు కూడా పూర్తవుతాయని అన్నారు. రైతు భరోసా విషయంలో కూడా ప్రభుత్వం రెండు ఎకరాలు మూడెకరాల అంటూ మాట్లాడుతుందని, రైతులందరికీ షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. రైతు భరోసా రుణమాఫీ పూర్తి చేయని యెడల కాంగ్రెస్ నాయకులను మొదలు పెట్టుకొని ముఖ్యమంత్రి వరకు బయట తిరగ నివ్వమని హెచ్చరించారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళిత బందు పైలెట్ ప్రాజెక్టును హుజురాబాద్ లో 18 వేల కుటుంబాలకు అందించారని, దీంట్లో రెండో విడత 50 వేల నుంచి మొదలుకొని ఐదు లక్షల వరకు సుమారు 5 వేల కుటుంబాలకు రావలసి ఉందని వారందరికీ అకౌంట్లో డబ్బులు జమ అయి కూడా ఉన్నాయని తెలిపారు. వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి వారికి రెండో వింత దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండో విడత వెంటనే ఇవ్వకుంటే దళితులందరి తో కలిసి కలెక్టరేట్ ముట్టడించడం తో పాటు కాంగ్రెస్ నాయకులను ఊళ్లలో తిరగ నివ్వమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్, కరీంనగర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్లు గందె రాధిక శ్రీనివాస్, తక్కలపల్లి రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ నాయకులు మనోహర్ రావు మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, దయ్యాల శ్రీనివాస్ గాజుల భాస్కర్ నాయకులు జానీ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ సిర్పూర్ కాగజ్ నగర్ రూట్‌లో పలు రైళ్లు రద్దు

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :
దక్షిణ మధ్య రైల్వే అధికారులు సోమవారం నుండి వచ్చే నెల ఏడవ తేదీ వరకు సికింద్రాబాద్ నుండి సిర్పూర్ కాగజ్నగర్ మధ్యలో నడిచే పలు రైళ్లను రద్దు చేసింది. తెలంగాణలో అతిపెద్ద పండగ బతుకమ్మ దసరా ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 14 వరకు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది. సుమారు 15 రోజులు సెలవులు రావడంతో వివిధ ప్రాంతాలలో చదువుకుంటున్న విద్యార్థులు తమ సొంత గ్రామాలకు రావడానికి ఎక్కువ శాతం మంది రైళ్లను ను ఉపయోగించుకుంటారు. కానీ పండగ పూట దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల గుండెల్లో దడ పుట్టించే ప్రకటన చేసింది. సుమారు 15 రోజులపాటు సికింద్రాబాద్ కాగజ్నగర్ మధ్యలో నడిచే రామగిరి ప్యాసింజర్ ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ సింగరేణి ఎక్స్ప్రెస్ దానా పూర్ ఎక్స్ప్రెస్ భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ తో పాటు పుష్పుల్ వీక్లీ ట్రైన్ల ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సికింద్రాబాద్ సిర్పూర్ కాగజ్ నగర్ మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న మూడవ లైన్ నిర్మాణం పనుల

కొరకు పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. పండగ పూట రైళ్ళను రద్దు చేయడం సరైన పద్ధతి కాదని సుదూర ప్రాంతాల్లో ఉన్న పిల్లలు సొంత ఊరికి రావాలంటే ఆర్టీసీ బస్సు ఒకటే దిక్కు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ

-ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):
మానకొండూర్ నియోజకవర్గం మానకొండూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు ఇతర అధికారులతో కలిసి విద్యార్థులకు షూ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మొట్టమొదటి సారిగా షూ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటి సారిగా మన జిల్లాలో మన మానకొండూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది మన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీ ప్రత్యేక చొరవ వల్ల రాష్ట్రంలో మొదటి సారి మన జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు మరియు మోడల్ స్కూల్ లో చదువుతున్న 22318 మంది విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా షూ పంపిణీ చేయడం జరుగుతుంది.ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా కలెక్టర్ కి ఇందుకు సహకరించిన జిల్లా అధికారులకు నా యొక్క అభినందనలు ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న టీచర్ల సమస్యలను పరిష్కరించి ప్రమోషన్లు, బదిలీలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీకు పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కూడా కల్పిస్తున్నాం ప్రభుత్వ పాఠశాలలో కూడా మంచి ఫలితాలు సాదించాలని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నాం కాబట్టే విద్యార్థులు బాగా చదువుకొని తల్లి దండ్రుల పేరు నిలబెడుతూ ఉన్నత స్థాయికి ఎదుగాలని కోరారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- టిడబ్ల్యూజేఎఫ్ డిమాండ్, జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు యూనియన్ నాయకుల వినతి

కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):
కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతి, కే బాపూరావు లు డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ, కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో, చానలల్లో రిపోర్టర్లుగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారు. అందులో చాలామంది పేదరికంతో ఉన్న కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని, కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సొంత ఇల్లు లేని జర్నలిస్టులకు అద్దె చెల్లించడం భారంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, నివేసిన స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే నివేశన స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రాజు, చెట్ల శంకర్, రమణ, లావణ్య, దొడ్డ రాజేంద్రప్రసాద్, ఖాజాఖాన్, లక్కం సురేష్ రమేష్ విజయ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, రవీందర్, నీల రాజు, కొమ్ము గణేష్, తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజ్ఞ వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):
చిన్నజీయర్ స్వామి చేతులమీదుగా అవార్డు అందుకున్న పారమిత విద్యార్థిని,స్థానిక పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కె.శ్రేష్ఠ ఇటీవల ప్రజ్ఞ వికాస్ తరంగిణి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మాతృభూమికి కృతజ్ఞత అనే అంశంపై పాల్గొని జిల్లాస్థాయి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ తెలియజేశారు.ఈ సందర్భంగా సెప్టెంబర్ 21న తేదీన హైదరాబాద్ లో ప్రజ్ఞ వికాస్ తరంగిణి వారి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి చేతుల మీదుగా శ్రేష్ఠ మూడు వేల రూపాయల నగదు బహుమతిని ప్రశంసా పత్రాన్ని అందుకుంది.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వియుయం. ప్రసాద్, రమణ, వినోద్ రావు హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రాము, నాగరాజు ఉపాధ్యాయులు శ్రేష్ఠను ప్రత్యేకంగా అభినందించారు.

కబ్జా నుంచి ప్రభుత్వ భూమి కాపాడండి

కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):
కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని కాపువాడ ముస్లిం శ్మశాన వాటిక భూమి ల్యాండ్ సర్వే డిపార్ట్మెంట్ తహశీల్దార్ ల సమక్షం లో సర్వే చేపించి కబ్జా నుంచి కాపాడాలని సయ్యద్ సులేమాన్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి కోరారు.ఈ సందర్భంగా టవక్కాలి (మన్సూర్)మాట్లాడుతూ,కరీంనగర్ పట్టణంలో కాపు వాడ ముస్లిం శ్మశాన వాటిక కలదు. వక్ఫ్ బోర్డు రికార్డుల ప్రకారం ఇట్టి శ్మశాన వాటిక యొక్క పూర్తి విస్తీర్ణం 5'-29 ఐదు ఏకరముల ఇరవై తొమ్మిది గుంటలు కానీ శ్మశాన వాటిక యొక్క హద్దులలో చొరబడి చాలా మంది తమ ఇంటి నిర్మాణములను పొడిగుంచుకోవడం వలన ఇట్టి భూమి యొక్క విస్తీర్ణం 3'-00 ఏకరాలుగా మొఖా మీద కలదు అందులో పూర్తిగా సమాధులు ఉన్నాయి మిగితా 2',29 రెండు ఏకరముల ఇరవై తొమ్మిది గుంటల భూమి రికార్డులలో ఉంది కానీ మొఖా మీద లేదు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల కాపువాడ ప్రక్కన గల ఓపెన్ ప్లేస్ ఉంది, ఆ భూమి కూడా శ్మశాన వాటికకు సంబంధించినది అందులో కూడా గతంలో సమాధులు ఉండేవి గతంలో ఇట్టి భూమిని లెవెల్ చేసినందున సమాధులు ఉన్న విషయం ఏర్పడటం లేదు అని కాపువాడ ఏరియాకు చెందిన పెద్దలు చెబుతున్నారు. ఇట్టి ఖాళీగా ఉన్న భూమిలో సంబంధింత శాఖ నుంచి భూమి కేటాయిపులు జరిగినట్లు ఎలాంటి ముందస్తు అనుమతులు పొందకుండానే మున్నూరు కాపు సంఘ భవనము నిర్మించుటకు కరీంనగర్ నగర పాలక సంస్థ 15 లక్షల రూపాయల తో ఎస్టిమేషన్ తయారు చేసి ఎంపీ లాడ్స్ ఫండ్స్ తో ఇటీవలి కాలంలో టెండర్ పిలిచి ఒక ఏజెన్సీ కు అప్పగించినారు.ఇట్టి విషయమై కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని

కాపువాడ ముస్లిం శ్మశాన వాటిక భూమిని ల్యాండ్ సర్వే డిపార్ట్మెంట్ మరియు తహశీల్దార్ ల సమక్షం లో సర్వే చేపించగలరని మనవి ఇట్టి సర్వే పూర్తి అయ్యే వరకు మున్నూరు కాపు సంఘ భవనము నిర్మాణము నిలుపుదల చేయుటకు కమీషనర్, మునిసిపల్ కార్పొరేషన్- కరీంనగర్ గారికి ఆదేశాలు జారీ చేయగలరని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రావెయార్డ్ జనరేలసెక్రటరీ మొహమ్మద్ ఇమ్రాన్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రెహమాన్, మెంబెర్ ఖలీం పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు స్వచ్ఛతలో భాగస్వాములు కావాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సోమవారం మహిళా సంఘా సభ్యులు, మునిసిపల్ అధికారులు వార్డు ప్రజలతో కలిసి విజయసాయి హాస్పిటల్ ఏరియా లో రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మునిసిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ చెత్తను రోజు వారిగా మన ఇంటికి వచ్చే మునిసిపల్ వాహనానికి అందించాలని, మీ ఇంటి ముందు ఉన్న రోడ్లపై కానీ ఇంటి పరిసరాలలో చెత్త వేయకూడదని తగు సూచనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, మహిళా సంఘ సభ్యులు, వార్డు ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జెర్రీ పోతుల ఆంజనేయులు నేత్రాలు సజీవం

కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):

బొమ్మకల్ గ్రామంలోని ప్రియదర్శని కాలనీకి చెందిన జెర్రీ పోతుల ఆంజనేయులు 45 సంవత్సరాలు దుర్గడ్ బైపాస్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించగా అతని కోరిక మేరకు కుటుంబ సభ్యులు నేత్రదానము చేసినారు ఎల్వి ప్రసాద్ వైద్యశాల సిబ్బందిచే నేత్రాలను సేకరించి ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాలకు పంపించారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల యశ్వంత్, జెర్రీపోతుల సాయి చరణ్, పోగుల సుమన్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, చింతల కిషన్ పటేల్, గాజుల సతీష్ కుమార్, బంధువులు పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫ్రిజ్‌లో నీళ్లు... తాగుతున్నారా?

ఒక్క నిమిషం ఆలోచించండి!

ఎండాకాలం వచ్చిందంటే చాలు ఫ్రిజ్‌లో వాటర్ బాటిల్స్‌తో నింపేస్తారు. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు మాటిమాటికి చల్లటి నీరు తాగి గొంతును తడుపుకుంటుంటారు. చల్లటి నీళ్లు తాగడం వల్ల తాత్కాలిక ఉపశమనం లభిస్తుంది కానీ.. దీర్ఘకాలికంగా చాలా రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..

ఆహారం తిన్న వెంటనే చల్లటి నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం వల్ల జీవక్రియపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. తద్వారా రోగ నిరోధక శక్తి కూడా తగ్గిపోతుంది.

చల్లటి నీళ్లు గుండెలోని వాగస్ నరాలపై ప్రభావం చూపిస్తుంది. దీని ద్వారా గుండె పనితీరు నెమ్మదిస్తుంది.. హృదయ స్పందన రేటును తగ్గిస్తుంది. ఫలితంగా గుండెపోటు వచ్చే ఛాన్స్ కూడా ఉంటుంది. అందుకే హృద్రోగులు చల్లటి నీళ్లకు దూరంగా ఉండటమే మంచిదని వైద్యులు సూచిస్తుంటారు.

ఎండలో బయటకు వెళ్లి వచ్చిన వెంటనే చల్లటి నీరు తాగితే వెన్నెముకలోని నరాలు చల్లగా అవుతాయి. దీని ప్రభావం మెదడుపై పడుతుంది. తద్వారా తలనొప్పి వచ్చే అవకాశం ఉంది.

బరువు తగ్గాలని అనుకునేవారు చల్లటి నీటికి దూరంగా ఉండటం మంచిది. చల్లటి నీరు తాగడం వల్ల శరీరంలోని కొవ్వును కరిగించడం కష్టమవుతుంది. పైగా కొవ్వు మరింత బలంగా మారడంతో అంత ఈజీగా బరువు తగ్గలేరు.

చల్లటి నీళ్లు తాగడం వల్ల మలబద్ధకం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వస్తాయి. దీనివల్ల కడుపు నొప్పి వస్తుంది.



చల్లటి నీరు తాగితే చిగుళ్ల నొప్పి వస్తుంది. దంతాలు వదులుగా మారే అవకాశం ఉంది. చల్లటి నీటిని తాగడం వల్ల గొంతులోని రక్షిత పొరపై ప్రభావం పడుతుంది.

ఫ్రిజ్‌లోని నీటిని తాగడం వల్ల జలుబు చేసే అవకాశం ఉంటుంది. కొంతమందికి శ్వాసకోశ సమస్యలు కూడా ఎదురవుతాయి. వీటితో పాటు గొంతు ఇన్‌ఫెక్షన్స్ వస్తాయి.

అభిరుచి

శనగపప్పుతో టేస్టీ స్వీట్..

కావలసిన పదార్థాలు

శనగపప్పు: ఒక కప్పు, పాలు: రెండున్నర కప్పులు, నెయ్యి: అర కప్పు, చక్కెర: ముప్పావు కప్పు, కోవా: పావు కప్పు, యాలకుల పొడి: ఒక టీస్పూన్, తరిగిన బాదం పప్పు: పావు కప్పు.

తయారీ విధానం...

శనగపప్పును బాగా కడిగి రెండు గంటలపాటు నానబెట్టాలి. స్టవ్‌మీద కుక్కర్ పెట్టి.. నానబెట్టిన శనగపప్పు, పాలు పోసి మూత పెట్టి నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ప్రెషర్ పోయాక శనగపప్పును మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి పావు కప్పు నెయ్యి వేయాలి.వేడయ్యాక శనగపప్పు మిశ్రమం జోడించి సన్నని మంటపై కలుపుతూ వేయించాలి. ప్రతి ఐదు నిమిషాలకు రెండు టీస్పూన్ల నెయ్యి వేస్తూ బాగా వేయించాలి. నెయ్యి పైకి తేలేలా వేగిన మిశ్రమంలో కోవా, చక్కెర, యాలకుల పొడి వేసి దగ్గర పడే వరకు ఉడికించాలి. చివరగా తరిగిన బాదం చిలకరించి దించు కుంటే శనగపప్పు హల్వా సిద్ధం.

ఓట్స్‌తో ఇలా టేస్టీ స్నాక్స్

కావలసిన పదార్థాలు...

ఆలుగడ్డలు: రెండు, చీజ్ తురుము: రెండు టేబుల్ స్పూన్లు, మసాలా ఓట్స్: అర కప్పు, మైదా: రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్: పావుకప్పు, మిరియాల పొడి: అర టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

తయారీ విధానం... ముందుగా ఆలుగడ్డల్ని ఉడకబెట్టి మెత్తగా మెదపాలి. ఓట్స్‌ను మిక్సీ జార్‌లో వేసి బరకగా గ్రైండ్ చేయాలి. ఒక గిన్నెలో మైదా వేసి కొద్దిగా నీళ్లుపోసి జారుగా కలపాలి. మరో గిన్నెలో ఆలూ ముద్ద, కారం, మిరియాల పొడి, ఉప్పు వేసి కలిపి.. తగినంత కార్న్‌ఫ్లోర్, చీజ్ వేసి ముద్దగా చేసుకుని అరగంటపాటు మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో పెట్టాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చేయాలి. మిశ్రమాన్ని చిన్నచిన్న ఉండలు చేసుకుని మైదా పిండిలో ముంచి, ఓట్స్‌లో దొర్లించాలి. ఆ ఉండలను కాగిన నూనెలో వేసి దోరగా కాల్చుకుంటే నోరూరించే ఓట్స్ చీజ్ బాల్స్ సిద్ధం.

ఘుమఘుమలాడే మాంసాహారం : మెంతికూర మటన్ కీమా

ఎంత నాన్ వెజ్ ప్రియులకు అయినా ఎప్పుడూ అచ్చం మాంసం వంటలు తినడంవల్ల బోర్ కొడుతుంటుంది. అంతేగాక అచ్చం మాంసం వంటలు తినడం వల్ల రక్తంలో కొవ్వు పేరుకునే ప్రమాదం ఉంది. ఈ కారణంగానే ఈ మధ్య మాంసంతోపాటు ఆకు కూరలో, కూరగాయలో కలుపుకుని వండుకోవడం ఎక్కువైంది. మెంతి కూర, మటన్ కీమా మిక్స్‌డ్ కర్రీ కూడా ఈ కోవకు చెందినదే. మటన్ కీమాను మెంతి కూరతో కలిపి వండటంవల్ల కూర రుచిగా ఉండటమేగాక, మన శరీరానికి కావాల్సిన పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. మరి ఈ స్పెషల్ కర్రీని ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..

కావాల్సిన పదార్థాలు...

శుభ్రంగా కడిగి పెట్టుకున్న మటన్ కీమా 250 గ్రాములు
రెండు కట్టలు శుభ్రం చేసి పెట్టుకున్న మెంతి కూర
సరిపడా అల్లం వెల్లుల్లి పేస్ట్
మటన్ మసాలా, బిర్యానీ ఆకులు
కొద్దిగా పసుపు, తగినంత కారం, ఉప్పు, ధనియాల పొడి

తయారీ ఇలా.. కుక్కర్‌లో కొద్దిగా నూనె పోసి శుభ్రం చేసి పెట్టుకున్న మటన్ కీమాను అందులో వేయాలి. దానికి కొద్దిగా అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, కారం బాగా కలిపి మూతపెట్టాలి. నాలుగైదు విజిల్స్ వచ్చే దాకా ఉడికించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత అదే నూనెలో జీలకర్ర వేసి వేయించాలి. తరువాత పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. ఇవి వేగిన తరువాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. ఆ తర్వాత మూకుడు పెట్టుకొని సన్నగా తరిగి పెట్టుకున్న మెంతి ఆకులు వేసి బాగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఆ మూకుడులోనే కొద్దిగా నూనె వేడిచేసి హాఫ్ టీ స్పూన్ జీలకర్ర వేయాలి. అవి చిటపట లాడుతుండగా వెల్లుల్లి, అల్లం పేస్ట్, ధనియాల పొడి , ఉల్లిపాయలు, బిర్యానీ ఆకులు, గరం మసాలా వేసి వేయించాలి. తర్వాత ఉడికించి పెట్టుకున్న మటన్ కీమా వేసి నీళ్లు ఇగిరే దాకా సన్న సెగమీద ఉడకనివ్వాలి. చివరగా ముందుగానే వేయించి పెట్టుకున్న మెంతికూర, కొద్దిగా కొత్తిమీర, పుదీనా కూడా వేసి బాగా ఉడకనివ్వాలి. మంచి సువాసనతో కుతకుత లాడుతూ కూర ఉడుకుతుంది.

దీనికి అవసరమైతే రెండు చిన్న టమాటాలను కూడా యాడ్ చేసుకోవచ్చు. కూర పూర్తిగా ఉడికేదాకా మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. అంతే ఎంతో రుచికరమైన మటన్ కీమా మెంతికూర కర్రీ రెడీ.. తర్వాత దీన్ని చక్కని సర్వింగ్ బౌల్‌లోకి తీసుకొని కొత్తిమీర, పుదీనా, ఉల్లిపాయ, నిమ్మ స్లైస్‌లతో అందంగా గార్నిష్ చేయండి. ఈ కూరను రైస్‌తోగానీ, చపాతీలతోగానీ చక్కగా ఆరగించవచ్చు. అన్నం, చపాతీ లాంటి వాటితో తింటే చాలా రుచిగా ఉంటుంది. ఈ విధంగా తయారు చేసిన మటన్ కీమాను ఎవరైనా ఎంతో ఇష్టంగా తింటారు.

నినాదం మార్కెట్

NINADAM MARKET

స్కామర్స్‌కు 'మెటా' చెక్..!

కొత్తగా మరో సెక్యూరిటీ ఫీచర్‌ని తెస్తున్న వాట్సాప్..!

వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. తాజాగా ఆండ్రా యిడ్ యూజర్ల కోసం కొత్తగా సరికొత్త సెక్యూరిటీ ఫీచర్‌ను తీసుకరాబోతున్నది. దాంతో యూజర్లకు మరింత భద్రత పెరగనున్నది. వాట్సాప్‌కు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది వినియోగిస్తున్నారు. వారిని ఆకట్టుకునేందుకు మెటా యాజమాన్యంలోని కంపెనీ ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్స్‌ని తీసుకువస్తుంది. అదే సమయంలోనూ భద్రతకు పెద్దపీట వేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా వాస్తవానికి మనకు తెలిసిన వారితో పాటు తెలియనివారి నుంచి సైతం సందే శాలు వస్తుంటాయి. అయితే, తెలియనివారి అకౌంట్స్‌ని బ్లాక్ చేసేలా వాట్సాప్ ఫీచర్‌ని తీసుకువస్తోంది. ఈ ఫీచర్ 'బ్లాక్ మెసేజెస్ ఫ్రమ్ అన్‌నౌన్ అకౌంట్స్' అనే ఆప్షన్‌తో రానున్నది. వాట్సాప్ ఈ కొత్త ఫీచర్‌ని ఆండ్రాయిడ్ వాట్సాప్ బీటా 2.24.20.16 వెర్షన్‌లో అందులోకి తెచ్చింది. త్వరలోనే వాట్సాప్ ఈ ఫీచర్‌ను మిగతా అన్ని వెర్షన్లలో అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఈ ఫీచర్ వాట్సాప్ సెట్టింగ్‌లో ఉన్న అడ్వాన్స్‌డ్ సెట్టింగ్ ట్యాబ్‌లో కనిపిస్తుంది. ఈ ఫీచర్‌ని ఎనేబుల్ చేయడానికి పక్కనే కనిపించే టోగుల్‌ని ఆన్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫీచర్ ఐపీ ప్రొటెక్షన్ ఫీచర్‌పై కనిపిస్తుంది. దీన్ని ఆన్ చేసుకున్న తర్వాత.. తెలియనివారి నుంచి వచ్చే మెసేజెస్ ఆటోమెటిక్‌గా బ్లాక్ అవుతాయి. ప్రస్తుతం బీటా యూజర్లు సైతం ఈ ఫీచర్‌ని వాడుకు నేందుకు అవకాశం ఉంది. మీరు బీటా యూజర్లు అయితే, మొదట సెట్టింగ్స్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత ప్రైవసీ బటన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం అడ్వాన్స్‌డ్ బటన్‌పై క్లిక్ చేయాలి. ఐపీ ప్రొటెక్షన్ ఫీచర్ ఆన్ చేస్తే తెలియని అకౌంట్స్‌ని నుంచి వచ్చే సందేశాలను బ్లాక్ చేసుకోవచ్చు. వాట్సాప్ స్పామ్, స్కామ్‌లకు అడ్డుకట్ట వేసేందుకు ఈ ఫీచర్‌ని తీసుకువస్తున్నది.

భారతీయ స్టాక్ మార్కెట్ల జైత్రయాత్ర..

మరోసారి ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి సూచీలు..!

భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీ తొలిసారిగా రికార్డు స్థాయికి చేరాయి. సెన్సెక్స్ 85వేల పాయింట్లకు చేరువ కాగా.. నిఫ్టీ 26వేల పాయింట్లకు చేరుకుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ సాధారణ స్థితికి చేరుకుందన్న వార్తలు స్టాక్ మార్కెట్లకు కొత్త ఊపునిచ్చింది. ఈ క్రమంలో ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరాయి. ఇటీవల అమెరికా ఫెడ్ రిజర్వ్ నాలుగేళ్ల తర్వాత వడ్డీ రేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. మళ్లీ నవంబర్ 7న ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరో 50 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో భారతీయ మార్కెట్లు వరుసగా గరిష్ఠాలకు చేరుతున్నాయి. సెన్సెక్స్ ఉదయం క్రితం సెషన్‌తో పోలిస్తే 84,651.15 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 84,607.38 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 84,980.53 పాయింట్ల గరిష్ఠానికి చేరుకున్నది. సెన్సెక్స్ ఈ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి. చివరకు 384.30 పాయిం ట్ల లాభంతో 84,928.61 వద్ద ముగిసింది. నిఫ్టీ 25,872.55 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత స్వల్పం గా తగ్గిన సూచీలు.. మధ్యాహ్నం వరకు మళ్లీ లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 25,847. 35 పాయింట్లు తగ్గిన నిఫ్టీ.. గరిష్ఠంగా 25,956 పాయింట్లకు చేరింది. చివరకు 148.10 పాయింట్ల లాభంతో 25,939.05 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,274 షేర్లు పురో గమించగా.. 1661 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో ఎంఅండ్‌ఎం, ఓఎన్‌జీసీ, బజాజ్ ఆటో, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హీరో మోటోకార్ప్ లాభపడ్డాయి. ఐషర్ మోటార్స్, దివీస్ ల్యాబ్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీం ద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్ నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 3శాతం కంటే ఎక్కువ పెరిగింది. రియల్టీ ఇండెక్స్ 2శాతానికి వృద్ధిని నమోదు చేసింది. ఆటో, ఇంధనం, ఎఫ్‌ఎంసీజీ, మెటల్, ఫార్మా, మీడియా 0.5 శాతం నుంచి ఒకశాతం పెరిగింది. అయితే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ 0.5శాతం పతనమైంది. బీఎస్‌ఈ, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.7శాతం చొప్పున పెరిగాయి.

దేవి శరన్నవరాత్రులు వాహనాలకు భారీగా డిమాండ్..!

ఈ ఏడాది దసరా శరన్నవరాత్రుల సీజన్‌లో వాహనాల విక్రయాలు భారీగా పెరగనున్నాయని కంపెనీలు అంచనా వేస్తున్నాయి. ఈ ఏడాది దేవీ శరన్నవరాత్రుల రోజుల్లో దాదాపు 4వేల వాహనాలు డెలివరీ కను న్నాయి. వీటి విలువ రూ.400 కోట్ల వరకు ఉంటుందని అంచనా. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది వాహనాల డెలివరీ భారీగా పెరగనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. గతేడాది ఈ కాలంలో 3400 వాహనాలు డెలివరీ అయ్యాయి. డీలర్ల నివేదిక ప్రకారం.. ఈ సారి 1800 ఫోర్ వీలర్స్, 2200 ద్విచక్ర వాహనాలు డెలివరీ అయ్యే అవకాశం ఉందని అంచనా. వాస్తవానికి హిందువులు దేవి శరన్నవ రాత్రులను శుభప్రదమైనవిగా భావిస్తారు. చాలామంది వాహనాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతుం టారు. ఇప్పటికే పలువురు వాహనాల కోసం అడ్వాన్స్ బుకింగ్ సైతం చేసుకుంటున్నారు. ఈ సారి నవరాత్రు లతో పాటు ధన్‌తేరస్, దీపావళితో సహా ఇతర పండుగల సీజన్‌లో భారీగా వ్యాపారం జరుగుతుందని అంచనా. లగ్జరీ వాహనాల బుకింగ్స్ సైతం పెద్ద ఎత్తున జరిగాయి. 50 లక్షలకుపైగా విలువైన 500 వాహనాలు బుక్ అయ్యాయి. గతేడాది ఇలాంటి వాహనాలు 361 మాత్రమే అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్‌తో రవాణా శాఖకు ఆదాయం సైతం పెరగనున్నది. మహీం ద్రా కంపెనీ జనరల్ మేనేజర్ సంతోఖ్ సింగ్ మాట్లా డుతూ.. ఈ ఏడాది వాహనాలు తొలి నుంచి ఎక్కువగానే విక్రయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో నవరాత్రుల్లోనూ భారీగానే అమ్మకాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఎక్కువ మంది కొత్త మోడల్స్‌కి ప్రాధాన్యం ఇస్తున్నారని టాటా మోటార్స్ వీరేంద్ర సింగ్ తెలిపారు. ఈ సారి హైబ్రిడ్ వాహనాల బుకింగ్‌లో భారీ పెరుగుదల కనిపిస్తుందని.. దీనికి కారణం 100శాతం పన్ను మినహాయింపేనని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 400 హైబ్రిడ్ వాహనాలు బుక్ అయ్యా యి. ఇందులో ఎలక్ట్రిక్ వాహనాలకు సైతం డిమాండ్ ఉంటుందని పేర్కొంటున్నారు. ఈవీ వాహనాల తయారీ లో కంపెనీలకు ఈ ఏడాది ఇబ్బంది లేదని.. సెమీకం డక్టర్ల లభ్యత పెరిగిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దాంతో వాహనాలు సకాలంలో డెలివరీ అయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. ఇక 2021లో 1,245 వాహ నాలు, 2022లో 1475, 2023లో 3400 వాహనాలు డెలివరీలు కాగా.. 2024లో 4వేల వాహనాలు డెలివరీలు అయ్యే అవకాశం ఉందని అంచనా.

బడ్జెట్ ధరకే శాంసంగ్ గెలాక్సీ ఎం55ఎస్ 5జీ..

దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్ దిగ్గజం శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ ఎం55ఎస్ 5జీ ఫోన్‌ను సోమవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. 50-మెగా పిక్సెల్ ట్రిపుల్ రేర్ కెమెరా, 50-మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరాతోపాటు స్నాప్ డ్రాగన్ 7 జెన్ 1 చిప్ సెట్ తో వస్తోంది. 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. డ్యుయల్ టెక్చర్ ఫినిష్ కోసం రేర్ ప్యానెల్ మీద ఫుషన్ డిజైన్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఎం55ఎస్ 5జీ ఫోన్ రూ.19, 999లకు లభిస్తుంది. అమెజాన్, శాంసంగ్ ఇండియా వెబ్ సైట్, సెలెక్టెడ్ ఆఫ్ లైన్ రిటైల్ స్టోర్లలో ఈ నెల 26 నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. రూ.2,000 బ్యాంక్ డిస్కౌంట్ లభిస్తుంది. కోరల్ గ్రీన్, థండర్ బ్లాక్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఎం55ఎస్ 5జీ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.7 అంగుళాల ఫుల్ హెచ్డీం ఎస్ అమోలెడ్ స్క్రీన్, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. స్నాప్ డ్రాగన్ 7 జెన్ 1 ఎస్వోసీ ప్రాసెసర్ పై పని చేస్తుంది. వర్చువల్ రామ్‌తో పాటు 16 జీబీ ర్యామ్, 256 జీబీ ఆన్ బోర్డ్ స్టోరేజీతో వస్తున్నది. శాంసంగ్ గెలాక్సీ ఎం55ఎస్ 5జీ ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 8-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ ఆల్ట్రావైడ్ యాంగిల్ లెన్స్, 2-మెగా పిక్సెల్ మాక్రో లెన్స్ కెమెరాతోపాటు సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటా యి. ఒకేసారి బ్యాక్, ఫ్రంట్ కెమెరాలతో ఫోటోలు, వీడియోల రికార్డింగ్ చేయొచ్చు. 45వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. శాంసంగ్ నాక్స్ వాల్ట్ సెక్యూరిటీ, ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ కలిగి ఉంటది.

బోగె రాజారాం సంతాప సభను విజయవంతం చేయాలి

మంథని టౌన్ సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్) :
మంథనిలో ఈనెల 25న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భోగె రాజారాం వర్ధంతి సభను విజయవంతం చేయాలని సోమవారం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ,చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకుడు జేబీ రాజు ,రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ ఐలయ్య ,తెలంగాణ పరిశ్రమల శాఖ డైరెక్టర్ వెంకయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. అధిక సంఖ్యలో హాజరై సంతాప సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క రవి, డివిజన్ అధ్యక్షుడు రామగిరి కుమార్ ,మండల అధ్యక్షుడు జంజర్ల శ్రీనివాస్, మండల కార్యదర్శి కన్నూరి రవి, నాయకులు నూకల బానయ్య, సింగారపు కిష్టయ్య , తిరుపతి, రాజనర్సు పాల్గొన్నారు.

ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్‌ను నియమించాలంటూ వినతి

-బిఆర్ఎస్ మైనార్టీ పట్టణాధ్యక్షుడు రఫీక్

సుల్తానాబాద్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):

ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ నునియమించా లంటూ అదన పు కలెక్టర్ అరుణశ్రీ కి బి ఆర్ ఎ స్ మైనార్టీ పట్టణాధ్యక్షుడు రఫీక్ వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు సుల్తానాబాద్ మున్సి పాలిటీలోని మున్సిపల్ కార్యాలయంలో కమిష నర్ లేక ప్రజలు ఇబందులు పడుతున్నారని పే ర్కొన్నారు. అలాగే జనన మరణ ధ్రువీకరణ, వి తంతు పింఛన్లు,200 యూనిట్ ఉచిత కరెంటు పథకాలు తదితర సర్టిఫికెట్లు కమిషనర్ లేని కా రణంగా, ప్రజల ఇబందులు దృష్టిలో పెట్టుకొని వెంటనే ఇంచార్జి కమిషనర్ ని నియమించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ కి బి ఆర్ ఎస్ మైనారిటీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ వి నతి పత్రం సమర్పించారు.

ప్రతిభకు ప్రోత్సాహంగా 'కళా ఉత్సవ్'

-డీఈవో జనార్దన్ రావు

పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 23(నినాదం):
విద్యార్థుల్లో దాగి ఉన్న కళలను వెలికితీయడంతో పాటు ప్రోత్సహించేందుకు 'కళా ఉత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి డీఈవో జనార్దన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్సీఈఆర్టీ ఢిల్లీ వసమగ్రశిక్ష అభియాన్ తెలంగాణ తో కలిసి కళా ఉత్సవ్ అనే వేదికను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 2024 -25 విద్యా సంవత్సరానికి జిల్లా విద్యాశాఖ తరుపున పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.9వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో చదివే విద్యార్థులు పాల్గొనేందుకు అవకాశం కల్పించామన్నారు. మండల,జిల్లా, రాష్ట్ర,జాతీయ'స్థాయి పోటీలుంటాయని తెలిపారు. స్వర సంగీతం (గానం) వాయిద్య సంగీతం, నృత్యం,.థియేటర్(నాటకం)దృశ్యకళ, సాంప్రదాయక కథ చెప్పడం వంటి అంశాలపై ప్రధాన పోటీలు ఉంటాయని తెలిపారు. ఉప అంశాలుగా జానపద, క్లాసికల్ నృత్యాలు,కర్ణాటక, హిందుస్తానీ సంగీతం, జానపదం, చిత్రలేఖనం, శిల్పకళ, నాటకం, సాంప్రదాయ కథలు ప్రదర్శించవచ్చని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఈనెల 25 26 తేదీల్లో, జిల్లా స్థాయిలో 27, 28 తేదీల్లో, అక్టోబర్ నెలలో రాష్ట్రస్థాయి, నవంబర్ లో జాతీయ స్థాయి పోటీలుంటాయని తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, కళాశాల స్థాయిలో ప్రిన్సిపాల్ విద్యార్థులను ప్రోత్సహించి పోటీలలో పాల్గొనేలా చూడాలని కోరారు.

శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యం

-సిడిపిఓ కవిత

సుల్తానాబాద్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
పోషణ మాసంలో భాగంగా శిశు సంపూర్ణ ఆరో గ్యమే రక్షణే లక్ష్యమని పెద్దపల్లి సిడిపిఓ కవిత పిల్లల తల్లిలకు పిలుపునిచ్చారు.సోమవారం మండలం తొగ్రాయి గ్రామంలో 1,2 అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం లో భాగంగా మాసోత్స వాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిడిఓ కవిత,డాక్టర్ సంతోష్ హాజరై నారు.ఈ సందర్భంగా పిల్లలను బరువు,ఎత్తు లను పరీక్షించారు.ఈ సందర్భంగా సిపిడివో మా ట్లాడుతూ పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం ఏటా పోషణ మాసం కార్యక్ర మాలు నిర్వహిస్తుందని అన్నారు.పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.పెరుగుతు న్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే సం పూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ఈ కార్య క్రమంలో వెంకట్ రెడ్డి,సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడి టీచర్ లు జ్యోతిరాణి,అనిత,వని త,ఆశాలు రాజే శ్వరి,స్వప్న పంచాయతీ కార్య దర్శి హేమలతతో పాటు తల్లులు పాల్గొ న్నారు.

పెద్దపల్లిలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

- 13 తులాల బంగారు ఆభరణాలు అపహరణ
- సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసీపీ కృష్ణ

పెద్దపల్లి సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దొంగల బెడద పెరుగుతోంది. లక్ష్మీ నగర్ లోని ఎర్రోజు వేణుగోపాల్ (సీనియర్ పాత్రికేయుడు) ఇంట్లో ఆదివారం గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆదివారం ఉదయం వేణుగోపాల్ కుటుంబ సభ్యులతో కలిసి మందమర్రిలోని బంధువుల ఫంక్షన్ కు హాజరయ్యేందుకు వెళ్లాడు. కాగా రాత్రివేళ దొంగలు వేణుగోపాల్ ఇంటి గొళ్లెం పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. బీరువాలోని 13 తులాల బంగారు ఆభరణాలు, ఐదున్నర తులాల వెండిని అపహరించుకుపోయారు. తన కూతురి వివాహం కోసం ఆభరణాలు చేయించి ఇంట్లో ఉంచినట్లు వేణుగోపాల్ తెలిపారు. దాదాపు రూ.13 లక్షల విలువైన బంగారం దొంగలు ఎత్తుకెళ్లడంతో వేణుగోపాల్ కుటుంబం కన్నీటి పర్యంతమవుతోంది. చోరీ గురించి వేణుగోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని పెద్దపల్లి ఏసిపి కృష్ణ, లక్ష్మణరావు సందర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్లూస్టీం రంగంలోకి దిగి వేలిముద్రలు సేకరించారు. ఇదిలా ఉంటే చోరీ గురించి పోలీసులకు సమాచారం అందినా ఆలస్యంగా రావడం కోసం మెరుపు.

కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

- సింగరేణి ఐక్యవేదిక సంఘాల నాయకుల డిమాండ్

బెల్లంపల్లి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా 29కార్మిక చట్టాలను 4కోడ్ లుగా విభజించి కార్మికుల శ్రమను దోపిడీ చేస్తు,దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాంటా చౌరస్తా వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నాయకులు లేబర్ కోడ్ పత్రాలను సోమవారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేంద్రం ప్రవేశపెట్టిన 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,అదేవిధంగా బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా తెలంగాణలోని బొగ్గు బ్లాకులను బేషరతుగా సింగరేణి సంస్థకే కేటాయించాలని లేనిపక్షంలో ఐక్యవేదిక ఆధీనంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.దేశ ప్రజల అభ్యున్నతికి,జాతి ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన పరిశ్రమలను ప్రైవేటీకరించడానికి కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న చట్టాలు అడ్డు తొలగించుకోవడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా కుదించి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక వర్గాన్ని ఆదానీ,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థల కాళ్ళ కింద బానిసలుగా చేయడానికి పన్నుతున్న కుట్రలను కార్మిక లోకం తిప్పికొడుతుందని అన్నారు.ఉద్యోగ భద్రత,సమ్మే హక్కు లాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా హరించి వేయడం ద్వారా తన ప్రైవేటీకరణ విధానాలు అమలు చేయాలని చూస్తుందని,కార్మిక వర్గాన్ని తమ ఇష్టం ఉన్నన్ని రోజులు పని చేయించుకొని తమకు అవసరం లేదని గెంటివేసేటటువంటి నల్ల చట్టాలను పొందుపరిచి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అచ్చేదిన్ సబ్కా సాత్,సభ్కా వికాస్ లాంటి దేశభక్తి మాటలు వల్లిస్తు ఆచరణలో మాత్రం కార్పొరేట్లకు సేవ చేస్తుందని,దేశవ్యాప్తంగా అనేకసార్లు సమ్మెలు జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వెనక్కు తగ్గినట్లు నటిస్తు లేబర్ కోడ్ ల అమలును ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించిందని ఆరోపించారు.ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు జరపడానికి పూనుకుదని,సమైక్య విధానానికి తూట్లు పొడుస్తు రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చేస్తు తన నిరంకుశ చట్టాలు,లేబర్ కోడ్ లు ప్రైవేటీకరణ విధానాలను అమలు జరిపేలా ఒత్తిడి చేస్తు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల విచ్ఛిన్నానికి పాల్పడుతుందని అన్నారు.ఈ విధానాలను వ్యతిరేకిస్తు దేశవ్యాప్తంగా అనేక ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికి నిసిగ్గుగా కేంద్రప్రభుత్వం ఈ చట్టాల అమలుకు పూనుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలకు చరమగీతం పాడనట్లయితే కార్మిక లోకం ప్రశ్న మరే పరిస్థితిలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి చాంద్ పాషా,హెచ్ ఎం ఎస్ నాయకులు ఎండి గౌస్,టి ఎస్ యు ఎస్ రాష్ట్ర నాయకులు నీరటి రాజన్న,ఎస్ జి కె ఎస్ కన్వీనర్ అంబాల మహేందర్,టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి మణిరాం సింగ్,నాయకులు శంకర్,పోచమల్లు,గోకర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

షీ టీంతో మహిళలకు భద్రత

- షీ టీం ఇంచార్జ్ ఏఎస్ఐ మల్లన్న
- శ్రీవాణి కళాశాలలో షి టీం అవగాహన సదస్సు

సుల్తానాబాద్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
మహిళలకు భద్రత కల్పించడమే షీ టీం లక్ష్య మని షీ టీం ఇంచార్జ్ ఏఎస్ఐ మల్లన్న విద్యార్థు లకు తెలిపారు.సోమవారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళాశాల లో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు రామ గుండం సిపి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్చార్జి ఏ ఎస్ ఐ మల్ల న్న మాట్లాడుతూ మహిళల భద్రత,ఆన్లైన్ మో సాలపై, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. అలాగే మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాం డ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జ రుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303 9 23700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపా లని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యం గా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అ లాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మో సాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మో సాలకుగురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారంఇవ్వాలని,అలాగే మహిళ లకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపు లకు గురైతే వెంటనే100 కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం పాల్గొన్నారు.

జిపిఎఫ్ ఖాతా కేటాయించాలని జడ్పి సీఈవోకు వినతి

జగిత్యాల, సెప్టెంబర్23 (నినాదం న్యూస్):
డిఎస్సి 2002 రాసి 2008,2009 లో విధుల్లో చేరిన హిందీ పండిట్లకు జీపిఎఫ్ ఖాతా నెంబర్ కేటాయించాలని జిల్లా పరిషత్ సీఈవో గౌతమ్ రెడ్డి కి పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినపెల్లి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి సోమవారం వినతి పత్రం సమర్పించారు.హిందీ పండిట్లుకు 2002 నుంచి సర్వీస్ వర్తింప చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని,వీరంతా పాత పెన్షన్ పరిధిలోకి వస్తారని వివరించారు. హిందీ పండిట్లకు జీపిఎఫ్ ఖాతా నెంబర్ మంజూరు చేయాలని జడ్పి సీఈవో ను కోరారు. ఉత్తర్వులు పరిశీలించి, జీపిఎఫ్ ఖాతా నెంబర్ కేటాయిస్తామని సీఈవో హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పి ఆర్ టి యు నూతన కార్యవర్గన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడిపెల్లి అధ్యక్షులు బొంగోని మల్లేష్ గౌడ్, రాయికల్ ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

మంథని సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంథని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,నూకల బానయ్య,జనగామ నర్సింగరావు, మంథని సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నీతివంతన పాలన అందించారు కాబట్టే గత ఐదు సార్లు మంథని నుండి శాసనసభకు ప్రజలు ఎన్నుకోవడం జరిగిందన్నారు. అక్రమ వసూళ్లు చేస్తున్న ఎంతటి వ్యక్తినైనా చట్టం శిక్షిస్తుందని ఇనుముల సతీష్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాదన్న సంగతి గుర్తు ఎరగాలని అన్నారు.ఇటీవల మీరు ఆరోపణలు చేసినటువంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీకి ఆయన వసూళ్ల దందాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఇనుముల సతీష్ వ్యవహారం గురించి పార్టీ పెద్దలకు లేఖ రాయడం జరిగిందనీ ఏ చర్య తీసుకోవాలనేది పార్టీ త్వరలోనే నిర్ణయిస్తుందన్నారు. మంథని మధుకర్ హత్య కేసులో మీరు ఎందుకు ఆనాడు స్పందించలేదు. ఆనాడు చట్టం పని చట్టం చేసుకుంటూ పోతుందని అన్నారు కదా అని వారు గుర్తు చేశారు. వామన్ రావు దంపతుల హత్య కేసులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొన్న పుట్ట మధును పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలపాలని ప్రశ్నించారు.ఈ ప్రాంతంలో అనేక హత్యలకు అక్రమ వసూళ్లు కు పాల్పడింది బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట మధు, వ అనుచరులె అని అన్నారు.ఈ కార్యక్రమంలో పొలు శివ,కుడుదుల వెంకన్న,ఎరుకల ప్రవీణ్,సాధుల శ్రీకాంత్, అజీమ్ ఖాన్,రాం రాజశేఖర్,ఎరుకల మధు, పెంద్రి ప్రభాకర్ రెడ్డి, రోడ్డా రాజేశ్వర్,తల్లపల్లి సత్యనారాయణ,జనగామ సదవళి,నరెడ్ల ఓదెలు,ఎరుకల సురేష్,మిట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా బాల సంతోష్

బెల్లంపల్లి సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులుగా బాల సంతోష్ నియామకం అయినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు.గతంలో ఆయన బెల్లంపల్లి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా,మూడు జిల్లాల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా సేవలందించారు.అదేవిధంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యా ర్థుల సంఘంలో ఎంతో చురుకుగా పనిచేస్తు సరస్వతి శిశు మందిర్ పాఠశాలల అభ్యున్నతికి,విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా ఎంపికైన సందర్భంగా జిల్లా ఆర్యవైశ్యులు ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయనకు వాసవి మాత ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పించండి

- డాక్టర్ బండారి రాజ్‌కుమార్

సుల్తానాబాద్, సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
కరీంనగర్ ,నిజామాబాద్,ఆదిలాబాద్ ,మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నా నని తనకు అవకాశం కల్పించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఈసీ మెంబర్,వైద్యరం గంలో అపార అనుభవం గల డాక్టర్ బండారి రా జకుమార్ అన్నారు.సోమవారం పట్టణంలోని ప్ర భుత్వ జూనియర్ కళాశాల,శ్రీ వాణి డిగ్రీ కళాశా ల లెక్చరర్లతో,మున్సిఫ్ కోర్టు న్యాయవాదులను కలిసి సమావేశం నిర్వహించి గ్రాడ్యుయేట్ ఎమ్మె ల్సీ ఎన్రోల్మెంట్ ప్రక్రియ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 5 లక్షల ఎన్రోల్మెంట్ అయ్యేవిధంగా తెలంగాణ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ పనిచేస్తుందని, తనకు అవకాశం కల్పిస్తే ఉద్యోగ,నిరుద్యోగ స మస్యలపై శాసనమండలిలో పోరాడుతానని అన్నారు.అనంతరం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే ,బీసీ ముద్దుబిడ్డ బిరుదు రాజమల్లు ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి స్వర్గీయ బిరుదు రాజమల్లు భార్య సుశీల,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సమత రాధాకృష్ణ,కుటుంబ స భ్యులను పరామర్శించారు.

కుమ్మరికుంట చెరువు భూమిపై సంయుక్త సర్వే

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 23 నినాదం న్యూస్ :
జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల కుమ్మరికుంట చెరువు భూమిపై సంబంధిత శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో ఎడతెరపి లేకుండా కురిసే వర్షాలతో చెరువులోకి వరదనీరు చేరి సమీపంలోని వివిధ వార్డులలోకి ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నీటి పారుదల, రెవెన్యూ శాఖల సమన్వయంతో సంయుక్త సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. జోన్ పరిధిని విచారించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ఆసిఫాబాద్ సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం రోజున కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బ్లాక్ డే సందర్భంగా ఏ ఐ టి యు సీ ఆధ్వర్యంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి నారు . ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టీ దివాకర్ మాట్లాడుతూ గత దశాబ్ది కాలం నుంచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను సవరణల పేరుతో కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ ల ను తయారు చేశారని అన్నారు కార్మిక వ్యతిరేకంగా ఉన్నటువంటి ఈ నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,బొగ్గు బ్లాక్ లను వేలం వేయడాన్ని ఆపివేసి, సింగరేణికి కేటాయించాలని,అంగనివాడి, ఆశ,మద్యాహ్నం భోజనం, ఐ కె పి,వీ ఏ ఓ లు,ఎన్ హెచ్ ఎం,లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,కార్మిక చట్టాలను అమలు చేయాలని అన్నారు ,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటీకరణ వెంటనే ఆపివేయాలని అన్నారు. కార్పొరేట్లకు నరేంద్ర మోడీ ఊడిగం చేస్తున్నారని, దేశంలో 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని బిజెపి చూస్తుందని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులందరికీ హయ్యర్ పెన్షన్ సౌకర్యం కనిపించాలని,ఓపిఎస్ ను అమలు చేయాలని అన్నారు. హమాలీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేశారు, రైల్వేలకు ఇస్తున్నట్టు ఆర్టీసీ కి కూడా డీజిల్ ని 4% కేంద్ర ప్రభుత్వం సప్లై చేయాలని, కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను చిన్నచూపు చూడొద్దని అన్నారు..ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, చిరంజీవి,నాయకులు శ్రీనివాస్, మధుసూదన్, బాలు,షెఫీ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

25న జాబ్ మేళా

-జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంఎల నుండి సాయంత్రం 4 గంఎల వరకు మంచిర్యాల పట్టణంలోని పోలీస్టేషన్ సమీపంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి ఉప కార్యాలయం (డ్వాక్రా భవనం) నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్లోని ప్రముఖ కంపెనీల ఏజెన్సీలు/సంస్థల ద్వారా అర్హత గల ప్రతి అభ్యర్థికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందని తెలిపారు. విప్రో, ఆక్సిస్ బ్యాంక్, టెక్ మహీంద్ర, మెడి ప్లస్, ముత్తూట్ ఫినాన్స్, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్, జీనియస్ కన్సల్టెన్సీ, 3జి హెచ్.ఆర్. రిక్రూటర్, ఎన్.ఎ.సి. సంస్థల ద్వారా హైదరాబాద్లో, వి.ఎల్.ఆర్. ఫెర్టిలైజర్, మన ఇల్లు ఆన్లైన్ సంస్థల ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అ భ్యర్థులు తమ రెస్యూమ్ /బయోడేటా, పాస్పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డుతో పాటు విద్యార్హత ధృవపత్రాల నకలు ప్రతులతో సకాలంలో హాజరై జాబ్ మేళా ద్వారా కల్పిస్తున్న ఉద్యోగవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు

- సేంద్రియ ఎరువులు తయారీ కాని వైనం
- షెడ్లలో సిబ్బంది, సౌకర్యాల కొరత
- చోద్యం చూస్తున్న అధికారులు

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి,సెప్టెంబర్, 23 (నినాదం న్యూస్): గ్రామాలు ప్రగతి పథంలో నడవాలనే ఆకాంక్షతో గ్రామాల్లో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు ఆశించిన లక్ష్యాన్ని సాధించడం లేదు. గత ప్రభుత్వం గ్రామాల్లో రహదారుల పక్కన వేస్తున్న చెత్తను తొలగించి ఒక చోట డంపు చేయాలనే ఉద్దేశంతో సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించింది. గ్రామ వీధుల్లో, ఇళ్లల్లో చెత్తను తీసుకొని సెక్రిగేషన్ షెడ్లకు తరలిస్తున్నారు. కానీ తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రీయ ఎరువులను తయారు చేయాలనే లక్ష్యం నెరవేరడం లేదు. తడి పొడి చెత్తను వేరు చేసి సదరు షెడ్లలో సేంద్రియ ఎరువుల తయారు చేయాలని నిర్ణయించగా పరిస్థితులు అనుకూలించకపోవడంతో అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 241 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్కొక్క షెడ్డుకు ప్రభుత్వము 2.50 లక్షలు మంజూరు చేసింది. యుద్ధ ప్రాతిపదికపై అప్పటి సర్పంచులు, అధికారులు నిర్మించారు. గ్రామ వెలుపల ఈ షెడ్లను నిర్మించారు. కానీ అధికారులు షెడ్లు ఉపయోగించుకోకపోవడంతో పలుచోట్ల నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల సెగ్రిగెషన్ షెడ్ల రేకులు వీచిన గాలి, దుమారం కు అమాంతం లేచిపోయి దర్శనమిస్తున్నాయి. కానీ అటువైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ప్రభుత్వం ఎన్నో లక్షల కోట్లు వెచ్చించి సెగ్రిగేషన్ షెడ్లను నిర్మిస్తే అధికారుల నిర్లక్ష్యం మూలంగా అవి ఏమాత్రం ఆశించిన ఫలితాన్ని సాధించలేకపో యాయి. సేంద్రియ ఎరువులను తయారు చేసేందుకు కావలసిన సిబ్బంది, వర్కర్స్ లేకపోవడంతో అనుకున్న లక్ష్యము సాధించ లేకపోతున్నారు. జనాభాకు అనుగుణంగా గ్రామపంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్ ను నియమించారు. ఒక్కొక్కరికి నెలకు రూ.8200 వేతనము చెల్లిస్తున్నారు. ఇవి కూడా నెలల తరబడి బకాయి పెండింగ్ పడడంతో సిబ్బంది ఉత్సాహంగా పనిచేయడం లేదు. ఒక్కొక్క గ్రామ పంచాయతీలో నలుగురు ఐదుగురికి మించి సిబ్బంది లేరు. ఉన్నవారు గ్రామంలో అన్ని రకాల పనులు నిర్వహించాలంటే భారం అవుతుంది. వర్కర్ల సంఖ్యను పెంచడంలో ప్రభుత్వము, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. వర్కర్స్ గ్రామపంచాయతీ పాలకవర్గం వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. వర్కర్స్ పెంచుకున్న కొద్ది వేతనాలు ఇవ్వలేమని పాలకవర్గాలు పట్టించుకోలేదు. ప్రస్తుతము అధికారులు నిధులు లేక వారు గ్రామాల్లో పనులు చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కొత్తగా మల్టీపర్సస్ వర్కర్స్ ను నియమించుకుంటే వేతనాలు ఎక్కడి నుంచి తేవాలని వారు వెనకంజ వేస్తున్నారు. జనాభాకు అనుగుణంగా వర్కర్స్ పెరిగితే సెగ్రిగేషన్ షెడ్లలో సేంద్రియ ఎరువులను తయారు చేసే అవకాశం ఉంది సిబ్బంది కొరత కారణంగా నిత్యము ట్రాక్టర్ల పై చెత్తను సెగ్రిగేషన్ షెడ్లకు తరలించలేకపోతు న్నారు. కొందరు ఇళ్లలోనే చెత్తను ఉంచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నేటికీ రహదారుల పక్కన చెత్త కుప్పలు దర్శనమిస్తున్న సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉండగా సిగ్రిగేషన్ షెడ్లలో సరైన సౌకర్యాలు కల్పించలేదు. ఎరువుల తయారీకి అనుకూలంగా షెడ్లు లేవని విమర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడిందని విమర్శలు వస్తున్నాయి. సేంద్రియ ఎరువులు ఎందుకు తయారు చేయడం లేదని అధికారులు ప్రశ్నించకపోవడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. గ్రామపంచాయతీ వర్కర్స్ నిత్యము ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను వేరువేరుగా తీసుకొని సెక్రిగేషన్ షెడ్లకు తరలించి వేరు చేసి సేంద్రియ ఎరువులను తయారు చేయాల్సి ఉంటుంది. షెడ్లలో ఉన్న బ్లాక్ లో వేరు చేయాల్సి ఉంది. రోజుల తరబడి చెత్తను అందులో మగ్గించితే ఎరువుగా మారుతుంది. ఎరువులు రైతులకు అమ్మి ఆదాయం పొందవచ్చు. గ్రామపంచాయతీకి కూడా ఆదాయం వస్తుంది. వచ్చిన ఆదాయంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టవచ్చు. తడి పొడి చేత్త వేరుచేసి సేంద్రియ ఎరువులను తయారు చేయకపోవడంతో గ్రామపంచాయతీలకు వచ్చే ఆదాయ వనరులు తగ్గుతున్నాయి. గ్రామపంచాయతీలకు ఆదాయ వనరులు తక్కువగా ఉండటంతో సెగ్రిగేషన్ షెడ్లలో సేంద్రియ ఎరువులను తయారు చేసుకుంటే ప్రయోజనం కలుగుతుంది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో సేంద్రియ ఎరువుల తయారీ ఇబ్బందిగానే మారింది. అధికారులు కూడా ఈ విషయంలో ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. సౌకర్యాలు లేకపోవడంతో సేంద్రియ ఎరువుల తయారీకి సంబంధించి ప్రభుత్వ లక్ష్యం అమలు కావడం లేదు.

గ్రామీణ ప్రాంతాల్లో సేంద్రీయ ఎరువులకు మంచి డిమాండ్ ఉంది. తయారు చేసేం దుకు ఎవరు ఆసక్తి చూపకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో చెత్తను ఇంటింటికి వెళ్లి తీసుకెళ్లేందుకు ఒక్కొక్క గ్రామ పంచాయతీకి ట్రాక్టర్లు కూడా ఇచ్చారు. సిబ్బంది ట్రాక్టర్లను గ్రామంలో తిప్పుతూ చెత్తను కలెక్ట్ చేసుకుని సెగ్రిగేషన్ షేడ్లకు తరలించాలి. గొప్ప ఆశయంతో ఆయా గ్రామాలకు ఆదాయ వనరులు సమకూర్చేందుకు షెడ్లను నిర్మించగా క్షేత్రస్థాయిలో అమలు జరగకపోవడంతో అధికారులు కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. నిరుపయోగంగా ఉన్న సెగ్రిగేషన్ షెడ్లు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విశ్రాంత సిఐ రాజమౌళిగౌడ్‌కు సన్మానం

గోదావరిఖని టౌన్ సెప్టెంబరు23 (నినాదం): విశ్రాంత సిఐ రాజమౌళి గౌడ్ ను గోదావరిఖనికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ ఒకీనావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆలిండియా వైస్ ప్రెసిడెంట్ మొండయ్య ఘనంగా సన్మానించారు. ఇటీవల విశ్రాంత పోలీసు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక గాంధీనగర్‌లోగల పోలీసు అతిథిగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సిఐని కలిసి శాలువాతో సన్మానించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో పిసి నుండి ఇన్స్పెక్టర్ వరకు రాజమౌళి అందించిన ఉన్నత సేవల్ని ఈ సందర్భంగా మొండయ్య గుర్తుచేసుకున్నారు. నాటి అసాంఘీక శక్తులకు మొరటుగా, ప్రస్తుత ఫ్రెండ్లీ పోలీసింగుకు రోల్ మోడల్‌గా నిలిచారని రాజమౌళి సేవల్ని అతిథులు కొనియాడారు. విశ్రాంత పోలీసు సంఘం నాయకునిగా ఆయన చేపట్టబోయే ప్రతీ కార్యక్రమం విజయవంతం కావాలని మొండయ్య ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిఎస్పీ వెంకటరమణ, జర్నలిస్టు మోహన్, సింగరేణి మైనింగ్ సర్దార్ పెంచాల తిరుపతి, గంగపుత్ర సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు పారుపెల్లి రాజు తదితరులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తాం

కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల

కాగజ్ నగర్ సెప్టెంబర్ 23(నినాదం న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అన్నారు. సోమవారం కాగజ్ నగర్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 66 దరఖాస్తులు అందాయని, వీటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

పరిశీలించి... పరిష్కరిస్తామని హామీ : 'ప్రజావాణి'కి 27 దరఖాస్తులు

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబరు23(నినాదం): పెద్దపల్లి కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి పదుల సంఖ్యలో వచ్చిన ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వినతుల సమర్పించారు. పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష, అరుణశ్రీ వినతులు స్వీకరించి తగు చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రజావాణి కార్యక్రమానికి 27 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తమకు గృహ జ్యోతి పథకం వర్తింపజేయాలని ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన బుచ్చమ్మ కోరారు. 200 యూనిట్ల లోపే విద్యుత్తు వాడుకుంటున్నామని తెలిపారు. రామగుండం కృష్ణానగర్‌లో ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గల్లీలో 30 అడుగుల రోడ్డును ఓ వ్యక్తి ఆక్రమించి అక్రమ నిర్మాణం చేశారని, దీని వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తన ఇంటిని దౌర్జన్యంగా కూలగొట్టి ఆక్రమించుకో వడానికి తనను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన ఎం.మల్లా రెడ్డి కోరారు. తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని పెద్దపల్లి మండలం హనుమంతునిపేటకు చెందిన లలిత కోరారు.

ఎస్సీ కార్పొరేషన్ కింద సబ్సిడీపై ఆటో మంజూరు చేయాలని సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన ఉపేందర్ కోరారు.

ఆస్కార్‌కు లాపతా లేడీస్ ఎంపిక

బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ మాజీ సతీమణి కిరణ్‌రావు దర్శకత్వంలో వచ్చిన 'లాపతా లేడీస్' అరుదైన ఘనత సాధించింది. 2025 ఆస్కార్‌కు మనదేశం నుంచి ఎంపికైంది. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ విషయాన్ని అధికారికంగా తెలిపింది. స్పర్శ్ శ్రీవాత్సవ, నితాన్షి గోయెల్, ప్రతిభ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మన దేశం తరఫున ఈ సినిమా ఆస్కార్‌కు కచ్చితంగా ఎంపికవుతుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కిరణ్‌రావు ధీమా వ్యక్తంచేశారు. '2025లో ఆస్కార్ అవార్డుల్లో భారత్ తరఫున అధికారిక ప్రవేశానికి 'లాపతా లేడీస్' అర్హత సాధిస్తుందని నాకు పూర్తి నమ్మకముంది. ఈ సినిమా ఆస్కార్ వేదికపై మన దేశానికి ప్రాతినిధ్యం వహించాలనేది నాతో పాటు మా యూనిట్ అందరి కోరిక' అని కిరణ్‌రావు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 2001 కాలపు చిత్రకథ ఇది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు నవ వధువులు రైలు ప్రయాణంలో అనుకోకుండా తారుమారైన సంఘటన ఇతివృత్తంగా 'లాపతా లేడీస్'ని తెరకెక్కించారు. ప్రముఖ నటుడు ఆమిర్ ఖాన్ నిర్మించారు. ప్రతిష్టాత్మక టోరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టీఐఎఫ్ఎఫ్) వేదుకలో గతేడాది ఈ చిత్రాన్ని ప్రదర్శించడం విశేషం. సుప్రీంకోర్టు 75 ఏళ్ల వేడుకలో భాగంగా.. అడ్మినిస్ట్రేటివ్ భవనంలోని సి- బ్లాక్‌లో గల ఆడిటోరియంలో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. అలాగే 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్ ' అవార్డుల్లోనూ లాపతా లేడీస్ క్రిటిక్స్ ఛాయిస్ విభాగంలో బెస్ట్ ఫిల్మ్‌గా నిలిచింది.

కన్నప్ప నుంచి మారెమ్మ పోస్టర్ విడుదల

మంచు ఫ్యామిలీ అభిమానులు ఎదురుచూస్తున్న సోమవారం రానే వచ్చింది. ఈ రోజు కన్నప్ప చిత్రం నుంచి మరో నూతన అప్డేట్ వచ్చింది. ఇప్పటికే గడిచిన రెండు నెలలుగా ప్రతి సోమవారం కన్నప్ప సినిమాలో నటించిన నటీనటులను రివీల్ చేస్తూ వాళ్ల పాత్రలను పరిచయం చేస్తు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే అక్షయ్ కుమార్, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, టిక్కి పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లు రిలీజ్ చేశారు. తాజాగా ఈ కన్నప్ప సినిమాలో నటిస్తున్న మరో సీనియర్ నటి ఐశ్వర్య ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. అంతేకాదు ఆమె నటించిన మారెమ్మ పాత్రను, చేసే పనిని రివీల్ చేశారు. అడవిని పీడించే ఆరాచకం.. మారెమ్మ.. కుతంత్రమే తన మంత్రం అంటూ ట్యాగ్ లైన్ తగిలించారు. ఈ లుక్‌లో ఐశ్వర్య చాలా భయంకరంగా, క్రూరంగా ఉంది. ఇప్పుడు ఈ పోస్టర్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మంచు విష్ణు కలల సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు మహా భారతం సీరియల్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

దేవర ప్రీ రిలీజ్ రద్దు.. పుష్ప మేకర్స్ జాగ్రత్తలు

దేవర'సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ క్యాన్సల్ అవ్వడంతో అభిమానులు చేసిన రచ్చ చేయడంతో..అలాంటి పరిస్థితి రాకుండా పుష్పయూనిట్ తగిన జాగ్రత్తలు తీసుకోనుందని ఆ సినిమా ప్రొడ్యూసర్ వై. రవి శంకర్ తెలిపారు. ఇటీవల రిలీజై సూపర్ హిట్ అందుకున్న మత్తు వదలరా-2 సినిమా సక్సెస్ మీట్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఈ ఘటన బాధని కలిగించిందని నేను కూడా ఈ ఈవెంట్‌కి హాజరు కావాల్సిందని తెలిపారు. పుష్ప ప్రీ రిలీజ్ ని ఔట్ డోర్ ఈవెంట్‌గానే ప్లాన్ చేస్తామని చెప్పారు. అభిమానులని దృష్టిలో ఉంచుకొనే తగిన ఏర్పాట్లు పకడ్బందీగా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. అలాగే దేవర టికెట్ ప్రైజ్ హైక్ విషయంలో ఏపీ ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీరుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా పుష్ప టికెట్స్ విషయంలోనూ సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు పుష్ప పై వస్తున్నా అనవసర రూమర్స్‌కి మీడియా ఆజ్యం పోయకుండా సహకరించాలని కోరారు. మొదటి పార్ట్ పుష్పతో దేశ వ్యాప్తంగా కల్ట్ ఫాలోయింగ్ సాధించిన ఈ సినిమా రెండవ పార్ట్ పుష్ప (ఖబీబరూజీ 2)డిసెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడదల కానుంది. ఇప్పటికే రిలీజైన రెండు సాంగ్స్ ఆడియెన్స్‌లో బజ్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయ్యాయి.

హరిహరవీరమల్లుపై కీలక అప్‌డేట్

మార్చి 28న విడుదల కానున్నట్లు ప్రకటన

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపుదశకు చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 'హరిహర వీరమల్లు' రిలీజ్ డేట్‌ను చిత్రబృందం తాజాగా ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా దీనిని విడుదల చేయనున్నట్లు తెలిపింది. 'అన్‌స్టాపబుల్ ఫోర్స్, అన్‌బ్రేకబుల్ స్పిరిట్ మార్చి 28న విడుదల కానుంది' అని పేర్కొంది. దీనిపై పవన్ అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో ఈ సినిమా చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. తన సన్నివేశాలను పూర్తి చేసేందుకు తాజాగా ఆయన అంగీకరించారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం 7 గంటలకు విజయవాడలో సిద్ధం చేసిన భారీ సెట్‌లో షూట్ మొదలైంది. ఈ విషయాన్నీ చిత్రనిర్మాణ సంస్థ తెలియజేసింది. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ నిక్ పాల్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఇక్కడ షూట్ చేయనున్నారని సమాచారం. పవన్‌తోపాటు కీలక నటీనటులు ఇందులో భాగం కానున్నారని తెలుస్తోంది.రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. అనుపమ్‌ఖేర్, బాబీ డియోల్, నిధి అగర్వాల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది.



సౌత్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న

నార్త్ హీరోయిన్స్

దీపిక వచ్చేశారు.. దిశా పాట్ని ప్రూవ్ చేసుకున్నారు. ఆల్రెడీ అనన్య పలకరించారు. జాన్వీ ముస్తాబవుతు న్నారు... మరి మీ రాక ఎప్పుడు? అని కరీనాని అడిగితే చిరునవ్వును సమాధానంగా విసురుతున్నారు. ఇంతకీ బెబో సౌత్ ఎంట్రీకి సర్వం సిద్ధమైనట్టేనా? నార్త్ లోనే కాదు, నేను సౌత్‌లో చేసినా, వెయ్యి కోట్లు పక్కా అనే మాటను స్ట్రాంగ్‌గా చెప్పేశారు దీపిక పదుకోన్. కల్కితో సౌత్ ఎంట్రీ ఇచ్చిన ఆమె, తెలుగువారి హృదయాల్లో మంచి స్థానాన్ని సంపాదించుకున్నారు. దీపిక వచ్చేశారు.. దిశా పాట్ని ప్రూవ్ చేసుకున్నారు. ఆల్రెడీ అనన్య పలకరించారు. జాన్వీ ముస్తాబవుతున్నారు... మరి మీ రాక ఎప్పుడు? అని కరీనాని అడిగితే చిరునవ్వును సమాధానంగా విసురుతున్నారు. ఇంతకీ బెబో సౌత్ ఎంట్రీకి సర్వం సిద్ధమైనట్టేనా? నార్త్ లోనే కాదు, నేను సౌత్‌లో చేసినా, వెయ్యి కోట్లు పక్కా అనే మాటను స్ట్రాంగ్‌గా చెప్పేశారు దీపిక పదుకోన్.కల్కితో సౌత్ ఎంట్రీ ఇచ్చిన ఆమె, తెలుగువారి హృదయాల్లో మంచి స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇదే కల్కి మూవీతో హిట్‌ని మార్క్ చేసుకున్నారు దిశా పాట్ని. దీపిక, దిశా ప్రూవ్ చేసుకున్న ఇదే ఏడాది తన లక్ టెస్ట్ కి రెడీ అవుతున్నారు జాన్వీ కపూర్. ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయిపోయారు. కచ్చితంగా హిట్ అందుకుంటాననే ధీమా కనిపిస్తోంది శ్రీదేవి తనయలో. ఆల్రెడీ లైగర్‌తో సౌత్ ఎంట్రీ ఇచ్చిన అనన్య, నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం కాల్ మీ బే సెకండ్ సీజన్‌కి రెడీ అవుతున్నారు ఈ బ్యూటీ. సౌత్‌లో పర్ఫెక్ట్ ప్రాజెక్ట్ వస్తే, చేయడానికి సిద్ధమే అనే మాట వినిపిస్తోంది.. నార్త్ బ్యూటీలంతా సౌత్ ఎంట్రీ కోసం ట్రై చేస్తుంటే ఇన్నాళ్లూ కామ్‌గా కనిపించారు బెబో కరీనా. మొన్నటికి మొన్న యష్ టాక్సిక్‌తో ఎంట్రీ ఇచ్చేస్తున్నారనే అందరూ అనుకున్నా.. అది జరగలేదు. అప్పుడు మిస్ అయిన ఛాన్స్ ని ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టుతో భర్తీ చేయడానికి రెడీ అయిపోయారట బెబో.. 2025లో ఆమెకు సంబంధించి ప్రాజెక్ట్ వివరాలు బయటికి వస్తాయన్నది నార్త్ లో వైరల్ అవుతున్న వార్త.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741